APTEL/2008/28200

## ప్రతిపక్ష నేత హోదాలో అసెంబ్లీకి హాజరయిన కెసిఆర్

హైదరాబాద్ జూలై 25 : మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నేడు అసెంబ్లీకి వచ్చారు. ప్రతిపక్ష నేత హోదాలో ఆయన హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయన అసెంబ్లీకి రావడం ఇదే తొలిసారి. దాదాపు ఏడు నెలల తర్వాత ఆయన అసెంబ్లీలో కాలు పెట్టారు. ఆయన అధికారం కోల్పోయాక అసెంబ్లీకి రావడం ఇదే మొదటిసారి. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో ఆయన అసెంబ్లీకి రావడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఆయన కాసేపు తన ఛాంబర్ లో ఎంఎల్ఏలతో మాటామంతీ నెరిపారు. ప్రతిపక్షంగా ఎలా మాట్లాడాలి అన్న వ్యూహాన్ని వారికి తెలిపారు. ఆయన ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీలో కూర్చున్నారు.


# తెలంగాణ ఫోకస్

తెలుగు దినపత్రిక

ప్రజల తెలంగాణ ప్రతిబింబం


## నాల్గో రోజు కొనసాగిన నేతన్న నిరాహార దీక్ష

రాజన్న సిరిసిల్ల : వస్త్ర పరిశ్రమ బంద్ లో భాగంగా నాలుగో రోజు నేతన్నల రిలే నిరాహార దీక్ష కొనసాగింది. దీక్షా శిబిరాన్ని సందర్శించిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి సంఘీభావం ప్రకటించారు. గురువారం నాడుడు సిరిసిల్ల బంద్ కు వస్త్ర పరిశ్రమ కార్మిక సంఘాల జేఏసీ పిలుపునిచ్చింది. బందుకు మిశ్రమ స్పందన లభించింది. వర్తక వ్యాపార సంస్థలుబంద్ ను పాటించాయి. వస్త్ర పరిశ్రమపై ఆధారపడ్డ పవర్ లూమ్ కార్మికులకు ఉపాధి చూపాలి. పవర్లూమ్ పరిశ్రమకు విద్యుత్ సబ్సిడీ కొనసాగించాలి. ప్రభుత్వ ఆర్డర్లు ఇచ్చి నేత కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వం స్పందించకుంటే ఎల్లుండి 27న చలో అసెంబ్లీ చేపడతామని కార్మిక సంఘాలు హెచ్చరించాయి.

సంపుటి: 16 సంచిక : 78 కరీంనగర్ శుక్రవారం, జులై 26, 2024 ఎడిటర్ : బోనగిరి నర్సింగ్ పేజీలు : 8 రూ. 2 రూపాయిలు

# రూ. 2,91,159 కోట్లతో తెలంగాణ బడ్జెట్

## అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్, జూలై 25 : తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో గురువారం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రూ.2,91,159 కోట్లతో పూర్తి పద్దును శాసనసభలో ప్రవేశపెట్టారు. మూలధన వ్యయం రూ.33,487 కోట్లుగా పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల అమలుపై ఎక్కువ ఫోకస్ చేసిన ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా వ్యవసాయం రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఆర్థిక లోటు అంచనా రూ.49,255.41 కోట్లు కాగా.. ప్రాథమిక లోటు అంచనా రూ.31,525.63 కోట్లుగా ఉంది. రెవెన్యూ మిగులు అంచనా రూ.297.42 కోట్లు. అలాగే పన్ను ఆదాయం రూ.1,38,181.26 కోట్లు, పన్నేతర ఆదాయం రూ.35,208.44 కోట్లు, కేంద్ర పన్నుల్లో వాటా రూ.26,216.28 కోట్లు, కేంద్రం గ్రాంట్లు 21,636.15 కోట్లుగా పేర్కొన్నారు. ఈ ఏడాది రూ.57,112 కోట్ల అప్పులు తీసుకోవాలని ప్రతిపాదించారు. నిజాం షుగర్స్ తిరిగి ప్రారంభిస్తామని భట్టి తన బడ్జెట్ ప్రసంగంలో వివరించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఆగస్ట్ 2 వరకూ కొనసాగనుండగా.. శుక్రవారం అసెంబ్లీకి సెలవు. ఈ నెల 27న బడ్జెట్‌పై చర్చ సాగనుంది.

**ఆరు గ్యారెంటీలకు నిధుల కేటాయింపులు**

మహాలక్ష్మి – ఉచిత రవాణా పథకం: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణలోని మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. ఇప్పటివరకూ 68.60 కోట్ల ప్రయాణాలను మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా చేశారు. పర్యవసానంగా వారికి రూ.2,351 కోట్లు ఆదా అయ్యింది. ఈ పథకానికి అయ్యే ఖర్చు ఖీఅకి ప్రభుత్వం నెలవారీగా చెల్లిస్తుంది.

రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా ఇప్పటివరకూ 39,57,637 కుటుంబాలకు లబ్ది చేకూరింది. ప్రభుత్వం ఈ పథకానికి రూ.200 కోట్లు వెచ్చించగా.. ఈ బడ్జెట్‌లో రూ.723 కోట్లు ప్రతిపాదించారు. గృహజ్యోతి పథకాన్ని ఈ ఏడాది మార్చి 1 నుంచి అమలు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ పథకం జులై 15 నాటికి, 45,81,676 ఇళ్లల్లో వెలుగులు నింపిందని.. ఈ పథకం కింద డిస్కంలకు ప్రభుత్వం ఇప్పటివరకూ రూ.583.05 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ బడ్జెట్‌లో రూ.2,418 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలు ఇండ్లను కట్టుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించామని భట్టి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతీ నియోజకవర్గంలో కనీసం 3,500 ఇండ్ల చొప్పున, మొత్తం 4,50,000 ఇండ్ల నిర్మాణానికి సహకారం అందించాలని నిర్ణయించామన్నారు. 'ఈ పథకం కింద నిర్మించే ఇండ్లు కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణంతో, ఆర్.సి.సి (ఖీఅఅ) కప్పుతో వంట గది, టాయిలెట్ సౌకర్యం కలిగి ఉంటాయి. 2 పడక గదుల ఇండ్ల పథకం క్రింద పూర్తైన ఇండ్లను త్వరలోనే కేటాయిస్తాం.' అని పేర్కొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలుకు ప్రాధాన్యం ఇవ్వడ సహా వ్యవసాయం, నీటి పారుదల రంగం, విద్య, వైద్యం, పారిశ్రామిక, ఐటీ అభివృద్ధి, విద్యుత్ రంగం, స్త్రీ శిశు సంక్షేమం, పశు సంవర్ధకం వంటి రంగాలపై సర్కారు ఎక్కువ ఫోకస్ చేసింది.

36 తెలంగాణకు భారీగా పెరిగిన అప్పులు

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఇవాళ అసెంబ్లీ ప్రవేశ పెట్టింది. ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2024 సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఫిబ్రవరిలోనే బడ్జెట్ ప్రవేశ పెట్టాల్సి ఉన్నప్పటికీ ఓటాన్ అకౌంట్ బడ్జెట్ తీసుకొచ్చారు. పూర్తిస్థాయిలో ఆర్థిక వనరులపై పట్టు లేదని, కేంద్రం నుంచి రావాల్సిన నిధుల వివరాలు తెలియాల్సి ఉన్నందున అప్పట్లో ఆ నిర్ణయం తీసుకున్నారు. ఈ మధ్యనే కేంద్రం కూడా పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టడంతో కేంద్రం నుంచి వచ్చే నిధులను బేస్ చేసుకొని ఇప్పుడు బడ్జెట్‌ను రూపకల్పన చేశారు. మొత్తం రూ.2,91,159 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. 'ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే కలలు సాకారమవుతాయని సుదీర్ఘ కాలం ఉద్యమించారు. వారి ఆవేదన గుర్తించి యూపీఏ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత దశాబ్ది కాలంలో పురోభివవృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదు. గత పాలకులు అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమయ్యారు. ప్రజల సంక్షేమాన్ని కూడా పట్టించుకోలేదు. రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారు. రాష్ట్ర ఆవిర్భావ సమయానికి ఉన్న 77 వేల కోట్ల రూపాయల అప్పు... ఆరు లక్ష 71వేల 750 కోట్లకు చేరింది.' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

**బడ్జెట్ సమగ్ర స్వరూపం ఇదే**

మొత్తం బడ్జెట్- 2,91,159

రెవెన్యూ వ్యయం - 2,20,945 కోట్లు

మూల ధన వ్యయం - 33,487

'తప్పుడు నిర్ణయాలు - నో రిజల్ట్స్'

**వివిధ రంగాలకు చేసిన కేటాయింపులు**

కేటాయించిన నిధులు కోట్లలో

1 వ్యవసాయ రంగం 72,659
2 నీటిపారుదల రంగం 22,301
3 విద్యా రంగం 21,292
4 వైద్య ఆరోగ్య రంగం 11,468
5 పారిశ్రామిక రంగం 2,762
6 ఐటీ అభివృద్ధి కోసం 774
7 స్త్రీ శిశు సంక్షేమ 2736
8 విద్యుత్ రంగం 16,410
9 హార్టీకల్చర్- ఆయిల్ పామ్ సాగు 737
10 పశు సంవర్ధక రంగం 1980
11 ప్రజాపంపిణీ వ్యవస్థ 3836
12 పంచాయతీరాజ్ -గ్రామీణాభివృద్ధి 29,816
13 హైదరాబాద్ నగరాభివృద్ధి 10,000
14 రీజనల్ రింగ్ రోడ్ 1525
15 ఎస్సీ సంక్షేమం 33,124
16 ఎస్టీ సంక్షేమం 17,056
17 మైనార్టీ సంక్షేమం 3,003
18 బీసీ సంక్షేమం 9,200
19 అడవులు పర్యవరణ రక్షణ రంగం 1,064
20 శాంతి భద్రతలు 9,564
21 రోడ్లు, భవనాలకు 5,790

## హైదరాబాద్ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు



హైదరాబాద్, జూలై 25 : తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో నగర అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించారు. శంషాబాద్ విమానాశ్రయం వరకూ మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ.1500 కోట్లు, ఆర్ఆర్ఆర్ (రీజనల్ రింగ్ రోడ్డు) ప్రాజెక్టుకు రూ.1,525 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు, మెట్రో వాటర్ వర్క్సుకు రూ.3,385 కోట్లు కేటాయించారు. నగరంలో పారిశుద్ధ్య, మురుగు, నీటి, తాగునీటి సమస్యలు గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు భట్టి విమర్శించారు. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామన్నారు.

విపత్తుల నిర్వహణకు ఏకీకృత సంస్థ

హైదరాబాద్, ఓఆర్ఆర్ వరకూ గల ప్రాంతాలను కోర్ అర్బన్ రీజియన్‌గా గుర్తించి వాటి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామని భట్టి విక్రమార్క అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డును నగర సరిహద్దుగా పరిగణిస్తామన్నారు. 'ఓఆర్ఆర్ పరిధిలో విపత్తుల నిర్వహణకు ఒక ఏకీకృత సంస్థ ఏర్పాటు చేస్తాం. జీహెచ్ఎంసీ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ – మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాలు దీని పరిధిలోకి వస్తాయి' అని పేర్కొన్నారు. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొనడానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయాన్ని ఊజఆఖీం చేస్తుంది. ఈ సంస్థలో ఆస్తుల పరిరక్షణకు, విపత్తుల నిర్వహణకు ప్రత్యేక విభాగాలు ఉంటాయి. బడ్జెట్‌లో హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు కేటాయించారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చెందుతుంది. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించుకుంటాయి. ఈ ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ.1500 కోట్లు ప్రతిపాదించారు. ఉఊఓఅ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు రూ.3,065 కోట్లు కేటాయింపు. ఊఓఆం పరిధిలో మౌలిక వసతుల కల్పనకు రూ.500 కోట్ల, మంచినీరు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడానికి మెట్రో వాటర్ వర్క్సుకి రూ.3,385 కోట్లు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, ఓఆర్ఆర్‌కు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, పాత నగరానికి మెట్రో విస్తరణకు రూ.500 కోట్లు, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్ పోర్ట్ సిస్టమ్‌కు రూ.50 కోట్లు కేటాయింపు. రీజనల్ రింగ్ రోడ్డు అభివృద్ధి వేగవంతం చేసేలా చర్యలు. ఉత్తర ప్రాంతంలోని 158.6 కి.మీ. పొడవున్న సంగారెడ్డి తూప్రాన్ గజ్వేల్ - చౌటుప్పల్ రోడ్డును, దక్షిణ ప్రాంతంలోని 189 కి.మీ.ల పొడవున్న చౌటుప్పల్ -షాద్ నగర్-సంగారెడ్డి రోడ్డును, జాతీయ రహదారులుగా ప్రకటించడానికి వీలుగా అప్ గ్రేడ్ చేయాలని ప్రతిపాదన. ఆర్ఆర్ఆర్ హైదరాబాద్ నగర ఉత్తర దక్షిణ ప్రాంతాలనూ, తూర్పు పశ్చిమ ప్రాంతాలనూ కలుపుతూ జాతీయ రహదారి నెట్ వర్క్‌తో అనుసంధానం.

## బడ్జెట్‌ను చూస్తుంటే ఇది రైతు శత్రువు ప్రభుత్వం అని తేలిపోయింది




హైదరాబాద్ జూలై 25 : కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బడ్జెట్‌ను చూస్తుంటే ఇది రైతు శత్రువు ప్రభుత్వం అని తేలిపోయిందన్నారు. అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని కేసీఆర్ పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం ముగిసిన అనంతరం అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద కేసీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని ఆర్థికాభివృద్ధిని కాంక్షించి అనేక పథకాలను ప్రవేశపెట్టింది. యాదవ సోదరుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గొర్రెల పంపకం పథకాన్ని మూసివేసినట్టు అర్థమవుతుంది. అట్టడుగు వర్గాల గొంతు కోసింది. దళిత బంధు ప్రస్తావన లేనే లేదు. ఇది చాలా దుర్మార్గం. దళిత సమాజం పట్ల నిర్లక్ష్యానికి, ఫ్యూడల్ విధానానికి ఇంత గొప్ప నిదర్శనం లేదు. మత్స్యకారులకు భరోసా లేదు. ఇందులో విశేషం ఏంటంటే.. అంకెలు వచ్చినప్పుడల్లా ఆర్థిక మంత్రి ఒత్తిఒత్తి పలకడం తప్ప కొత్తగా ఏం లేదు అని కేసీఆర్ పేర్కొన్నారు. అది ఆల్రెడీ ఉన్న స్కీమే..మహిళల పట్ల కూడా చాలా విషయాలు స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉండే. ఏదో కొత్తగా లక్ష కోట్ల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని చెప్పారు.

అది ఆల్రెడీ ఉన్న స్కీమే..

దురదృష్టం ఏందంటే.. ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మేం కూడా కనీసం 6 నెలల సమయం ఇవ్వాలనుకున్నాం. నేను కూడా పెద్దగా శాసనసభకు రాలేదు. కానీ ఈ రోజు బడ్జెట్ చూస్తే.. ఏ ఒక్క పాలసీ ఫార్ములేషన్ జరగలేదు. రాష్ట్రానికి సంబంధించినటువంటి ఏ ఒక్క విషయంలో కూడా ఈ అర్భక ప్రభుత్వం ఇప్పటివరకు పాలసీ ఫార్ములేషన్ చేసినట్టుగా కనబడుతలేదు అని కేసీఆర్ తెలిపారు. ఇది పూర్తిగా రైతు శత్రువు ప్రభుత్వం..

వ్యవసాయం విషయంలో మాకు స్పష్టమైన అవగాహన ఉండే. ఈ రాష్ట్రంలో వ్యవసాయ స్థీరికరణ జరగాలని, మేం రెండు పంటలకు రైతుబంధు ఇచ్చాం. వీళ్లెమో ఎగ్గొడుతామని చెబుతున్నారు. రైతులకు ఇచ్చిన డబ్బును పాడు చేసినం.. చెడగొట్టినం.. దుర్వినియోగం చేసినం అనే పద్ధతిలో దురదృష్టకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. అంటే ఇది పూర్తిగా రైతు శత్రువు ప్రభుత్వం అని తెలుస్తుంది. ధాన్యం కొనుగోలు చేయలేదు. విద్యుత్ సరఫరా చేయడం లేదు. నీళ్లు సరఫరా చేయడం లేదు. చాలా ఇబ్బందులు పెడుతున్నారు. ఇంకా రైతుబంధు, రైతుభరోసా ప్రస్తావనే లేదు. రైతుభరోసా ఎప్పుడు వేస్తారని మా ఎమ్మెల్యేలు అరిస్తే కనీసం సమాధానం చెప్పడం లేదు. కాబట్టి రైతులను ఈ ప్రభుత్వం వంచించింది. వృత్తి కార్మికులను వంచించింది అని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 6 గ్యారంటీలు + రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా?



హైదరాబాద్ : గాడిద గుడ్డు పెట్టడం ఎంత నిజమో.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం అంతే నిజమనే దానికి బడ్జెట్ నిదర్శనం. భట్టి విక్రమార్క, మీరు చదివింది ఆర్థిక బడ్జెట్టా లేక అప్పుల పత్రమా..? అప్పులున్నందున హామీలను అమలు చేయలేమని చేతులెత్తేస్తున్నారా? అప్పులున్న విషయం ముందు మీకు తెలిసి కూడా 6 గ్యారంటీలిచ్చిన మీరు వాటన్నింటికీ బడ్జెట్ లో నిధులెందుకు కేటాయించలేదు? 6 గ్యారంటీలుసహా హామీల అమలుపై చర్చ జరగకుండా ఉండేందుకే కేంద్రాన్ని బదనాం చేయాలనుకుంటున్నారా? బడ్జెట్ కేటాయింపులకు సరిపడ ఆదాయం ఎక్కడి నుండి సమకూర్చుకుంటారో బడ్జెట్ లో లెక్కా పత్రం చూపకపోవడం విడ్డూరమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. సర్కారీ భూములన్నీ అడ్డికి పావుశేరు అమ్మాలనుకుంటున్నారా? ఔను. హామీలను అమలు చేయడం చేతకాని కాంగ్రెస్ కు మాటలెక్కువని బడ్జెట్ చూస్తే అర్థమవుతోంది. 12 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇచ్చిన మీరు 31 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పడం నిరుద్యోగులను మోసం చేయడమే. .లక్షన్నర కోట్లతో నిర్మిస్తామన్న మూసీ రివర్ ఫ్రంట్ కు బడ్జెట్ లో పైసా కేటాయించని మీరా కేంద్రంపై విమర్శలు చేసేది? రంజాన్ వేడుకలకు రూ.33 కోట్లు కేటాయించిన ప్రభుత్వం హిందువుల పండుగలకు నయాపైసా కేటాయించకపోవడం మతతత్వం కాదా? ఒక వర్గం ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ మెజారిటీ హిందూ ప్రజలకు తీవ్రమైన నష్టం చేయడమేనా మైనారిటీ డిక్లరేషన్ అంటే? రుణమాఫీవల్ల రైతులకు లాభం కంటే నష్టమే జరిగిందని ప్రభుత్వమే ఒప్పుకుంది. రైతులకు జరిగిన నష్టాన్ని పూడ్చి డిఫాల్టర్ల జాబితా నుండి తొలగిస్తారా? లేదా? చెప్పాలి ఏడాదిపాటు నష్టపోయిన రైతు భరోసా, రూ.500 బోనస్, పంట నష్ట పరిహారం నిధులను కూడా ఈ ఏడాది చెల్లిస్తారా? లేదా? జాతీయ వృద్ధి రేటు కంటే తెలంగాణ వృద్ధి రేటు తక్కువ నమోదు కావడమే 10 ఏళ్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనకు అద్దం పడుతుందని అన్నారు. ఇప్పటికైనా పీఎం ఫసల్ బీమాలో చేరాలని నిర్ణయించడం సంతోషం.

# తెలంగాణ నుండి ఫోకస్

తెలుగు దినపత్రిక

శుక్రవారం, జులై 26, 2024


## భయపెడుతున్న నిరుద్యోగం

పంచంలో ఏ మూలకు వెళ్లిన భారతీయులు కనిపిస్తారు. అక్కడ ఏదో ఒక వృత్తి, ఉద్యోగాల్లో రాణిస్తున్నారు. కానీ, సొంత దేశంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తుంది. దేశ యువత విద్య పరంగా మంచి మార్కులు, గ్రేడ్లు సంపాదిస్తున్నప్పటికీ.. జీవనోపాధి అవకాశాలు అందిపుచ్చుకోడంలో ఫెయిల్ అవుతున్నారు. ఇలా, నైపుణ్యాలు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం కొరవడితే.. యువతలో అసహనం పెరిగిపోతుంది. అది, చివరికి దేశంలో తిరుగుబాటుకు కూడా దారి తీసే అవకాశాలు కూడా లేకపోలేదు. కొన్ని దేశాలు ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్న సందర్భాలున్నాయి. నిరుద్యోగం పెరిగి, ప్రభుత్వాలు వారికి పెన్షన్ వంటి పథకాలు ప్రవేశపెట్టి.. ఆనక ఆర్థిక సంక్షోభం ఏర్పడి, అల్లకల్లోలం అయిన దేశాలూ ఉన్నాయి. ఇక, ఈ పరిస్థితి కంటే ముందు, దేశాభివృద్ధికి తోడ్పడాల్సిన యువత మానసిక ఆరోగ్యంపై, నిరుద్యోగం తీవ్రమైన ప్రభావం చూపిస్తుంది. అందుకే, ఈ గ్యాప్స్ ఎంత త్వరగా పూడ్చడానికి చర్యలు తీసుకుంటే, అంత త్వరగా దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేర్చడం సాధ్యం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. భారతదేశంలో నిరుద్యోగ సమస్యపై అంతర్జాతీయ కార్మిక సంస్థ, మానవాభివృద్ధి సంస్థలు సంయుక్తంగా ఇటీవల ఓ అధ్యయనం చేపట్టాయి. 'భారత ఉపాధి నివేదిక-2024' పేరిట ఆ ఫలితాలను వెల్లడించాయి. దేశంలో పనిచేసే వయసులో ఉన్నవారి సంఖ్య 2011లో 61శాతం కాగా.. 2021నాటికి అది 65 శాతానికి పెరిగిందని ఈ నివేదిక తెలిపింది. ఇక, ఏటా 78 లక్షల మంది శ్రామిక శక్తిలో భాగస్తులు అవుతున్నా.. నిరుద్యోగులుగా మిగిలిపోతున్నవారిలో 83 శాతం యువతే ఉంటోందని నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. ఇక, దేశంలో ఎక్కువ ఉద్యోగాలు అసంఘటిత రంగంలోనే లభిస్తున్నాయనీ.. చాలా మంది చిరు వ్యాపారాలతో స్వయం ఉపాధి పొందుతున్నవారు, చిన్నపాటి ఉద్యోగాలు చేస్తున్నవారేనని నివేదిక తెలిపింది. ఇక, గిగ్ వర్కర్లు వంటివారు దీని పరిధిలోకే వస్తారు. అయితే, గతేడాది, 90 శాతం పైచిలుకు ఉద్యోగాలు అసంఘటిత రంగంలోనే లభించాయనీ.. కానీ, ఈ రంగంలో పనిచేసే వారికి కనీస వేతనాలు దక్కట్లేదు.. జీవనోపాధికైనా భద్రత ఉండట్లేదని అధ్యయనం వెల్లడించింది. దేశంలో మొత్తం ఉద్యోగితలో సంఘటిత రంగం వాటా తొమ్మిది శాతమే. అందులో 42శాతం ఉద్యోగాలు అసంఘటిత రంగ స్వభావాన్ని కలిగినవే ఉంటున్నాయి. ఆర్థిక సంస్కరణల మూలంగా ఒప్పంద ఉద్యోగ వ్యవస్థ విస్తరిస్తుండటంతో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఇక, అందుబాటులోకి వస్తున్న ప్రతి వంద ఉద్యోగాల్లో కేవలం రెండు మాత్రమే ప్రభుత్వ రంగంలో ఉంటున్నాయని ఉపాధి నివేదిక విశ్లేషించింది. ఎన్నికల వేళ ఉద్యోగాల భర్తీకి హామీలు గుప్పిస్తున్న పార్టీలు తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని నెరవేర్చడంలేదు. దాంతో అనేకమంది విద్యావంతులు నిరుద్యోగులుగానే మిగిలిపోతున్నారని నివేదిక పేర్కొంది. కాబట్టి, సంఘటిత రంగంలో పెద్దయెత్తున ఉద్యోగాలను భర్తీచేయాల్సిన అవసరాన్ని నివేదిక గుర్తుచేసింది. ఇక, దేశంలో ఉపాధి అవకాశాలు కొరవడటానికి ప్రధాన కారణం.. నాణ్యతలేని చదువులేనని ఎప్పటి నుండో నిపుణులు హెచ్చరిస్తున్నారు. 2022 నాటికి దేశ యువతలో 15.62 శాతం వివిధ వృత్తివిద్యలను అభ్యసించారు. కానీ, వారిలో సుమారు 4 శాతమే సంబంధిత వృత్తుల్లో ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను సాధించారు. దాంతో ఉద్యోగాలు లభించక చాలామంది ఏదో ఒక పని చేసుకుంటూ ఉన్నారు. దీని వల్ల, దేశంలో తయారీ రంగం కల్పించే ఉపాధి వాటా 12.14 శాతం దగ్గరే నిలిచిపోయింది. ఇప్పుడిక, దీన్ని పెంచుకోవాల్సిన అవసరాన్ని నివేదికలు నొక్కి చెప్పాయి. పెద్దసంఖ్యలో యువత ఉన్నత విద్యను పూర్తి చేస్తున్నప్పటికీ, ఉద్యోగాలకు అవసరమైన సామర్థ్యాలు వారిలో కొరవడుతున్నాయనీ.. 75 శాతం యువత సరిగ్గా ఈ-మెయిల్ పంపలేకపోతున్నారని, 60 శాతం కంప్యూటర్లలో ఫైళ్లను కాపీ, పేస్ట్ చేయలేకపోతున్నారంటూ వాస్తవ పరిస్థితిని ఉపాధి నివేదిక వివరించింది. నైపుణ్యం అవసరమైన ఉద్యోగాలకు అసలు అభ్యర్థులే దొరకడంలేదని పరిశ్రమలు చెబుతున్నాయి. దేశంలో యువతకు ఉత్పత్తి రంగంలో ఎక్కువ అవకాశాలను కల్పించాల్సిన అవసరాన్ని నివేదికలు గుర్తుచేస్తున్నాయి. దీని కోసం, విద్యా వ్యవస్థలో ఒకేషనల్ శిక్షణను అభివృద్ధి పరచాలి. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తేవాలి. ఆధునిక కాలంలో ముఖ్యంగా ఆటోమేషన్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, జీ-పాట్ వంటి నూతన చదువులు, విధానాలు అన్నింటా ఆధిపత్యం వహిస్తున్న ప్రస్తుత తరుణంలో భారతదేశ విద్యా విధానంలో సాంకేతిక పరిజ్ఞానానికి, నైపుణ్యాల అభివృద్ధికి పెద్ద పీట వేయాలి. సైంటిఫిక్ టెంపర్‌ను ప్రోత్సహించే చదువులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. కొత్త కొత్త చదువులు, రంగాల్లో యువతను ప్రోత్సహించాలి. 2022 ఇండియా స్కిల్ రిపోర్ట్ నివేదిక ప్రకారం మనదేశంలో 52.8 శాతం మహిళలు నూతన రంగాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుంటే.. పురుషులు కేవలం 47.2 శాతం మాత్రమే ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందినట్లు తెలుస్తోంది. ఇది ఇలాగే కొనసాగితే.. గతంలో, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ ప్రకటించిన నివేదిక ప్రకారం.. 2030 నాటికి భారత్‌లో సుమారు 29 మిలియన్ల యువత నైపుణ్యలేమితో ఇబ్బంది పడే పరిస్థితులు వస్తాయి. అభివృద్ధి చెందిన సింగపూర్, సౌత్ కొరియా వంటి దేశాలు తమ దేశాల యువతకు భవిష్యత్ అవసరాలను తీర్చేలా నైపుణ్యాల్లో శిక్షణ ఇస్తున్నాయి. తద్వారా ప్రపంచ మార్కెట్లను అందిపుచ్చుకుని, అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉండే విధంగా తర్ఫీదు ఇస్తున్నారు. అదే విధంగా, ఫిన్లాండ్ దేశం కూడా ఆ దేశ యువతకు వివిధ పరిశ్రమలకు అవసరమైన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఉన్న చదువును, నైపుణ్యాలను అందిస్తుంది. ప్రపంచ మార్కెట్లో నిలబడే విధంగా తర్ఫీదు ఇస్తుంది. ఇలాంటి దేశాల్లా భారత్ కూడా దేశ యువతకు పాఠశాల స్థాయి నుంచే సాంకేతిక నైపుణ్యాలను అలవర్చే దిశగా చదువుల్లో మార్పు తీసుకురావాలి. అలాగే.. దేశంలో నిరుద్యోగ సమస్య నిర్మూలనకు అంతర్జాతీయ కార్మిక సంస్థ వంటివి పలు సిఫారసులు కూడా చేశాయి. ప్రభుత్వాలు అభివృద్ధితో కూడిన ఉపాధి కల్పన భావనను విస్మరించడం తగదని, దేశానికి ఉపాధి కేంద్రీకృత అభివృద్ధి చాలా అవసరమని సూచించాయి. కాబట్టి, ఆ దిశగా ఉత్పత్తి రంగాన్ని పరిగెత్తించాలి. ఎక్కువగా ఉపాధి అవకాశాలు కల్పించే చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించాలి.

## కుటుంబాలను ఆగం చేస్తున్న ఆన్‌లైన్ గేమ్

### అప్పులపాలై ఆత్మహత్య చేసుకుంటున్న యువత




రఘునాథపల్లి, జూలై 25: కొత్తగా పుట్టుకొచ్చిన ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటుపడి.. అడ్డదారిలో అనతికాలంలో సులభంగా డబ్బులు సంపాదించాలన్న ఆలోచనతో యువకులు పక్కదారి పడుతున్నారు. ఆన్‌లైన్ గేమ్‌లో డబ్బులు పెట్టి ఆడిన వారు నిండా మునిగిపోతున్నారు. ఆన్‌లైన్ గేమ్ నిర్వాహకులకు ఆదాయం మాత్రం మూడు పువ్వులు..ఆరు కాయలుగా వస్తోంది. పోయిన డబ్బు మళ్లీ గెలువవచ్చన్న దురాశతో మళ్ళీ..మళ్లీ ఆడి తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ ఆన్‌లైన్ గేమ్ ఆడిన వారు మునుగుతున్నారే తప్పా లాభపడిన దాఖలాలు లేవు. ఆన్‌లైన్ గేమ్‌కు అలవాటుపడిన వారు పనీపాట వదిలేసి పొద్దు..మాపు అదే ధ్యాసలో ఉం టూ అప్పులపాలై మనోధైర్యం కోల్పోతూ జీవితాలను అర్ధాంతరంగా ముగిస్తున్నారు. వారిపై ఆధారపడిన కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగులుస్తున్నారు. రఘునాథపల్లి మండలం ఎల్లారెడ్డిగూ డెం గ్రామానికి చెందిన బైరగోని నజీర్ బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతూ ఆన్‌లైన్ గేమ్‌కు అలవాటు పడి అప్పులు చేసి.. అవి తీర్చే మార్గం కనిపించకపోవడంతో 8 జనవరి 2023న ఇంట్లో ఉ రేసుకొని చనిపోయాడు. రఘునాథపల్లి మండల కేంద్రానికి చెం దిన సిరికొండ మురళి ఆన్‌లైన్ గేమ్‌కు అలవాటు పడి రూ.30 లక్షల వరకు అప్పులు చేసి తీర్చలేక అయిదు నెలల క్రితం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకొని భార్య, పిల్లలను ఆగం చేశాడు. అదేకోవలో రఘునాథపల్లికి చెందిన ద్యావర రాజు అనే రైల్వే ఉద్యోగి ఆన్‌లైన్ గేమ్‌లో రూ.20 లక్షల వరకు పోగొట్టుకొని అప్పులపాలై తాను పని చేస్తున్న స్టేషన్ పరిధిలోనే 15 జూలై 2024న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. తన భార్య పిల్లలకు పుట్టెడు దుఃఖాన్ని మిగిల్చాడు. మండల కేంద్రానికి చెందిన ఒక రైతు కుమారుడు హైదరాబాద్‌లో ఉంటూ ఆన్‌లైన్ గేమ్‌కు అలవాటు పడి రూ.40 లక్షల వరకు అప్పు చేయగా, సదరు రైతు తనకున్న వ్యవసాయ భూమిని అమ్మి అప్పులు తీర్చాడు. మండల కేంద్రానికి చెందిన పాన్ బ్రోకర్ షాపు యాజమాని కుమారుడు ఆన్‌లైన్ గేమ్‌కు బానిసై రూ.1.40 కోట్ల అప్పు చేసి పారిపోవడంతో తండ్రి విలవిలలాడుతు న్నాడు. ఇవి కేవలం బయటపడిన సంఘటనలు మాత్రమే. బయటకు రానివి ఇలాంటివి మరెన్నో ఉన్నాయి. కొందరు ముఠాగా ఏర్పడి ఆన్‌లైన్ సైట్‌లో రమ్మీ, తిన్ పత్తా, అందర్ బాహర్ ఆటలతో పాటు క్రికెట్ తదితర బెట్టింగ్‌లను నిర్వహిస్తున్నారు. రమ్మీలో పాయింట్స్ రమ్మీ, పూల్ రమ్మీ, డీల్స్ రమ్మీ అని మూడు రకాల ఆటలుంటాయి. ఆన్‌లైన్ సైట్‌లో జూదం ఆడాలంటే... ముందు ఫేక్ ఐడి క్రియేట్ చేసుకుంటారు. దీంతో వారు ఎక్కడి నుంచి ఆడుతున్న విషయం ఎవరికీ తెలియదు. తర్వాత ఆన్‌లైన్ రమ్మీ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుంటారు. ఫోన్-పే..లేక గుగూల్-పేలో డబ్బులు ఉంటే చాలు.. ఎంచక్కా..ఆన్‌లైన్‌లో మూడు రకాల రమ్మీ, తిన్ పత్తా, అందర్ బాహర్ ఆడడంతో పాటు క్రికెట్ బెట్టింగ్‌లు కాస్తారు. ఆన్‌లైన్ జూదంలో ఎంత ఆడదల్చుకుంటే అంత డబ్బు ఐడి నెంబర్‌కు ట్రాన్స్‌ఫర్ చేస్తారు. ఆన్‌లైన్ జూదం రమ్మీ ఆటలో ఒకసారి అంటే గంటలోపు రూ.10 వేల నుంచి రూ.90 వేల వరకు పెట్టి ఆడతారు. ఉదాహరణకు రమ్మీ ఆటలో ఏడుగురు వ్యక్తులు రూ.10 వేల చొప్పున పెట్టి ఆడితే రూ.70 వేల గేమ్ అవుతుంది. ఒక ఆట గంటలోపై అయిపోతుంది.. గెలిస్తే రూ.70 వేలు వస్తాయి.. లేదంటే రూ.10 వేలు పోతాయి. అలాగే తిన్ పత్తా ఆటలో అయితే బ్లైండ్‌లో రూ.100, సీన్‌లో అయితే డబుల్ అంటే రూ.200 చొప్పున పది సార్లు వేస్తే పది నిమిషాలలో రూ.2 వేలు పోతాయి. ఒక వేళ గెలిస్తే వచ్చే డబ్బులలో నిర్వాహకులు 3 నుంచి 5 శాతం కమీషన్ తీసుకొని మిగిలిన మొత్తం ఇస్తారు.


## తొలగుతున్న అవాంతరాలు



భువనగిరి టౌన్, జూలై 25 : జిల్లా ప్రభుత్వ వైద్యకళాశాల ఏర్పాటులో నెలకొన్న తా త్కాలిక అవాంతరాలు క్రమేపీ తొలగుతున్నాయి. వైద్యకళాశాల ఏర్పాటులో అత్యంత కీలకమైందిగా పరిగణించే జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) తనిఖీలు రెండోసారి సాగుతున్నాయి. ఎన్ఎంసీ నియమించిన బృందం మొదటిసారి జూన్ 24న వైద్య కళాశాల బోధనాస్పత్రిగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ గుర్తించిన భువనగిరి జిల్లా ఆస్పత్రిని సందర్శించి చెక్‌లిస్టు ఆధారంగా తనిఖీలు చేసింది. కానీ వైద్య కళాశాల ఏర్పాటుకు సం తృప్తికరమైన వసతులు, సదుపాయాలు తదితర సాంకేతిక కారణాలు చూపుతూ అప్ప ట్లో కళాశాల ఏర్పాటుకు లెటర్ ఆఫ్ పర్మిషన్ (ఎల్వోపీ) ఇవ్వలేదని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ సాధారణ బదిలీల్లో భాగంగా వైద్య కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా డాక్టర్ రమేశ్‌రెడ్డి, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ రాజారాంతోపాటు ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, రెసిడెంట్ డాక్టర్లతో కలిపి సుమారు 35మందికి పైగా బదిలీలపై వచ్చారు. త్వరలో మరికొంతమంది రానున్నట్లు తెలుస్తోంది. అలాగే ఇక్కడినుంచి కూడా పలువురు వైద్యులు బదిలీలపై వెళ్లారు. నర్సింగ్, అడ్మినిస్ట్రేషన్ తదితర విభాగాల్లో కూడా వైద్యకళాశాల ప్యాట్రన్ మేరకు బదిలీలు జరిగాయి. వైద్యశాఖలోనే అత్యంత సీనియర్లు ప్రిన్సిపల్‌గా, సూపరింటెండెంట్‌గా రావడంతోపాటు బదిలీలపై పెద్దసంఖ్యలో వైద్యులు రావడంతో వైద్యకళాశాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చూ పుతున్న పట్టుదలకు నిదర్శనమని వైద్యశాఖాధికారులు అంటున్నారు. అదే సమయంలో ఎన్ఎంసీ రెండో దశ తనిఖీలు రెండు రోజుల క్రితం ఆన్‌లైన్‌లో ప్రారంభమైనట్లు తెలుస్తోంది.

## తూటాలతో మాటలను ముడిపెట్టవచ్చునా?

డొనాల్డ్ ట్రంప్ మీద కాల్పులు జరిగి పదిరోజులు దాటిపోయింది. దుండగుడు చనిపోయాడు. అతను ట్రంప్ పార్టీ సభ్యుడే. దాడికి కారణాలేమిటో ఇంకా తెలియదు. ఈ ఏడాది చివర జరిగే ఎన్నికలకు ముందస్తుగా పార్టీల స్థాయిలో జరిగే ప్రచారకార్యక్రమంలో జరిగిన సంఘటన అది. ఒక మాజీ అధ్యక్షుడు, రానున్న ఎన్నికల్లో అధ్యక్ష అభ్యర్థి అయిన నేత మీద దాడి జరగడం చిన్న విషయం కాదు. అమెరికన్ సమాజమే కాదు, యావత్ ప్రపంచమే నివ్వెరపోయిన సంఘటన అది. కానీ, ఇటువంటి దాడి సంఘటనలు భారత్ వంటి వర్ధమాన దేశాలలోనే కాదు, గొప్ప నాగరికత, ప్రజాస్వామిక చైతన్యం కలిగిన దేశంగా చెప్పుకునే అమెరికాలోనూ ఇంత బలంగా రాజకీయ ప్రభావం వేయడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అక్కడి రెండు ప్రధాన పార్టీలలోనూ, ఎక్కువ మితవాదంతో ఉండే రిపబ్లికన్ పార్టీ, 2016 ఎన్నికల్లో ట్రంప్ వంటి తీవ్ర మితవాద నాయకుడి నాయకత్వంలో పోటీపడినప్పుడు, అక్కడి రాజకీయ సంవాదం కూడా ఒక కొత్త క్షీణతకు దిగజారింది. ట్రంప్ పాలనను చవిచూసిన తరువాత, 2020 ఎన్నికల్లో దేశంలోని ఉదారవాద, వామపక్ష, మధ్యేవాద మితవాద శ్రేణులన్నీ ఏకమై, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి జోబైడెన్‌ని బలపరచి గెలిపించాయి. ఓడిపోయి, తన ఓటమిని ఒప్పుకోకుండా, రాజధానిలోని కేపిటల్ హిల్‌పై దాడికి తన అభిమానుల్ని ప్రేరేపించి, ట్రంప్ బాగా చెడ్డపేరు తెచ్చుకున్నారు. అతను దిగిపోయినా, దేశంలో తీవ్రమితవాద శక్తులు బలంగానే మిగిలాయి. రిపబ్లికన్ పార్టీలో ట్రంప్ ఆధిక్యమూ కొనసాగింది. అప్పుడు ఓడినా, ఇప్పుడు రెండో దఫా గెలవాలని ట్రంప్ చేస్తున్న ప్రయత్నానికి, బైడెన్ జరాభారం ఒక సానుకూలత కల్పించింది. ట్రంప్‌కూ బైడెన్‌కూ వయస్సులో పెద్ద తేడా ఏమీ లేదు. కానీ, వృద్ధాప్య బలహీనతలు ప్రస్ఫుటంగా వ్యక్తమవుతున్న బైడెన్ మొదటి వాగ్యుద్ధంలో నవ్వులపాలయ్యారు. అభ్యర్థిత్వం నుంచి తప్పుకోవలసిందిగా డెమొక్రాటిక్ పెద్దలు పోరుపెట్టారు. సరిగ్గా అప్పుడే ఈ దాడి జరిగింది. ట్రంప్ రేటింగ్ రివ్వున ఎగిసింది. కొవిడ్ మాటున బైడెన్ తప్పుకున్నారు. కమలా హారిస్ అభ్యర్థిత్వ అవకాశాలు పెరిగాయి. దూకుడు మీద ఉన్న రిపబ్లికన్లకు ట్రంప్ మీద జరిగిన దాడి ఒక రాజకీయ అవకాశం ఇచ్చింది. దానితో, బైడెన్ కల్పించిన వాతావరణం వల్లనే దాడి జరిగిందన్న విమర్శ మొదలయింది. ట్రంప్ మీద గురిపెట్టాలి (ఇట్స్ టైమ్ టు పుట్ ట్రంప్ ఇన్ ఎ బుల్స్ ఐ), అని పార్టీ డోనర్లతో బైడెన్ ఫోన్‌లో అన్నారట. ఆ సందేశం తెలిసి, దుండగుడు నిజంగానే తుపాకీ గురిపెట్టాడట. ఫాసిస్టు ట్రంపును తిరిగి అధికారంలోకి రాకుండా ఎట్లాగైనా నివారించాలని డెమొక్రాటిక్ పార్టీ పదే పదే చేస్తున్న ప్రచారం అతన్ని భౌతికంగా నిర్మూలించాలన్న ప్రేరణ కలిగించిందని అనేకమంది రిపబ్లికన్ కాంగ్రెస్ సభ్యులు ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి ప్రమాదం అంటూ వామపక్షీయులు, మీడియా కలిసి చేసిన ప్రచారమే ఈ దాడికి కారణమని, బైడెన్ దీనికి బాధ్యుడని ఆరోపించారు. ఆ సాయుధుడిని పంపింది బైడెనే అని అన్నవారూ ఉన్నారు. ట్రంప్ మిత్ర దేశం రష్యా కూడా అదే అభిప్రాయం చెప్పింది. ట్రంప్ మీద దాడి వెనుక ఉన్నదనడం లేదు కానీ, బైడెన్ ప్రభుత్వమే దాడికి కావలసిన భావ వాతావరణాన్ని కల్పించిందని రష్యా వ్యాఖ్యానించింది. రాజకీయ ప్రత్యర్థుల మీద విమర్శ, భౌతిక దాడులకు కారణమవుతుందా? ఆ పేరుతో విమర్శలకు పాల్పడవద్దని, నిందించవద్దని రాజకీయపక్షాలను కోరవచ్చునా? భౌతికదాడులు ప్రజాస్వామ్యంలో అవాంఛనీయాలని, విభేదాలతో వ్యవహరించడానికి హింస సాధనం కాదని పదే పదే చెప్పనక్కరలేదు. కానీ, ఎక్కడో అక్కడ ఎప్పుడో అప్పుడు ఏవో సంఘటనలు జరుగుతాయి. వాటిని అనుమతించబోమని చెప్పడం, ఆ సంఘటనలకు నేపథ్యకారణాలను సరిదిద్దడం వంటి నివృత్తిచర్యలను చేయవలసి ఉంటుంది తప్ప, తీవ్రమైన రాజకీయ విమర్శలను నిషేధించడం ప్రజాస్వామ్య మౌలికతకే చేటు చేస్తుంది. ట్రంప్‌కు మిత్ర దేశమైన రష్యా స్పందనలకు అనుగుణంగానే, ట్రంప్‌కు, పుతిన్‌కు సన్నిహిత పక్షమైన భారతీయ జనతాపార్టీ కూడా వైఖరి తీసుకోవడం గమనించవలసిన పరిణామం. ప్రధాని మోదీ మీద ప్రతిపక్షం హింసను ప్రేరేపించే భాషను ఉపయోగిస్తోందని భారతీయ జనతాపార్టీ ఐటీ విభాగం అధినేత అమిత్ మాలవీయ, రాజ్యసభ సభ్యుడు, పార్టీ అధికారప్రతినిధి అయిన సుధాంశు త్రివేది ఆరోపించారు. ట్రంప్ మీద హత్యాయత్నం నేపథ్యంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షం 'హింస', 'హత్య' వంటి మాటను ప్రధానిని ఉద్దేశించి వాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు అడిగారు. రాహుల్ గాంధీతో సహా ప్రతిపక్ష నాయకులు రెచ్చగొట్టే మాటలతో మోదీని విమర్శిస్తున్నారని వారు అన్నారు. ట్రంప్‌ను బైడెన్ వంటి వారు నియంత అన్నట్టుగానే, మోదీని కూడా రాహుల్‌గాంధీ అటువంటి భాషలో నిందిస్తున్నారని అమిత్ మాలవీయ విమర్శించారు. అంతర్జాతీయ వామపక్షీయుల దాడిని తట్టుకుని భారత ప్రజాస్వామ్యం నిలబడిందని, మోదీ మూడోసారి ప్రధాని అయ్యారని మాలవీయ ఒక కొత్త సూత్రీకరణ చేశారు. నిజానికి రాజకీయ భాషలో విమర్శ, నింద, అభియోగం వంటివి అన్ని సందర్భాలలో ఒకే విధంగా ఉండవు. భూస్థాపితం చేస్తాం, ఓడిస్తాం, నిర్మూలిస్తాం, నామరూపాలు లేకుండా చేస్తాం వంటి ప్రయోగాలు వాస్తవంలో ప్రత్యర్థుల చర్యలను, సంస్థలను, లేదా, వారి విధానాలను ఉద్దేశించి చేస్తారు. వాటిని వాచ్యార్థంలో తీసుకోగూడదు. అటువంటి మాటల్లో కొన్నిటిలో సభ్యత లేదని అనవచ్చును కానీ, అవి నేరపూరితాలని అన్వయించలేము. కేసీఆర్, రేవంత్‌రెడ్డి వంటి వారి రాజకీయ భాషలో ఈ ప్రయోగాలు ఎక్కువగా గమనించవచ్చు. అన్ని ప్రాంతాల్లో, భాషల్లో కూడా ఈ యుద్ధభాష రాజకీయ సంవాదంలో కనిపిస్తుంది. ?సాధారణంగా అటువంటి ప్రయోగాలు ప్రత్యర్థులను అధికారంలోకి రానివ్వకుండా నిరోధించడం, బలహీనపరచడం, అక్రమాలకు బాధ్యులను చేయడం, చట్టపరంగా శిక్షించడం వంటి అర్థాలనే ఇస్తాయి. ఆలంకారికప్రయోగాలు సానుకూల అర్థాలలోనే కాదు, ప్రతికూల అర్థాలలోనూ ఉంటాయి. తుపాకీ పేల్చడం సాధన చేసేవారు, వలయాల మధ్య ఉండే బిందువును లక్ష్యంగా పెట్టుకుంటారు. ఆ బిందువునే 'బుల్స్ ఐ' అంటారు. లక్ష్యంగా ఒకరిని పెట్టుకోవడం అంటే, తుపాకీ గురి పెట్టమని కాదు. ఆ మాటకు వస్తే, తీవ్రమితవాద, తీవ్రజాతీయవాద పక్షాలు వాడినంత హింసాత్మక భాష ఇతరులెవరూ వాడరు. ఆ పక్షాలు ఆ మాటలను జనసామాన్యం దగ్గర, వారి ఉద్వేగాలను ప్రేరేపిస్తూ వాడతాయి కాబట్టి, అవి నిజంగా ప్రమాదకరం. ఆ మాటలను నిజంగా ఆచరణలో పెడుతూ దాడులు జరుగుతాయి. అటువంటి దాడిభాష మాట్లాడడంలో ట్రంప్ ఆరితేరినవాడు. 2020 జనవరిలో కేపిటల్ హిల్ మీద దాడి జరగడానికి ముందు, ట్రంప్ తన అనుచరులకు ఇచ్చిన పిలుపు ఏమిటి? "దేశాన్ని తిరిగి స్వాధీనం చేసుకోండి" (టేక్ ద కంట్రీ బ్యాక్). ఆ ఎన్నికను తన నుండి అపహరించారని వాదించడమే కాక, దాన్ని తిరిగి పొందడానికి జనాన్ని రాజధానికి నడిపించాడతను. తన ప్రచార ర్యాలీలలో నిరసన తెలిపే ప్రతిపక్ష కార్యకర్తలను "ఈడ్చిపారేయండి" అనడం ట్రంప్‌కు అలవాటు. "ఎవరన్నా విసరడానికి చేతిలో టమాటా పెట్టుకుని కనిపించారా వదలకండి, తొక్కిపారేయండి", అది మరో సందేశం! 2016 ప్రచారంలో ట్రంప్ తన ప్రత్యర్థి హిల్లరీ క్లింటన్ ప్రస్తావన వచ్చినప్పుడల్లా 'జైలుకు పంపండి ఆమెని" (లాక్ హర్ అప్) అని అరిచేవారు. ఇక మెక్సికన్లకు, ముస్లిములకు వ్యతిరేకంగా సభల్లో ఆయన చేసిన బెదిరింపులు, నినాదాలు, వ్యంగ్య వ్యాఖ్యలు అనేకం. అధికారంలోకి వచ్చాక కూడా అతని పద్ధతేమీ మారలేదు. సాయుధులు విచక్షణారహితంగా కాల్పులు జరిపినప్పుడు వాటిని ఖండించడానికి ఆయనకు మనసొప్పేది కాదు. జార్జి ఫ్లాయిడ్




మరణం తరువాత, హింసా కాండ, లూటీలు జరుగుతున్నప్పుడు, నిరసనకారులు బందిపోట్లని, 'లూటింగ్ మొదలైతే షూటింగ్ మొదలవుతుంది' అనీ చేసిన వ్యాఖ్యలకు ఎంతో నిరసన వ్యక్తమైంది. ప్రపంచవ్యాప్తంగా ట్రంప్ వంటి నేతలు మైనారిటీల మీదా, వలసదారుల మీదా చేసే విద్వేషపూరిత వ్యాఖ్యలు సమాజాన్ని హింసాత్మకంగా మార్చాయి. భారతదేశంలో కూడా 2024 ఎన్నికల ప్రచారంలో సాక్షాత్తూ ప్రధానమంత్రి చేసిన వ్యాఖ్యలు ఎంతటి విస్ఫోటన శీలంగా ఉన్నాయో తెలిసిందే. తమ తీవ్ర విధానాల కారణంగా, వ్యక్తిగతంగా దూకుడు స్వభావం వల్లా ఎంతో అతిశయంగా, ఆత్మవిశ్వాసంతో ఉన్నట్టు కనిపించే నాయకులు, ఎంతో కొంత బాధితులైనప్పుడు, ఆ సందర్భంలో ఎంతో బేలగా కనిపిస్తారు. నిన్నటివరకు తమ అవక్రపరాక్రమంతో ప్రయోజనం పొందినవారు, ఇప్పటి బలహీనత నుంచి కూడా లాభం పొందాలని చూస్తారు. ట్రంప్‌ను చూడండి, ఆ క్షణంలో దేవుని దయ వల్ల నేను తప్పుకుని ఉండకపోతే, మీ ముందు ఇట్లా నిలబడేవాణ్ణి కాదు అని కనీసం నాలుగైదు సార్లన్నా సమావేశాల్లో అని ఉంటారు. ఓట్లు తగ్గిన ప్రాభవం తగ్గిన మోదీని చూడండి, తనను రెండున్నర గంటలు మాట్లాడనివ్వలేదని, తనతో పాటు పార్లమెంటు సభ్యుల హక్కులన్నీ హననం అయ్యాయని ఆవేదన ప్రకటిస్తున్నారు. నేను గెలిచాను, మూడోసారి ప్రధాని అయ్యాను, అయినా ఎందుకు ఈ వాస్తవాన్ని గుర్తించరు? అని పదే పదే బాధపడుతున్నారు. మాటలతో, నికరమైన ప్రజాస్వామిక ఆచరణలతో రాజకీయ విభేదాలను, ప్రత్యామ్నాయాలను సాధన చేసే అవకాశం ఉన్నప్పుడు, ఎంతటి తీవ్ర విమర్శ కూడా అవాంఛనీయ రూపం తీసుకోదు. విసుగుచెందినవారో, నిస్పృహచెందినవారో, తీవ్రబాధితులో చేసే చర్యలకు కారణాలను తమ చర్యలలో, వైఫల్యాలలో కాక, రాజకీయ ప్రతిపక్షంలో వెదకడం సమంజసం కాదు.

# ఇక కార్పొరేషన్‌ల వలసల పర్వం



**తిరుపతి, జూలై :** వైసీపీలో నేతల వలసలు ప్రారంభమయ్యాయి. కొందరు టీడీపీలోకి, మరికొందరు జనసేనలోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. కార్పొరేటర్ల స్థాయి నుంచి ఇప్పుడే వలసల పర్వం మొదలయింది. ఇక ఆగేట్లు లేదు. ఎందుకంటే ఇంకా ఐదేళ్లు అధికారంలో లేకుండా ఉండలేని పరిస్థితి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఇప్పటి వరకూ వైసీపీ పాలనలోనే ఉన్నాయి. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సహజంగా ఎమ్మెల్యేలు తమ పట్టును నిరూపించుకునేందుకు వలసలను ప్రోత్సహిస్తారు. పార్టీలో చేర్చుకుంటారు. వాళ్లకు కావాల్సింది అధికార పార్టీలో ఉండటం. ఎమ్మెల్యేలకు కావాల్సింది స్థానిక సంస్థల మీద పట్టు పెంచుకోవడం.దీంతో వైసీపీలో నేతలు ఇక మిగలరన్నది వాస్తవం. ఇన్నాళ్లు నా ఎస్టీలు.. నాఎస్సీలు.. నా బీసీలు.. నా మైనారిటీలు అంటూ ఎక్కువ పదవులను జగన్ వారికే కట్టబెట్టారు. ఇప్పుడు ఎక్కువశాతం మంది పార్టీ మారే వాళ్లలో వారే ఉంటున్నారు. ఎమ్మెల్యేలు చేసే ప్రలోభాలను చూసికావచ్చు. ఐదేళ్ల తర్వాత చూసుకుందాంలే అన్న ధీమా కావచ్చు. వరసగా నేతలు కూటమి పార్టీ వైపు చూస్తున్నారు. ప్రతిపక్షంలో ఉంటే తమకు నిధులు అందవు. ఆధిపత్యం కొనసాగించడానికి వీలుండదు. నామినేటెడ్ పనులు కూడా చేసుకునే వీలుండదు. అందుకే అన్నీ దక్కాలంటే జెండా మార్చేయడమే బెటర్ అన్న ఆలోచన అందరిలోనూ బయలుదేరింది. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరులో ఇప్పటికే మున్సిపల్ కౌన్సిలర్లు పార్టీని వీడారు. ఇక తాజాగా విశాఖలో ఇరవై మంది వరకూ వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ, జనసేనలో చేరిపోతున్నారు. విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ త్వరలోనే కూటమి పరం కానుంది. మేయర్ లను, మున్సిపల్ ఛైర్మన్ లను దించి తమ వారిని పదవిలో కూర్చోబెట్టడమే అధికార పార్టీ లక్ష్యం. అప్పుడే తమ పార్టీ జెండా కార్పొరేషన్, మున్సిపాలిటీల మీద ఎగురుతుందన్న ఆశాభావంతో ఎమ్మెల్యేలు దగ్గరుండి వలసలను ప్రోత్సహిస్తున్నారు. అయితే వీళ్లకు ప్రత్యేకంగా వచ్చే ఎన్నికల్లో తిరిగి సీటు ఇస్తామన్న హామీలతోనే పార్టీ మారుతున్నారని తెలిసింది.తెలంగాణ రాష్ట్రంలోనూ.... పొరుగున ఉన్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ను కూడా అధికార కాంగ్రెస్ పార్టీ అలాగే ఖాళీ చేస్తుంది. దాదాపు అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగిరింది. సేమ్ సీన్ ఏపీలోనూ ప్రారంభమయింది. రాజకీయాల్లో ఇది మామూలు అయినప్పటికీ.. దీపం చుట్టూ పురుగులు చేరినట్లుగానే అధికారం చుట్టూ నేతలు తిరుగుతుంటారు కాబట్టి ఇందులో ప్రత్యేకంగా ఆశ్చర్య పోవాల్సిన పనిలేదు. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు వారిని ఆపేందుకు చేసే ప్రయత్నాలు కూడా ఫలించడం లేదు. ఎందుకంటే వారికి అధికారం లేదు. వాళ్లు చెప్పే మాటలు రుచించవు. చెవికెక్కవు. అధికారం కోసమే వెళుతున్నారు కాబట్టి ఇక వారిని ఆపడం ఎవరి తరమూ కాదు.

# టార్గెట్ పులివెందుల వ్యూహం




**కడప, జూలై :** పులివెందులలో జగన్ గెలుపుకు కారణం ఇదే అంటున్నారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. అందుకే వైఎస్ కుటుంబం గెలుస్తూ వస్తుందంటున్నారు. వారి గెలుపుకు అభిమానం కారణం కాదని.. కేవలం భయపెట్టి మాత్రమే గెలుస్తూ వస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు చంద్రబాబు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.ఉమ్మడి కడప జిల్లాలో మొత్తం 9 నియోజకవర్గాలు ఉంటే.. అందులో ఏడింటిని గెలుచుకుంది టీడీపీ. ప్రజల్లో మార్పు వచ్చింది కాబట్టే ఈ గెలుపు సాధ్యమైందన్నది చంద్రబాబు మాట. అంతేకాదు త్వరలో పులివెందుల ప్రజల్లో కూడా మార్పు తీసుకొస్తామని చెబుతున్నారు. అంటే చంద్రబాబు కాన్సెప్ట్ ప్రకారం.. త్వరలో పులివెందుల ప్రజల్లో భయాన్ని తొలగిస్తామని చెప్పకనే చెబుతున్నారు.టు బీ ఫ్రాంక్.. జగన్‌ను ఇప్పటికే దారుణంగా ఓడించారు చంద్రబాబు. కానీ.. ఇప్పుడు ఆయన తిరిగి కోలుకోకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నట్టు కనిపిస్తోంది. అంతేకాదు 2019 ఎన్నికల ముందు వివేకానంద ఎపిసోడ్‌ను తనకు ఎలా అనుకూలంగా మలుచుకున్నారో మరోసారి గుర్తు చేశారు.చిఊూ ఐఎఒఒఇఆ ఃఒఃంజఎ అనే క్వశ్చన్‌కి త్వరలోనే ఆన్సర్ వస్తుందంటున్నారు చంద్రబాబు. అంటే జగన్‌కు మోరల్‌గా మరో దెబ్బ పడనుందా? అనే క్వశ్చన్ తెరపైకి వచ్చేసింది. అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేయడంతో.. ఇప్పటికే ఏపీ ప్రజల్లో దీనిపై చర్చ మొదలైంది. ఈ కేసులో ఎంపీ అవినాష్ రెడ్డి ఇన్‌వాల్వ్‌మెంట్ ఉందని సీబీఐ ఎప్పటి నుంచో ఆరోపిస్తుంది. అరెస్ట్ చేసేందుకు కూడా రెడీ అయ్యింది. కానీ ఆయన కోర్టును ఆశ్రయించి చెరసాలకు చేరకుండా బయటే ఉండిపోయారు. కానీ.. ఇంకెంత కాలమో అది కొనసాగదని చంద్రబాబు వ్యాఖ్యలను బట్టి తెలుస్తుంది.ఒకవేళ అవినాష్ రెడ్డి అరెస్ట్ అయితే.. పార్టీ పరంగా వైసీపీకి.. వ్యక్తిగతంగా జగన్‌కు అది పెద్ద దెబ్బే. ఎందుకంటే అవినాష్ రెడ్డిని మొదటి నుంచి వెనకేసుకువస్తున్నారు జగన్. అవినాష్ కోసం సొంత చెల్లెని, బాబాయ్ కూతురిని కూడా వదులుకున్నారు. అందుకే ఈ కేసులో అవినాషే నేరస్థుడని తెలితే అది జగన్‌కు పెద్ద దెబ్బ.. అందుకే ఇప్పుడు చంద్రబాబు నేరుగా జగన్ కుంభస్థలంపై కొట్టేందుకు ట్రై చేస్తున్నట్టు కనిపిస్తోంది.మీకు గుర్తుండి ఉండే ఉంటుంది. ఎన్నికలకు ముందు కుప్పంలో చంద్రబాబును మట్టి కరిపించేందుకు వైసీపీ చేయని ప్రయత్నం లేదు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దీనికి సంబంధించి గ్రౌండ్ వర్క్ చేశారు. కుప్పంలో చాలా మంది వైసీపీలో చేరేలా చేశారు. కానీ తీరా ఎలక్షన్స్ వచ్చే సమయానికి పరిస్థితి మొత్తం తలకిందులైంది. కుప్పంలో చంద్రబాబు గెలుపును ఎవరూ అడ్డుకోలేకపోయారు. మరి ఈ విషయాలను గుర్తు పెట్టుకున్నారనుకుంటా చంద్రబాబు. ఇప్పుడు ఏకంగా పులివెందులపైనే ఫోకస్ చేశారు.ఎలాగైతే బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారో.. అదే కాన్సెప్ట్‌ని కుప్పం, మంగళగిరితో పాటు మరికొన్ని నియోజకవర్గాల్లో ఇంప్లిమెంట్ చేయాలని ప్రయత్నించారన్నది చంద్రబాబు ఆరోపణ. ప్రజల్లో మార్పు తీసుకొచ్చాం. ఇప్పుడు పులివెందుల ప్రజల్లో కూడా మార్పు తీసుకోస్తామంటున్నారు. చంద్రబాబు మాటలను జగన్ సీరియస్‌గా తీసుకుంటే.. రాష్ట్రంతో పాటు.. సొంత నియోజకవర్గానికి కూడా జగన్ టైమ్ కేటాయించాల్సి ఉంటుంది. లోకల్‌గా పర్యటించాల్సి ఉంటుంది. మొత్తంగా చూస్తే జగన్‌ను పులివెందులకే పరిమితం చేసే ఎత్తుగడనా? అనే అనుమానం కూడా లేకపోలేదు. ఏదేమైనా చంద్రబాబు తన వ్యూహాలను ఎలా అమలు చేస్తారో చూడాలి.

# సామాజిక కోణంలోనే విప్ ల భర్తీ



**విజయవాడ, జూలై :** ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. పాలనలో తన మార్కు చూపిస్తోంది.మరోవైపు సంక్షేమ పథకాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పింఛన్లను పెంచి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. అమరావతి రాజధాని నిర్మాణం పై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కేంద్రం సైతం బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయలు కేటాయించింది.మరోవైపు పోలవరం ప్రాజెక్టుకు సైతంతమ వంతు సహకారం అందిస్తామని ప్రకటించింది. ఇప్పటికే 50 రోజుల పాలన సమీపిస్తుంది. చంద్రబాబు చాలా రకాల నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమయంలోనే విప్పులను కూడా నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. చీఫ్ విప్ తో పాటు ఏడుగురు విప్ లను నియమించాలనే యోచనలో చంద్రబాబు ఉన్నట్లు తెలుస్తోంది. ఈరోజు దీనిపై అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. జనసేన పార్టీ తరఫున ఒక బీసీ, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలకు విప్ పదవి ఇవ్వాలని చంద్రబాబు సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఏపీలో మూడు పార్టీలు కలిపి కూటమి కట్టాయి. ఏకపక్ష విజయాన్ని సొంతం చేసుకున్నాయి. సుదీర్ఘకాలం ఈ పొత్తు కొనసాగాలని మూడు పార్టీలు కోరుకుంటున్నాయి. ప్రభుత్వంలో భాగస్వామ్యం అయినందున.. నామినేటెడ్ పదవులతో పాటు ఇతర అంశాల్లో మూడు పార్టీలకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. అందులో భాగంగా చీఫ్ విప్ తో పాటు ఏడుగురు విప్ లను.. మూడు పార్టీల నుంచి ఎంపిక చేయనున్నట్లు సమాచారం. బిజెపి కి సంబంధించి విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజును విప్ గా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. టిడిపి నుంచి కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలకు, ఒక బీసీ, ఒక ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించినట్లు సమాచారం. ప్రభుత్వ చీఫ్ విప్ ప్రకటన కూడా ఈరోజు వెల్లడించే అవకాశాలు ఉన్నాయి. చీఫ్ విప్ రేసులో టిడిపి నేతలు బీటీ నాయుడు, ధూళిపాళ్ల నరేంద్ర, జీవి ఆంజనేయుల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఈ ముగ్గురిలో ఒకరికి ఛాన్స్ దక్కొచ్చని తెలుస్తోంది. అయితే జనసేనతో పాటు బిజెపి సైతం చీఫ్ విప్ పదవి కోరుతున్నా.. టిడిపి మాత్రం విడిచి పెట్టే ఛాన్స్ కనిపించడం లేదు.శాసనమండలి నుంచి చీఫ్ విప్ ను ఎంపిక చేస్తే.. బీటీ నాయుడు పేరు ప్రతిపాదనలోకి తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం బీటీ నాయుడు కర్నూలు టిడిపి అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ధూళిపాళ్ల నరేంద్ర మంత్రి పదవి ఆశించారు. పొన్నూరు నుంచి టిడిపి ఎమ్మెల్యేగా ఆరోసారి గెలిచారు. 1994లో తొలిసారిగా పోటీ చేసి గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. అప్పటినుంచి 2014 వరకు వరుసగా ఐదు సార్లు గెలుస్తూ వచ్చారు. 2019లో మాత్రం కిలారి వెంకట రోశయ్య చేతిలో ఓడిపోయారు. ఎన్నికల్లో అంబటి మురళీకృష్ణ పై 32 వేల మెజారిటీతో గెలిచారు. మంత్రి పదవి ఆశించారు. కానీ వివిధ సమీకరణల నేపథ్యంలో ఆయనకు పదవి దక్కలేదుటిడిపి సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సైతం చీఫ్ విప్ పదవి ఆశిస్తున్నారు. వినుకొండ నుంచి టిడిపి తరఫున ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు. 2009లో టిడిపి తరఫున తొలిసారిగా ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. 2014 లోను విజయం సాధించారు. 2019లో మాత్రం ఓడిపోయారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించారు. అయితే మంత్రి పదవి ఆశించిన ఆంజనేయులకు ఛాన్స్ దక్కలేదు. కనీసం చీఫ్ విప్ పదవి ఇవ్వాలని ఆయన పార్టీ నాయకత్వాన్ని కోరినట్లు సమాచారం. ఈ ముగ్గురిలోఒకరికి పదవి ఖాయమన్నట్లు ప్రచారం జరుగుతోందిప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. వైసీపీ ఎమ్మెల్యేలు గైర్హాజరయ్యారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆరోపిస్తూ జగన్ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్నారు. మరోవైపు కీలక బిల్లులు శాసనసభలో ఆమోదం పొందుతున్నాయి. ఈ తరుణంలో చీఫ్ వీప్ తో పాటు ఏడు విప్ పదవులను భర్తీ చేయనున్నారు. అయితే ఓటమి అభ్యర్థులు 164 మంది ఎన్నికైన నేపథ్యంలో పదవులకు విపరీతంగా పోటీ ఉంది. మరి చంద్రబాబు ఎవరిని ఎంపిక చేస్తారో చూడాలి

# అఖిలేష్ లాబీయింగ్... - ఇండియా కూటమిలోకి జగన్



**విజయవాడ, జూలై :** జగన్ ఇండియా కూటమికి దగ్గరవుతున్నారా? జాతీయ పార్టీల అండ ఉండాలనుకుంటున్నారా? అవసరమైతే కాంగ్రెస్ పార్టీతో చేతులు కలపాలనుకుంటున్నారా? జాతీయస్థాయిలో ప్రస్తుతం జరుగుతున్న చర్చ ఇది. ఏపీలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపిస్తూ జగన్ హస్తిన బాట పట్టారు. జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టారు. మద్దతు తెలపాలని జాతీయస్థాయిలో అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేశారు. కానీ పార్టీల నుంచి స్పందన అంతంత మాత్రమే. ఏపీలో మిగతా పార్టీలు స్పందించలేదు. రాజకీయ స్నేహితుడైన కేసీఆర్ పార్టీ సైతం పెద్దగా మొగ్గు చూపులేదు. కానీ అనూహ్యంగా సమాజ్ వాది పార్టీ ధర్నాకు సంఘీభావం తెలపడం విశేషం. తద్వారా కొత్త సమీకరణలకు సంకేతాలు వెలువడ్డాయి. సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ద్వారా ఇండియా కూటమిలోకి ఎంట్రీకి జగన్ ప్రయత్నిస్తున్నట్లు తేటతెల్లమయ్యింది. కాంగ్రెస్ పార్టీతో ఉన్న విభేదాల దృష్ట్యా అఖిలేష్ సాయాన్ని జగన్ తీసుకున్నట్లు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో సమాజ్ వాది పార్టీ అనూహ్యంగా పుంజుకుంది. ఎంపి స్థానాలను సాధించింది. భవిష్యత్ రాజకీయ అవసరాల దృష్ట్యా అఖిలేష్ యాదవ్ జగన్ కు స్నేహ హస్తం అందించినట్లు తెలుస్తోంది. ఏపీలో మిగతా రాజకీయ పక్షాలు జగన్ తో కలిసేందుకు సాహసించడం లేదు. కాంగ్రెస్, వామపక్షాలు ఇండియా కూటమిలో ఉన్నాయి. టిడిపి, బిజెపి,జనసేన ఉమ్మడిగా ముందుకు సాగుతున్నాయి. వచ్చే ఎన్నికల వరకు ఇదే సమన్వయంతో కొనసాగాలని నిర్ణయం తీసుకున్నాయి. ఈ తరుణంలో ఏపీలో మిగతా రాజకీయ పక్షాలను కలుపుకొని వెళ్లాలంటే.. ఇండియా కూటమిలో చేరడం శ్రేయస్కరమని జగన్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.కేంద్రంతో పాటు ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉంది. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా జగన్ ఢిల్లీలో ధర్నా చేపడుతున్నారు. ఒక విధంగా చెప్పాలంటే ఎన్డీఏకు వ్యతిరేకంగా వెళుతున్నట్టే. దేశంలో చాలా పార్టీలకు సమాచారం ఇచ్చారు. మద్దతు కోరారు. కానీ ఎన్డీఏ పక్షాలు మద్దతు తెలిపే ఛాన్స్ లేదు. కానీ అనూహ్యంగా ఇండియా కూటమిలోని సమాజ్ వాది పార్టీ ముందుకొచ్చింది. సంఘీభావం ప్రకటించింది. కేంద్రంలో ప్రధాని మోదీ, బిజెపి విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు అఖిలేష్. ఎన్డీఏ కూటమి అంటేనే అల్లంత దూరంలో ఉంటారు. అటువంటి అఖిలేష్ నేతృత్వంలోనే సమాజ్ వాది పార్టీ జగన్ కు మద్దతు తెలపడం వెనుక చాలా కథ నడిచినట్లు సమాచారం. ముఖ్యంగా జగన్ ఇండియా కూటమి వైపు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. నేషనల్ మీడియా సైతం ఇదే స్పష్టం చేస్తోంది.ఇండియా కూటమిలో అతిపెద్ద పార్టీగా సమాజ్ వాది పార్టీ నిలిచింది. కాంగ్రెస్ పార్టీ తర్వాత ఎక్కువ ఎంపి స్థానాలను దక్కించుకుంది. బిజెపికి యూపీలో చావు దెబ్బతీసింది. బిజెపి సొంతంగా అధికారంలోకి రాకుండా చేయడంలో సమాజ్ వాది పార్టీ సక్సెస్ అయ్యింది. అటువంటి సమాజ్ వాది పార్టీ మద్దతును జగన్ కూడగట్టారు. ఇది కచ్చితంగా కేంద్ర పెద్దలకు ఆగ్రహం తెప్పించే విషయమే. అయితే ముందస్తు వ్యూహంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోందిఇప్పుడున్న పరిస్థితుల్లో బిజెపి వైసిపికి సహకరించే పరిస్థితి లేదు. ప్రస్తుతానికి రాజ్యసభలో వైసిపి అవసరం ఉన్నా.. కొద్ది రోజుల్లో రాజ్యసభలో ఎన్డీఏ ప్రాతినిధ్యం పెరగనుంది. మ్యాజిక్ ఫిగర్ దాటనుంది. మరోవైపు లోక్ సభలో టిడిపి కింగ్ మేకర్ గా ఉంది. ఎన్డీఏకు బలమైన పక్షంగా నిలిచింది. ఏపీలో టిడిపికి బద్ధ విరోధిగా ఉన్న జగన్ కు సహకరించే స్థితిలో బిజెపి లేదు. అందుకే ఈ పరిణామాలన్నింటినీ ఆలోచించిన జగన్ సాహసం నిర్ణయానికి వచ్చారు. అఖిలేష్ ద్వారా ఇండియా కూటమిలో అడుగుపెట్టి.. ఏపీలో కాంగ్రెస్, వామపక్షాల స్నేహ హస్తాన్ని అందుకునేందుకు ఈ ప్రయత్నాలని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరి అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# సింపతి కోసమే ప్రయత్నమా



**విజయవాడ, జూలై :** వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు హోదా యోధునిగా మారారు. తనకు ప్రతిపక్ష నేత హోదా కోసం యోధునిగా మారిన అన్ని వ్యతిరేకంగా ఉన్నప్పటికీ పోరాడుతున్నారు. మొదట తనకు ప్రతిపక్ష నేత హోదా కల్పిస్తారని ఆయన అనుకున్నారు. కానీ అలా చేయకపోవడంతో స్పీకర్‌కు లేఖ రాశారు. స్పీకర్ పట్టించుకోలేదు. మంగళవారం జరిగిన సభలో వైఎస్‌ఆర్‌సీపీ పక్ష నేతగానే జగన్ మోహన్ రెడ్డిని గుర్తిస్తూ ప్రకటన చేశారు. దీంతో జగన్ వెంటనే హైకోర్టులో పిటిషన్ వేశారు. తనను ప్రతిపక్ష నేతగా గుర్తించేలా స్పీకర్ ను ఆదేశించాలని ఆయన పిటిషన్‌లో కోరారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనకు ప్రతిపక్ష నేత హోదా కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారని తెలియగానే చాలా మంది ఆశ్చర్యపోయారు. ఎందుకంటే శాసన వ్యవస్థను న్యాయవ్యవస్థ ఆదేశించలేదు. ముఖ్యంగా శాసనసభా వ్యవహారాల్లో స్పీకర్ పాత్రే అత్యున్నతం. స్పీకర్ సభా నిర్వహణ విషయంలో ఫలానా పని చేయాలని న్యాయవ్యవస్థ ఆదేశించలేదు. అందుకే ఇలాంటి అంశాల్లో దాఖలైన పిటిషన్లకు సంబంధించి కోర్టులు సూచనలు మాత్రమే చేస్తాయి. వాటిని అమలు చేస్తారా లేదా అన్నది స్పీకర్ ఇష్టం. అయితే ఇలాంటి సూచనలు ..ఫిరాయింపు నిరోధక చట్టం విషయంలో దాఖలైన పిటిషన్లపైనే ఇప్పటి వరకూ కోర్టులు చేశాయి. ఫలానా నేతను ప్రతిపక్ష నేతగా గుర్తించాలని ఎప్పుడూ కోర్టులు సూచనలు కూడా చేయలేదు. ఈ విషయం జగన్‌కు తెలియనిదేం కాదు.. ఆయనకు తెలియకపోయినా ఆయన సలహాదారులకు తెలిసే ఉంటుంది. ఖచ్చితంగా కోర్టులో ఎదురుదెబ్బ తగులుతుందని తెలిసి కూడా జగన్ పిటిషన్ వేశారని ఎవరికైనా సులువుగా అర్థమవుతుంది. వైసీపీకి పదకొండు సీట్లు మాత్రమే రావడంతో ప్రధాన ప్రతిపక్ష నేత అర్హత కూడా సాధించలేకపోయింది. పది శాతం సీట్లు సాధిస్తేనే.. ప్రతిపక్ష నేత హోదా వస్తుందని ఇప్పటి వరకూ అనేక సార్లు రుజువు అయింది. పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీకి రెండు సార్లుగా ప్రధాన ప్రతిపక్ష హోదా లేకపోవడం .. సుప్రీంకోర్టుకు వెళ్లినా సానుకూల ఫలితం రాకపోవడంతో సైలెంట్ అయిపోయారు. అయితే ఇక్కడ ఓ చాయిస్ ఉంది. అది స్పీకర్ చేతుల్లో ఉంది. ప్రతిపక్ష హోదా వైఎస్సార్‌సీపీకి ఇవ్వాలనుకుకంటే స్పీకర్ ఇవ్వొచ్చు. చట్టంలో ఉన్న నిబంధనల ప్రకారం అధికార పక్షానికి వ్యతిరేకంగా ఉన్న ప్రతిపక్షం ఎన్ని సీట్లు గెలిచినా సీట్ల సంఖ్యతో సంబంధం లేకుండా ఇవ్వొచ్చు. ఏపీ అసెంబ్లీలో ప్రతిపక్షం ఒక్క వైసీపీనే. స్పీకర్ అనుకుంటే ఇస్తారు. కానీ జగన్‌కు అలాంటి అవకాశం ఇవ్వకూడదని..ఆయనకు ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని టీడీపీ గట్టిగా అనుకుంటోంది. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి రాజకీయ ప్రత్యర్థులు, వ్యక్తిగత శత్రువులు వేర్వేరు కాదు. తన రాజకీయ ప్రత్యర్థుల్ని ఆయన వ్యక్తిగత శత్రువులుగానే చూస్తారు. గత ఐదేళ్ల కాలంలో టీడీపీ నేతలు పడిన ఇబ్బందులు.. అసెంబ్లీలో వారు ఎదుర్కొన్న అవమానాలు మరే సభలోనూ విపక్ష సభ్యులు ఎదుర్కొని ఉండరు. చివరికి చంద్రబాబునాయుడు కంటతడి పెట్టుకోవాల్సి వచ్చింది. ఇలాంటి సమయంలో ఆయనకు ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష నేత హోదా ను కల్పిస్తే.. అంత కంటే తప్పిదం ఉండదని అనుకుంటున్నారు. నిబంధనల ప్రకారం ఆయన వైసీపీ ఫ్లోర్ లీడర్ గా ఉంటారు.

# వైసీపీలో మండలి చిచ్చు




**విజయవాడ, జూలై :** వైసీపీలో అంతర్గత పోరు మొదలైంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని జగన్ ఢిల్లీ వేదికగా గళం ఎత్తారు. జాతీయ పార్టీల మద్దతు కూడగట్టారు. జంతర్ మంతర్ వద్ద జగన్ చేపట్టిన దీక్షకు సమాజ్ వాది పార్టీతో పాటు ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోనే శివసేన పార్టీ మద్దతు ప్రకటించింది. అఖిలేష్ యాదవ్ సంఘీభావం తెలిపారు. శివసేన తరుపున ఎంపీ హాజరయ్యారు. ఏపీలో నరమేధం కొనసాగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఒకవైపు జాతీయ స్థాయిలో జగన్ ఇతరుల మద్దతు పొందుతుండగా.. ఏపీలో వైసీపీ నుంచి నేతల నిష్క్రమణ ప్రారంభమైంది. అది కూడా కీలకమైన గుంటూరు జిల్లా నుంచి. నిన్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరి వైసిపికి గుడ్ బై చెప్పారు. 2019 ఎన్నికల్లో టిడిపి నుంచి గెలిచారు ఆయన. కొద్ది రోజులకే వైసీపీలోకి ఫిరాయించారు. కానీ ఎన్నికల్లో మద్దాలి గిరికి జగన్ టికెట్ ఇవ్వలేదు. విడదల రజినీకి టికెట్ కేటాయించారు. మద్దాలి గిరి సహకరించారు. అయినా సరే వైసీపీలో ఆయనకు సరైన గుర్తింపు లభించలేదు. ఇక ఆ పార్టీలో ఉండడం వేస్ట్ అని నిర్ధారించుకున్న గిరి.. వైసీపీకి రాజీనామా చేశారు. తిరిగి టిడిపిలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు గుంటూరు ఎంపీ స్థానం నుంచి పోటీ చేసిన కిలారి రోశయ్య తాజాగా వైసీపీకి రాజీనామా ప్రకటించారు. పొన్నూరు ఎమ్మెల్యే గా ఉన్న ఆయనను.. అయిష్టంగానే గుంటూరు పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయించారు. ఓటమి చెందడంతో అసంతృప్తితో ఉన్న రోశయ్యపార్టీకి గుడ్ బై చెప్పారు. ఈయన వైసీపీ సీనియర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లకు స్వయానా అల్లుడు. శాసనమండలి వైసిపి పక్ష నేతగా లేళ్ళ అప్పిరెడ్డి నియామకం తర్వాతనే కిలారి రోశయ్య పార్టీకి గుడ్ బై చెప్పడం విశేషం.ఒక వ్యూహం ప్రకారం వైసీపీ నేతలు పార్టీ నుంచి బయటకు వస్తున్నారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాకు అంతా హాజరు కావాలని స్వయంగా జగన్ పిలుపునిచ్చారు. కానీ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్సీలు ఆదేశాలను బేఖాతరు చేశారు. శాసనమండలి సమావేశాల్లో కనిపించారు. దీంతో వారు వేరే ఆలోచనతో ఉన్నారన్న ప్రచారం సాగుతోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే గుంటూరు పార్లమెంట్ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య వైసీపీకి రాజీనామా చేయడం విశేషం. కేవలం ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గౌరవించలేదని ఆయన ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. కనీసం ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పేరును వైసీపీ శాసనమండలి పక్ష నేతగా కూడా పరిగణలోకి తీసుకోకపోవడాన్ని రోశయ్య తప్పుపట్టారు. శాసనమండలి చైర్మన్ పదవిని ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ఆశించారు. అప్పట్లో సమీకరణల పేరుతో మోసేన్ రాజుకు పదవి ఇచ్చారు జగన్. ఇప్పుడు శాసనమండలిలో సీనియర్ సభ్యుడుగా ఉన్న ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లను పక్కనపెట్టి.. అదే జిల్లాకు చెందిన లేళ్ల అప్పిరెడ్డిని శాసనమండలి వైసిపి పక్ష నేతగా ఎంపిక చేయడంతో రోశయ్య పార్టీకి గుడ్ బై చెప్పినట్లు తెలుస్తోంది.

# బిగ్ బాస్ 8కి అంతా రెడీ




**హైదరాబాద్, జూలై :** బిగ్ బాస్ రియాలిటీ షో అత్యంత ఆదరణ కలిగిన టెలివిజన్ ఈవెంట్. ప్రతి ఏడాది మూడు నెలలు ప్రసారమయ్యే ఈ షో కోసం ఆడియన్స్ ఆతృతగా ఎదురు చూస్తారు. షో ప్రారంభం కావడానికి రెండు నెలల ముందే ఆ మూడ్ లోకి వెళ్ళిపోతారు. ఈసారి వచ్చే కంటెస్టెంట్స్ ఎవరు? షో ఎలా ఉండబోతుంది? హోస్ట్ ఎవరు?? ఇలా పలు విషయాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. ఇక లాంచింగ్ ఎపిసోడ్ రోజు ప్రేక్షకుల ఉత్కంఠకు తెర పడుతుంది. సదరు సీజన్లో కంటెస్ట్ చేసే సెలెబ్స్ ఎవరో తేలిపోతుంది.గేమ్ మొదలయ్యాక ఆడియన్స్ వర్గాలుగా విడిపోతారు. వారికి నచ్చిన వారిని ఫాలో కావడం స్టార్ట్ చేస్తారు. గేమ్, ప్రవర్తన నచ్చితే సామాన్యులను కూడా అభిమానిస్తారు. గతంలో ఇది రుజువైంది. ఒకప్పుడు బిగ్ బాస్ షోని సామాన్య జనాలు ఇష్టపడేవారు కాదు. ఇదేదో సోది షో అనుకునేవారు. మెల్లగా పల్లె జనాలకు కూడా బిగ్ బాస్ షో ఎక్కింది. వారు అందులోని మజాను ఆస్వాదిస్తున్నారు.బిగ్ బాస్ సీజన్ 7 గ్రాండ్ సక్సెస్ అయ్యింది. భారీ టీఆర్పీ రాబట్టింది. రైతుబిడ్డ ట్యాగ్ తో హౌస్లో అడుగుపెట్టిన పల్లవి ప్రశాంత్ విన్నర్ అయ్యాడు. ఇది ఎవరూ ఊహించని పరిణామం. శివాజీ టైటిల్ ఫేవరేట్ గా ప్రారంభం నుండి ప్రచారం అయ్యాడు. అయితే చివరి వారాల్లో శివాజీ గ్రాఫ్ పడిపోయింది. పల్లవి ప్రశాంత్ గ్రాఫ్ పెరిగింది. ఇక అమర్ దీప్ రన్నర్ పొజిషన్ తో సరిపెట్టుకున్నాడు. టైటిల్ గెలిచిన పల్లవి ప్రశాంత్ అల్లర్ల కేసులో అరెస్ట్ కావడం అపశృతి అని చెప్పొచ్చు.గత సీజన్ గ్రాండ్ సక్సెస్ కావడంతో బిగ్ బాస్ మేకర్స్ సీజన్ 8 సరికొత్తగా సిద్ధం చేస్తున్నారు. బిగ్ బాస్ తెలుగు 8 లోగో జులై 21న విడుదల చేశారు. లోగోలో అనేక కోడ్స్ చోటు చేసుకున్నాయి. వాటిని క్రాక్ చేస్తే సీజన్ 8 ఎలా ఉంటుందో ఒక అవగాహన వస్తుంది. ఈసారి రెండు హౌస్లు ఉంటాయనే ప్రచారం జరుగుతుంది. విన్నర్ ని డిసైడ్ చేసే పద్ధతిగా కూడా విభిన్నంగా ఉంటుందట.నెలరోజుల్లోపే బిగ్ బాస్ సీజన్ 8 ప్రారంభం కానుందని సమాచారం. లోగో తో కూడిన ప్రోమో వదలిన బిగ్ బాస్ మేకర్స్ తేదీ పై స్పష్టత ఇవ్వలేదు. బిగ్ బాస్ హౌస్ నిర్మాణం కూడా పూర్తి అయ్యిందని తెలుస్తుంది. ముఖ్యమైన కంటెస్టెంట్స్ ఎంపిక ప్రక్రియ చివరికి చేరుకుందట. ప్రతిసారి అధికారిక ప్రకటనకు ముందే కొందరు సెలెబ్స్ పేర్లు లీక్ అవుతాయి. ఈసారి లిస్ట్ భారీగానే ఉంది.యూట్యూబర్ బంచిక్ బబ్లు, బర్రెలక్క, కుమారీ ఆంటీ, సోనియా సింగ్, అమృత ప్రణయ్, అంబటి రాయుడు, సురేఖావాణి, నటి హేమ, వేణు స్వామి, రీతూ చౌదరి, విష్ణు ప్రియ, కిరాక్ ఆర్పీ, బుల్లెట్ భాస్కర్ కంటెస్టెంట్స్ గా ఎంపికయ్యారని అంటున్నారు. తాజాగా ఓ సెన్సేషనల్ నేమ్ తెరపైకి వచ్చింది. సీనియర్ హీరో వినోద్ కుమార్ బిగ్ బాస్ తెలుగు 8లో కంటెస్ట్ చేస్తున్నాడట. 80లలో హీరోగా ఎంట్రీ ఇచ్చిన వినోద్ కుమార్ కన్నడ, తెలుగు భాషల్లో రాణించారు.మామగారు, సీతారత్నం గారి అబ్బాయి, కర్తవ్యం చిత్రాలు ఆయనకు ఇమేజ్ తెచ్చిపెట్టాయి. హీరోగా ఫేడ్ అవుట్ అయ్యాక క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా మారారు. ఇటీవల రాజధాని ఫైల్స్ టైటిల్ తో ఒక చిత్రం చేశాడు. వినోద్ కుమార్ కెరీర్ ఏమంత ఆశాజనకంగా లేదు. ఈ క్రమంలో బిగ్ బాస్ షోకి వెళ్లడం వలన మేలు జరుగుతుందని భావిస్తున్నాడట. ఆయన పచ్చ జెండా ఊపాడంటూ ప్రచారం జరుగుతుంది.

# వాయిదాలతో అభ్యర్థుల్లో అసహనం

**హైదరాబాద్, జూలై :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దాదాపు 9 ఏళ్లకు తెలంగాణలో గ్రూప్?2 పోస్టుల భర్తీకి 2022 డిసెంబర్లో నాటి టీఎస్పీఎస్సీ ఉద్యోగ నోటిఫికేషర్ విడుదల చేసింది. దాదాపు 700 పోస్టులతో విడుదల చేసిన ఈ నోటిఫికేషన్ విడుదలై ఏడాది దాటింది. కానీ, ఇప్పటికీ పరీక్షలు జరుగలేదు. అంటే 40 ఏళ్ల ఉద్యోగార్థతతో దరఖాస్తు చేసున్న అభ్యర్థుల అర్హత వయసు కూడా దాటిపోయింది. అయినా.. ఇప్పటికీ పరీక్ష నిర్వహించి ఫలితాలు ఇవ్వలేదు. కారణాలు ఏదైనా.. నిరుద్యోగుల జీవితాలతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటలాడుకుంది అన్నది వాస్తవం. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వలేదని.. ఇచ్చినా పరీక్షలు నిర్వహించడం లేదని.. పరీక్షలు నిర్వహించినా ప్రశ్నపత్రాలు లీక్ చేస్తుంది అన్న కారణాలతో 2023 నవంబర్లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ను ఓడించారు. కాంగ్రెస్ను అధికారంలోకి తెచ్చారు. కానీ, ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచినా గ్రూప్?2 పరీక్ష నిర్వహించలేకపోయింది. టీఎస్పీఎస్సీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రక్షాళన చేసింది. కొత్త కమిటీని నియమించింది. తర్వాత టీఎస్పీఎస్సీ పేరును టీజీపీఎస్సీగా మారింది. కానీ, గ్రూవ్?2 పరీక్ష నిర్వహించలేకపోయింది. గడిచిన ఆరు నెలల్లో కేవలం గ్రూప్ ? 1 పరీక్ష నిర్వహించడానికే ఆరు నెలల సమయం తీసుకుంది. షెడ్యూల్ ప్రకారం గ్రూప్ ? పరీక్ష ఆగస్టు 7, 8వ తేదీల్లో నిర్వహించాల్సి ఉంది. కానీ, దానిని కూడా రేవంత్రెడ్డి ప్రభుత్వం డిసెంబర్కు వాయిదా వేసింది. డిసెంబర్లో ఎప్పుడు నిర్వహిస్తారనేది టీజీపీఎస్సీ కూడా స్పష్టత ఇవ్వలేదు. అభ్యర్థుల విన్నపం మేరకే ఇచ్చామంటున్నా.. అది చాలా మంది విద్యార్థుల్లో అసహనాన్ని పెంచుతుంది.తెలంగాణ రాష్ట్రం వస్తే ఇంటికో ఉద్యోగం వస్తుందని ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో 2014 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించిన టీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్రావు నేతృత్వంలో కొత్త రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడింది. దీంతో తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన లక్షలాది మంది ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురు చూశారు. కానీ కేసీఆర్ సర్కార్ పోలీస్ రిక్రూట్మెంట్కే అధిక ప్రాధాన్యం ఇచ్చింది. చివరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 8 ఏళ్ల తర్వాత 18 శాఖల్లోని ఖాళీల భర్తీకి 2022, డిసెంబర్లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రూప్?2 స్థాయి ఉద్యోగాల భర్తీకి నాటి టీఎస్పీఎస్సీ ద్వారా నోటిఫికేషన్ ఇచ్చింది. 2023 ఆగస్టులో పరీక్షలు నిర్వహిస్తామని నోటిఫికేషన్లో పేర్కొంది. అయితే అదే సమయంలో గ్రూప్?1 ప్రశ్నపత్రం లీక్ అయింది. దీంతో గ్రూప్?1 పరీక్ష రద్దు చేసిన టీఎస్పీఎస్సీ, గ్రూప్?2ను కూడా టీఎస్పీఎస్సీ పోస్టుపోన్ చేసింది. తర్వాత అదే ఏడాది నవంబర్లో పరీక్షలు నిర్వహిస్తామని తర్వాత టీఎస్పీఎస్సీ ప్రకటించింది.అంతకన్నా ముందే గ్రూప్?1 పరీక్ష మళ్లీ నిర్వహించింది. అయితే పరీక్ష నిర్వహణలో




లోపాలతో అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. దీంతో ఆ పరీక్షను కూడా కోర్టు రద్దు చేసింది. దీంతో గ్రూప్?2 పరీక్షను టీఎస్పీఎస్సీ డిసెంబర్కు వాయిదా వేసింది. అయితే 2023 నవంబర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగడం, బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి రావడం, టీఎస్పీఎస్సీ ప్రక్షాళనకు చర్యలు చేపట్టడంతో డిసెంబర్లో కూడా గ్రూప్?2 నిర్వహించలేదపోయింది.టీఎస్పీఎస్సీ ప్రక్షాళన తర్వాత కొత్తగా ఏర్పాటు చేసిన కమిటీ.. గ్రూప్?1 పరీక్షను జూన్లో, గ్రూప్?2 పరీక్షను ఆగస్టు 7, 8 తేదీల్లో, గ్రూప్?3ని డిసెంబర్లో నిర్వహించాని నిర్ణయించింది. ఈమేరకు షెడ్యూల్ విడుదల చేసింది. రివైజ్ షెడ్యూల్ ప్రకారం.. గ్రూప్?1 పరీక్షను నిర్వహించింది. ఫలితాలు కూడా ప్రకటించింది. ఇక గ్రూప్?2 పరీక్ష ఆగస్టు 7, 8వ తేదీల్లో నిర్వహించాలిస ఉండగా, డీఎస్సీ పరీక్ష జూలై 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో డీఎస్సీ రాసే వారిలో చాలా మంది గ్రూప్?2కు సిద్ధమవుతున్న నేపథ్యంలో పరీక్ష వాయిదా వేయాలని కోరారు. ఆందోళనలు చేశారు. టీజీపీఎస్సీని ముట్టడించారు. చివరక ప్రభుత్వం అభ్యర్థుల ఒత్తిడికి దిగివచ్చింది. ఆగస్టులో నిర్వహించాల్సిన పరీక్షను డిసెంబర్కు వాయిదా వేస్తున్నట్లు టీజీపీఎస్సీ ప్రకటించింది. అయితే ఏ తేదీన నిర్వహించేది స్పష్టత ఇవ్వలేదుపరీక్షల వాయిదాలతో ఇప్పటికే నిరుద్యోగుల్లో అసహనం పెరిగింది. అందుకే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ను ఓడించారు. ఇపుపడు రేవంత్రెడ్డి సర్కార్ కూడా కేసీఆర్ బాటలోనే పయనిస్తున్నట్లు కరిపిస్తోంది. ఇప్పటికే అభ్యర్థులు రెండేళ్లుగా ప్రిపరేషన్లో ఉన్నారు. వాయిదాల కారణంగా పేద అభ్యర్థులు చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు కోచింగ్ సెంటర్లు లాభపడుతున్నాయి. ఈ విషయాన్ని సీఎం రేవంత్రెడ్డి కూడా అంగీకరించారు. కానీ, అభ్యర్థుల ఒత్తిడితో పరీక్షను వాయిదా వేశారు. కానీ, వాయిదాలతో ప్రభుత్వం ఇబ్బంది పడాల్సి వస్తుందన్న విషయాన్ని ప్రభుత్వం, సీఎం రేవంత్రెడ్డి గుర్తించాల్సిన అవసరం ఉంది.

# ఓరుగల్లులో పొలిటికల్ వార్

**వరంగల్, జూలై :** ఓరుగల్లులో గట్టి సవాల్ విసురుతోంది బీఆర్ఎస్. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యాలయాలకు నోటీసులిస్తున్న ప్రభుత్వం? హన్మకొండలో నిర్మించిన బీఆర్ఎస్ భవన్కూ నోటీసులు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కూల్చివేతకు నోటీసులిచ్చింది. ఐతే ప్రభుత్వం జారీ చేసిన నోటీసులపై న్యాయపోరాటం ప్రారంభించిన బీఆర్ఎస్? స్థానిక రాజకీయాలను దీటుగా ఎదుర్కోవాలని నిర్ణయించింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయని రాజేందర్రెడ్డి కూడా బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు కూల్చివేయాల్సిందేననట్లు కంకణం కట్టుకోవడంతో మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్భాస్కర్ రంగంలోకి దిగి ఎమ్మెల్యేను దీటుగా ఎదుర్కొంటున్నారుప్రస్తుతం దూకుడు మీదున్న కాంగ్రెస్ను ఎదుర్కోవాలంటే చాలా చోట్ల బీఆర్ఎస్ నేతలు వెనక్కి తగ్గుతున్నారు. ఇంకా నాలుగున్నరేళ్లు అధికారం మిగిలివుండగా, కాంగ్రెస్ నేతలతో తగాదా ఎందుకంటూ సైడైపోతున్నారనే వాదన వినిపిస్తోంది. కానీ, ఓరుగల్లులో ఇందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు కూల్చివేస్తామని కాంగ్రెస్ బెదిరిస్తుంటే? కాంగ్రెస్ కార్యాలయమూ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారంటూ ప్రత్యారోపణలతో కాకరేపుతున్నారు మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్భాస్కర్. పార్టీ ఆఫీసు కోసమని ప్రభుత్వం వద్ద స్థలం తీసుకున్న కాంగ్రెస్ అందులో కమర్షియల్ కాంప్లెక్స్ నడపడం ఎంతవరకు కరెక్టు అంటూ ప్రశ్నిస్తూ కాక పుట్టిస్తున్నారు. అంతేకాదు కాంగ్రెస్ ఎమ్మెల్యే ఒక మాటంటే? ఆయనకు గట్టిగా కౌంటరిస్తూ బీఆర్ఎస్లో జోష్ నింపుతున్నారు.గత ఎన్నికల్లో ప్రత్యర్థులుగా పోటీ చేసిన ఎమ్మెల్యే నాయని రాజేందర్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్భాస్కర్ మధ్య మాటల యుద్ధం పతాకస్థాయిలో కొనసాగుతోంది. 2009 నుంచి గత అసెంబ్లీ ఎన్నికల



వరకు ఎమ్మెల్యేగా పనిచేసిన వినయ్భాస్కర్ను ఇరకాటంలో పెట్టేలా ఎమ్మెల్యే రాజేందర్రెడ్డి పావులు కదుపుతున్నారు. సమాచార హక్కు చట్టాన్ని అస్త్రం చేసుకుని? మాజీ ఎమ్మెల్యేను, బీఆర్ఎస్ను రాజేందర్రెడ్డి టార్గెట్ చేయడంతో రాజకీయం వాడివేడిగా మారింది. దూకుడు మీదున్న ఎమ్మెల్యేను అడ్డుకోవడానికి వినయ్భాస్కర్ కూడా జోరు చూపిస్తుండటంతో ఓరుగల్లు పంచాయితీ ఆసక్తికరంగా మారిందితొలిసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ? రాజకీయ అనుభవంతో బీఆర్ఎస్ టార్గెట్గా ఎమ్మెల్యే రాజేందర్రెడ్డి అన్నివైపుల నుంచి ఒత్తిడి తెస్తుండటం? కోర్టులో కేసులు వేసి బీఆర్ఎస్కు ముప్పతిప్పలు పెడుతుంటే? బీఆర్ఎస్ కూడా అంతే స్థాయిలో ప్రతిస్పందిస్తూ?. తలవంచేది లేదన్నట్లు సంకేతాలు పంపుతోంది. దీంతో ఓరుగల్లు రాజకీయం రక్తికడుతోందంటున్నారు. మొత్తానికి రాష్ట్రంలో ఎక్కడా లేనట్లు అధికార, ప్రతిపక్షాలు ఢీ అంటే ఢీ అన్నట్లు తలపడుతుండటమే హైలెట్గా నిలుస్తోంది.

# జలపాతాలకు నో ఎంట్రీ



**హైదరాబాద్, జూలై :** తెలంగాణ నయాగర బొగత జలపాతాలకు నో ఎంట్రీ బోర్డు పడింది. ఒకవైపు జలపాతాలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మరోవైపు సందర్శకులు అత్యుత్సాహంతో ప్రమాదాలు బారిన పడుతున్నారు. తాజాగా జలపాతాల వరదల్లో చిక్కుకుని ఓ విద్యార్థి మృతి చెందగా మరో ఇద్దరిని రెస్క్యూ టీమ్ కాపాడారు. విహార యాత్రలు విషాదాంతం అవుతుండడంతో తాత్కాలికంగా మూసివేశారు.ములుగు జిల్లాలోని బొగత జలపాతాల వద్ద మంగవారం విషాద సంఘటన చోటు చేసుకుంది. ఉధృతంగా ప్రవహిస్తున్న జలపాతాల వద్ద వరదల్లో చిక్కుకుని ఓ ఇంజనీరింగ్ విద్యార్థి మృతి చెందాడు. మొత్తం ముగ్గురు వరదల్లో కొట్టుకుపోతుండగా ఇద్దరిని సెక్యూరిటీ సిబ్బంది ప్రాణాలతో కాపాడారు. తోటి స్నేహితులతో కలిసి విహారయాత్రకు వచ్చిన ఆ యువకుడు మాత్రం తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. చేతికందిన కొడుకు జలసమాధి కావడంతో ఆ కుటుంబానికి గర్భశోకం మిగిలింది.జలపాతాల వద్ద ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా కొందరి నిర్లక్ష్యం నిండు ప్రాణాలు బలి తీసుకుంటుంది. మృతి చెందిన యువకుడు వరంగల్లోని కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన జస్వంత్గా గుర్తించారు. ఓ ప్రయివేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. ఏడుగురు స్నేహితులు కలిసి సరదాగా బొగత జలపాతాల సందర్శనకు వెళ్లారు. జలపాతాలు వీక్షించిన అనంతరం అక్కడ ఫోటోలు దిగారు. అనంతరం జలపాతాల వరద లోతు గమనించకుండా ముగ్గురు యువకులు స్నానాలు చేయడానికి అందులోకి దిగారు. వరదల్లో చిక్కుకున్న ముగ్గురిలో జశ్వంత్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. కళ్ళ ముందే అంతా చూస్తుండగానే ఈ ప్రమాదం జరిగింది. వరదల్లో చిక్కుకుని నిండు ప్రాణాలు కోల్పోయాడు.ముగ్గురు యువకులు వరదల్లో కొట్టుకుపోతుంటే గమనించిన సెక్యూరిటీ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి ఇద్దరి ప్రాణాలు కాపాడారు. కానీ అప్పటికే జస్వంత్ ప్రాణాలు కోల్పోయాడు. వాటర్ ఫాల్స్ నుండి డెడ్ బాడీ బయటకు తీసి వెంకటాపురం ఏరియా ఆసుపత్రి మార్చురీ కి తరలించారు. అయితే, అయితే జలపాతాలు అత్యంత ప్రమాదకరంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో అటవీశాఖ అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. వరద ఉధృతి తగ్గేవరకు ఎవరూ రావద్దని ఆంక్షలు విధించారు. ప్రమాదాల నివారణకు నో ఎంట్రీ పెట్టేశారు.

# చందమామపై నీటి జాడలు



**బీజింగ్, జూలై :** చందమామ రావే.. జాబిల్లి రావే.. కొండెక్కి రావే.. అంటూ చిన్నప్పుడు చందమామను చూపిస్తూ పిల్లలకు తల్లులు అన్నం తినిపించే దృశ్యాలు ఇప్పటికీ గ్రామాల్లో మననకు కనిపిస్తుంటాయి. అయితే ఆ చందమామ రాదని పిల్లలకు తెలియదు. తల్లులకు తెలుసు. కానీ, పిల్లలను ముద్దు చేస్తూ.. పిల్లలు చంద్రున్ని పిలుస్తుంటారు. ఇన్నాళ్లూ అందదు అని భావించిన చందమామ అందే రోజులు అతిత్వరలోనే రానున్నాయంటున్నారు పరిశోధకులు. ఈ మేరకు ప్రపంచ వ్యాప్తంగా పరిశోధనలు జరుగుతున్నాయి. ఇటీవలే భారత్ చంద్రయాన్ ?3 లో భాగంగా రాకెట్ను చంద్రుడిపైకి పంపించింది. రెండు చంద్రయాన్?1, చంద్రయాన్ ?2 విఫలమైనా.. చంద్రయాన్ ? 3తో భారత్ కూడా ప్రపంచంలో ఇప్పటి వరకు చంద్రుడిపైకి వెళ్లేందుకు ఇతర దేశాలు చేసిన ఖర్చుకన్నా తక్కువ ఖర్చుతో శాటిలైటను భారత్ చంద్రుడిపైకి పంపింది. ఈ శాటిలైట్ సూర్యుడి శక్తి ఆధారంగా పనిచేసింది. చంద్రుడిపై విజయవంతంగా ల్యాండ్ అయిన ఉప గ్రహం సుమారు ఐదు రోజులపాటు అక్కడి దృశ్యాలను కిందకు పంపించింది. తర్వాత చీకటి రావడంతో పనిచేయడం మానేసింది. ఇక ఇదే సమయంలో రష్యా కూడా ఉప గ్రహాన్ని చంద్రుడిపైకి పంపించింది. కానీ, అది విజయవంతం కాలేదు. ఆ తర్వాత చైనా కూడా చంద్రుడి అవతలివైపు ఉపగ్రహానిన విజయవంతంగా లాంచ్ చేసింది. చాంగే ? 5 సాయంతో జాబిల్లి నుంచి భూమికి మట్టిని తీసుకువచ్చిన చైనా.. నాలుగేళ్లుగా పరిశోధనలు చేస్తోంది. ఈ క్రమంతో ఈ పరిశోధనల ఫలితాల ఆధారంగా చంద్రునిపై నీరు ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ విషయాన్ని చైనీస్ అకాడమ ఆఫ్ సైన్సెస్ వెల్లడించింది.చంద్రుడిపై మట్టి నమూనాల సేకరణ నలక్ష్యంగా చైనా 2020లో చేపట్టిన చాంగే ? 5 ప్రయోగం విజయవంతమైంది. చంద్రుడి ఉపరితలం నుంచి దాదాపు 2 కిలోల మట్టి, రాళ్ల నమూనాలను భూమిపైకి తీసుకువచ్చింది.అనంతరం వాటిపై బీజింగ్లోని నేషనల్ లేబొరేటరీ ఫర్ కండెన్స్డ్ మ్యాటర్ ఫిజిక్స్, సీఏఎస్కు చెందిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిజిక్స్ పరిశోధకులు అధ్యయనం చేస్తున్నారు. ఆ నామూనాల్లో విస్తృత స్థాయిలో నీటి అణువులు ఉన్నట్లు గుర్తించారు. ఈమేరకు సీఏఎస్ ఇటీవల పేర్కొంది. ఇందుఉ సంబంధించిన పరిశోధన పత్రాన్ని ఓ జర్నల్లో ప్రచురించినట్లు పేర్కొంది.ఇదిలా ఉండగా జాబిల్లిపై పరిశోధనలో భాగంగా అమెరికాకు చెందిన ఇద్దరు వ్యోమగాములు 40 ఏళ్ల క్రితమే చంద్రునిపైకి వెళ్లి మట్టి నమూనాలు సేకరించారు. అనంతరం సోవియట్ యూనియన్ కూడా 1976లో చంద్రుడిపై మట్టి నమూనాలను భూమికి తీసుకువచ్చింది. ఈ రెండు దేశాల తర్వాత జాబిల్లి నుంచి మట్టిని సేకరించిన మూడో దేశం చైనా.. అయితే 2009లో భారత్ ప్రయోగించిన చంద్రయాన్?1 వ్యోమనౌక చంద్రుడిపై నీటిజాడ ఉన్నట్లు గుర్తించింది. అయితే దీనికి సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపలేదు. దీంతో భారత వాదనను ఎవరూ విశ్వసించలేదు. కానీ, భారత వాదననే ఇన్నేల్లకు నిజమైంది. భారత వాదనే నిజమని చైనా ధ్రువీకరించింది.

# రైతు బీమా స్కీమ్ రెన్యువల్ స్కీమ్

**హైదరాబాద్, జూలై :** అన్నదాతలకు తెలంగాణ వ్యవసాయశాఖ మరో కీలక అప్డేట్ ఇచ్చింది.రైతులు మరణించినపుడు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక చేదోడు కల్పించే రైతుబీమా పథకాన్ని మరో ఏడాది పొడిగించేలా అడుగులు వేసింది. గతంలో ఉన్న వారి పాలసీలను రెన్యూవల్ చేయటంతో పాటు.... కొత్తగా అర్హులైన రైతులకు కూడా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది.రైతు బీమా స్కీమ్ కు దరఖాస్తు చేసుకునేందుకు ఆగస్టు 5వ తేదీని తుది గడువుగా ప్రకటించింది. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని 18 నుంచి 59 ఏళ్ల వయసు ఉన్న రైతులు స్థానిక ఏఈవోకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించింది.జులై 28వ తేదీ వరకు పట్టాదారు పాస్బుక్ వచ్చిన రైతులు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది ప్రభుత్వం. అర్హులైన రైతులు పట్టాదార్ పాస్బుక్ లేదా డిజిటల్ సంతకం చేసిన డీఎస్ పేపర్, ఆధార్కార్డు, నామినీ ఆధార్కార్డు దరఖాస్తుకు తప్పనిసరిగా జతపరచాల్సి ఉంటుంది.2018 ఆగస్టు 15 నుంచి ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చారు. ఈ పథకంలో నమోదైన రైతు ఏ కారణంతో మృతి చెందినా బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా సొమ్ము అందుతుంది. తొలి ఏడాదిలో ప్రతి రైతు పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఐసీకి రూ.2,271 చొప్పున చెల్లించగా గతేడాది.... రూ.3,556 చొప్పున చెల్లించింది. తొలి రెండు సంవత్సరాలు ఎప్పటికప్పుడు దరఖాస్తులు స్వీకరించారు. 2020 నుంచి ప్రతి వానాకాలంలో ఒకసారి మాత్రమే అర్హుల నుంచి సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా తాజాగా దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. పథకంలో చేరిన రైతుపేరిట ప్రభుత్వం ఎల్ఐసీకి నిర్ణయించిన మేరకు ప్రీమియం చెల్లిస్తోంది.18 ఏళ్లు నిండి 59 ఏళ్లలోపు వయసున్న అన్నదాతులు మాత్రమే పథకంలో నమోదుకు అర్హులుగా ఉంటారు.ప్రస్తుతం వయసు నిండినవారిని, చనిపోయినవారి పేర్లను పథకంలోనుంచి తొలగించి నూతనంగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందినవారివి చేరుస్తున్నారు.ఇప్పటికే



ఈ పథకంలో నమోదైనవారు నూతనంగా నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదు.ఈనెల 28 వరకు పట్టాదారు పాసుపుస్తకాలు పొందినవారిని అర్హులుగా పరిగణిస్తారు. కొత్తగా వీరు అప్లికేషన్ చేసుకోవచ్చు.ఏఈవోల వద్ద ఆయా గ్రామాల జాబితాలు ఉంటాయి. అయితే పేరు నమోదు చేసుకునే రైతు స్థానికంగా ఉండాలి.పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు ఖాతా, రైతుతోపాటు నామినీ ఆధార్కార్డుల నకలు ప్రతులను, నామినీ నమోదు పత్రాన్ని పూరించి ఏఈవోలకు ఇవ్వాలి.చట్టపరమైన వారసత్వం కలిగినవారు నామినీగా ఉండాలి. గతంలో పథకంలోని రైతుల పేరిట నమోదైన నామినీ చనిపోతే నామినీ పేరు మార్పునకు అవకాశం ఉంటుంది.మరోవైపు పంట పెట్టుబడి సాయం కోసం ప్రకటించిన రైతు భరోసా స్కీమ్ పై కూడా తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కేబినెట్ సబ్ కమిటీ జిల్లాల వారీగా అభిప్రాయాలను సేకరించగా? ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే అవకాశం ఉంది. దీనిపై విధానపరమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఎన్ని ఎకరాల లోపు రైతుకు రైతు భరోసా అందించాలనే దానిపై ఓ క్లారిటీ రానుంది. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత?. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# కమిలిన చర్మం కాంతివంతం





వేసవిలో ఎక్కువగా చర్మం కమిలిపోతుంటుంది. చాలామంది స్త్రీలు ముఖంపై చర్మం కమిలిపోయిందే అని బ్లీచింగ్ చేయించడం, లేదంటే వెంటనే ఇతర కాస్మొటిక్ ట్రీట్‌మెంట్స్‌ని వెతుక్కోవటం చేస్తుంటారు. వీటి వల్ల వెంటనే చర్మంలో మెరుగుదనం వచ్చినట్లు కనిపిస్తుంది. అయితే దీర్ఘకాలికంగా ఉండదు. అందుకే కాస్త సహనంతో ఎండ తాకిడికి గురైన చర్మాన్ని నేచురల్ హౌమ్‌రెమెడీస్‌తో నయం చేయవచ్చు. చర్మకాంతికి అలొవెరా అలొవెరా చర్మకాంతికి అద్భుతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా ఎండకు వాడిపోయిన చర్మానికి చక్కటి గ్లో తెస్తుంది. డైరెక్ట్‌గా అలొవెరా రసాన్ని మాయిశ్చరైజ్ చేస్తే ముఖంలో వెలుగు రావటంతో పాటు సున్నితత్వం వస్తుంది. అందానికి నిమ్మ ముఖ వర్ఛస్సు పెంచడంలో నిమ్మరసం అద్భుతంగా ఉపయోగపడుతుంది. ముఖంతో పాటు, సమస్య ఉన్న మిగిలిన ప్రాంతాల్లో నిమ్మకాయని సగానికి కట్ చేసి డైరెక్ట్‌గా చర్మంపై అప్లై చేసుకోవచ్చు. నిమ్మరసానికి కాస్త తేనె కలిపి పట్టించుకోవచ్చు. డ్రై అయిన తర్వాత నీళ్లతో కడిగేసుకోవాలి. ఇలా ప్రతిరోజూ చేస్తుంటే స్కిన్ మెరిసిపోతుంది.

చర్మ సౌందర్యానికి టమాట విరివిగా కూరల్లో వాడుకునే టమోటా చక్కటి బ్యూటీ ప్రోడక్ట్. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్, విటమిన్స్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. సన్‌టాన్‌ని తొలగించటంలో టమోటా ముఖ్యపాత్ర పోషిస్తుంది. టమోటాని బాగా గుజ్జు చేసి దానికి ఒక టేబుల్ స్పూన్ పెరుగు, ఓట్స్ పిండి కలిపి మిక్స్ చేయాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి పది నిమిషాల తర్వాత నీళ్లతో వాష్ చేసుకోవాలి. ముఖంలో కాంతి వస్తుంది. దోసతో సొగసు శరీరానికి దోసకాయ చల్లదనాన్ని ఇస్తుంది. అందుకే దోసకాయ అంటే అందరికీ ఇష్టం. ఇక ఇందులో ఉండే విటమిన్'సి' చక్కటి మాయిశ్చరైజర్‌గా ఉపయోగపడుతుంది. దోస ఫేస్ ప్యాక్ చేయటం చాలా సులువు. ముందు దోసకాయని జ్యూస్‌లాగా చేసుకుని ఒక బౌల్‌లో తీసుకోవాలి. దీనికి తగినంత పరిమాణంలో నిమ్మరసం, రోజ్‌వాటర్ కలిపి మిక్స్ చేయాలి. ఈ ఫేస్‌ప్యాక్‌ని ముఖంతో పాటు కమలిన చేతులకి అప్లై చేసుకోవాలి. అరగంట ఆగాక కడిగేసుకోవాలి. ఇలా ఓ నాలుగుసార్లు దోసకాయ ఫేస్‌ప్యాక్‌ని వాడితే మునుపటిలా స్కిన్‌లో గ్లో వస్తుంది. ఆందం పెంచే ఆలూ సూర్యకిరణాలకు దెబ్బతిన్న చర్మాన్ని మెరుగుపర్చడానికి ఆలూ పర్ఫెక్ట్. ఇందులో ఉండే 'సి' విటమిన్ మంచి బ్లీచింగ్ ఏజెంట్‌లాగా ఉపయోగపడుతుంది. తొలుత ఆలుగడ్డపై ఉండే తోలు ఒలిచిన తర్వాత మెత్తగా చూర్ణం చేయాలి. దీనికి తగినంత నిమ్మరసం కలిపి కమిలిన ప్రాంతంలో అప్లై చేసి అరగంట తర్వాత చన్నీళ్లతో శుభ్రపరచుకోవాలి. చక్కటి ఫలితం ఉంటుంది.

# చెమట పొక్కులా?



వేసవిలో చెమట పొక్కుల బెడద ఎక్కువగా ఉంటుంది. దీంతో చిరాగ్గా అనిపిస్తుంటుంది. వాటి నుంచి బయటపడి చర్మాన్ని సంరక్షించుకోవాలంటే ఇలా చేసి చూడండి. టీట్రీ ఆయిల్‌లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు అధికంగా ఉంటాయి. చెమట పొక్కులు విపరీతంగా వేధించినప్పుడు టీట్రీ ఆయిల్‌ని నీళ్లలో కలిపి అందులో దూదిని ముంచాలి. ఆ దూదిని కాసేపయ్యాక తీసుకుని చెమటపొక్కుల మీద తుడవాలి. చేతులతో నూనె రాయడం వల్ల ఇన్‌ఫెక్షన్ ఎక్కువ అవుతుంది. అలాకాకుండా దూదితో రాస్తే సమస్య త్వరగా తగ్గుతుంది. చెమట పొక్కులు వచ్చిన ప్రాంతంలో కలబంద గుజ్జును రాయాలి. దీనిలో యాస్ట్రింజెంట్ గుణాలు అధికం. చెమట పొక్కుల్నే కాదు.. కొన్నిరకాల ఇన్‌ఫెక్షన్లను ఆ గుణాలు దూరం చేస్తాయి. శరీరంలో వేడిని బయటకు పంపి చల్లదనాన్నిస్తుంది కలబంద. ఈ గుజ్జుకు పసుపు కలిపినా మరింత ప్రయోజనం ఉంటుంది.

ఈ సమస్యకు కోల్డ్ కంప్రెసర్ చికిత్స బాగా ఉపయోగపడుతుంది. నీటిని ట్రేలో నింపి డీప్‌ఫ్రిజ్‌లో ఉంచాలి. తరవాత తయారైన ఐసుముక్కల్ని మెత్తని వస్త్రంలోకి తీసుకుని.. చెమట పొక్కుల మీద నెమ్మదిగా నొక్కినట్లు చేయాలి. మూడు నాలుగు గంటలకోసారి ఇలా చేయడం వల్ల పొక్కులు త్వరగా తగ్గిపోతాయి. వాటివల్ల వచ్చే నొప్పి, మంటా కూడా అదుపులో ఉంటాయి.కొన్నిసార్లు పొక్కుల వల్ల మంట కూడా ఉంటుంది. ఇలాంటప్పుడు వెనిగర్ చక్కటి పరిష్కారం అందిస్తుంది. వైట్ వెనిగర్‌లో టిష్యూ కాగితాన్ని ముంచి చెమట పొక్కుల మీద పరవాలి. కాగితం నుంచి వెనిగర్‌ను చర్మం గ్రహించాక తీసేయాలి. ఇలా చేయడం వల్ల ఆ సమస్యలు తగ్గడమే కాదు.. ఎంతో హాయిగానూ అనిపిస్తుంది.కొన్నిసార్లు చెమట పొక్కులు నొప్పిగా అనిపి స్తాయి. అలాంటప్పుడు లావెండర్ నూనెలో ముంచిన దూదితో ఆ ప్రాంతంలో మర్దన చేస్తున్నట్లు రాయాలి. కాసేపయ్యాక చల్లటి నీళ్లతో కడిగేస్తే ఉపశమనం కలుగుతుంది. నొప్పి ఉండదు. కొందరికి బ్లాక్ టీ తాగే అలవాటు ఉంటుంది. అలాంటి వారు ఈ టీని కాసేపు ఫ్రిజ్‌లో ఉంచి తీసి.. సమస్య ఉన్నచోట రాస్తే.. చెమట పొక్కుల బెడద తగ్గుతుంది. చర్మం మీద అందుకు సంబంధించిన ఇన్‌ఫెక్షన్లు ఉన్నా వెంటనే నశిస్తాయి.

# పాలు..బహు మేలు!



భూమ్మీద పుట్టిన దాదాపు ప్రతి జీవరాశికి.. పాలే ప్రధాన.. ప్రథమ ఆహారం!మనిషి మాత్రమే.. అమ్మ పాలతో శరీర పటుత్వాన్ని సంపాదించి.. ఆ తర్వాత ఇతర జీవరాశుల పాల మీద ఆధారపడుతాడు..సంపూర్ణ పౌష్టికాహారంగా పేర్కొనే పాలను.. మనిషి విస్మరిస్తున్నాడని గణాంకాలు చెబుతున్నాయి.. అందుకే మళ్లీ పాల విశిష్ఠతను గుర్తు చేయడానికి.. ఎన్నో సంస్థలు పూనుకుంటున్నాయి.. జూన్ 1న ప్రపంచ పాల దినోత్సవంగా జరుపుతున్నాయి.. అందుకే ఏ పాలల్లో ఎంత ఆవశ్యకత ఉందో..ఏ పాలు మంచివో తెలిపే కథనం ఈ జంటకమ్మ. పాలు.. పాల ఉత్పత్తుల ద్వారా ఎంతో న్యూట్రీషనల్ వాల్యూస్‌ని మనం పొందుతున్నాం. అంతేకాదు.. పాల ఉత్పత్తి అనేది మిలియన్ డాలర్ల ఇండస్ట్రీగా కూడా చెప్పుకోవచ్చు. ఇంకా చెప్పాలంటే.. భారతదేశం పాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉంది. ఒక్కో రోజుకు ఒక్కో ప్రత్యేకత ఉండాలనుకుంటున్నారు జనాలు. కనీసం ఆ రోజునైనా ఆ రోజు విశిష్టత ఉందని వాటి మీద గౌరవం పెంచుకుంటున్నారు. అందుకే ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ 2001లో ప్రపంచ పాల దినోత్సవాన్ని ప్రారంభించింది. గ్లోబల్ ఫుడ్‌గా పాలను చెప్పొచ్చు.. కాబట్టే దానికంటూ ఓ ప్రత్యేకమైన రోజు ఉండాలని జూన్ 1న ఈ రోజును ప్రపంచ వ్యాప్తంగా జరిపేలా చూస్తున్నాయి చాలా సంస్థలు. 2016 నుంచి ఎక్కువ సంఖ్యలో సెలెబ్రేషన్స్ జరుగుతున్నాయి. ఆ సంవత్సరం 40 దేశాలు ఈ సెలబ్రేషన్స్‌ని జరిపితే, 2017లో 80 దేశాలు, 2018లో 72 దేశాలు పాల దినోత్సవాన్ని ఘనంగా జరిపాయి. ఆ సమయంలో ఎన్నో ఈవెంట్స్‌తో పాటు పాల వల్ల జరిగే మంచి, చెడుల గురించి చర్చించారు. ఇక సోషల్ మీడియాలో రేజ్ ఏ గ్లాస్ హ్యాష్ ట్యాగ్‌తో దీనికి సంబంధించిన క్యాంపెయిన్ కూడా చేస్తున్నారు. యవ్వనానికి వచ్చేసరికి ఎముకల ధృఢత్వం వచ్చేస్తుంది. అప్పుడు పాల అవసరం లేదనుకుంటారు. కానీ క్యాల్షియం, విటమిన్ డీ, ఇతర మినరల్స్ అవసరం ఎంతైనా ఉంటుంది. ఇవి ఎముకల పటుత్వాన్ని పెంచుతాయి కాబట్టి పాలు తాగాలి. మీ ఎముకలలో, పళ్లలో 99శాతం శరీర కాల్షియం ఉంటుంది. ఈ కాల్షియం ఎముకలకు సాంద్రత, బలాన్ని ఇస్తుంది. సుమారు పావు లీటరు పాలల్లో 300మి.గ్రా. కాల్షియం దాగి ఉంటుంది. ఆడవాళ్లకు రోజుకు సుమారు వెయ్యి మి.గ్రా. కాల్షియం అవసరం. కాకపోతే వయసును బట్టి కూడా ఇది మారుతుంది. 19 నుంచి 50 సంవత్సరాలున్న వారికి 1200 మి.గ్రా అవసరమవుతుంది. అదే మగవాళ్లకు ఇదే వయసు ఉన్నవాళ్లకు వెయ్యి మి.గ్రా. కాల్షియం అవసరం. అంటే.. కనీసం అందరూ మూడు నుంచి నాలుగు గ్లాసుల పాలు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. ఆవు పాలు, గేదె పాలు చూడడానికి రెండూ ఒకేలా ఉంటాయి. కాకపోతే ఆవు పాలు చాలా లైట్‌గా ఉంటాయి. గేదె పాలు చాలా స్ట్రాంగ్‌గా ఉంటాయి. ఆవు పాలల్లో ఫ్యాట్ తక్కువ ఉంటే, గేదె పాలల్లో ఎక్కువ ఉంటుంది. ఆవు పాలు త్వరగా జీర్ణమవుతాయి. అందుకే వాటిని పిల్లలకు పట్టిస్తుంటారు. ఈ పాలల్లో 90 శాతం నీరే ఉంటుంది కాబట్టి దీంతో లభించే క్యాలరీలు కూడా తక్కువ ఉంటాయి. ఆవు పాలలో కాల్షియం, పాస్ఫరస్, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలూ తక్కువే. ఇక గేదె పాల విషయానికొస్తే.. దీంట్లో ప్రోటీన్లు ఎక్కువ. ఇతర మినరల్స్ కూడా అధికంగా ఉంటాయి కాబట్టి అధిక బరువు ఉన్న వారు గేదె పాల జోలికి వెళ్లొద్దు. వాళ్లు ఆవు పాలను తాగడం బెటర్. సన్నగా ఉన్నవారు గేదె పాలు తాగవచ్చు. వ్యాయామం చేసే వాళ్లు కూడా గేదె పాలు తాగడం మంచిది. చిన్న పిల్లలు పాలు తాగితే మంచిదంటారు. నిజంగా కూడా మంచిదే. మరి పెద్ద పిల్లలు, పెద్ద వాళ్లు, ఆడవాళ్లను కూడా గ్లాసులకు గ్లాసు పాలు తాగుమని సలహాలు ఇచ్చేస్తుంటారు. కానీ మగవాళ్లను పాలు తాగమని పెద్దగా అడగరు. ఎందుకంటే ఇప్పుడు చెప్పే విషయం ముందుగానే అందరికీ తెలిసిపోయినట్టుంది. మగవాళ్లు ఎక్కువగా పాలు తీసుకుంటే ప్రొస్టేట్ క్యాన్సర్‌తో బాధపడాల్సిందేనని హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ వాళ్లు ప్రకటించేశారు. మామూలుగా కంటే కూడా 32 శాతం ఈ పాల వల్ల ప్రొస్టేట్ క్యాన్సర్ సంభవించే ప్రమాదం ఉందని చెబుతున్నారు డాక్టర్లు. ఒకవేళ అంతగా కాల్షియం అవసరం ఉంటే.. ఎంత మోతాదుకు మించకూడదో మీ ప్రత్యేక డాక్టర్ల సలహా తీసుకొని మరీ పాలు తాగాలంటున్నారు. కాబట్టి పాలు తాగే ముందు జర భద్రం. కొంతమందికి పాలు తాగితే ఎలర్జీ వస్తుంది. అలాంటి వాళ్లు కూడా పాలకు బదులు.. విటమిన్ డి లభించే ఇతర పదార్థాలను తీసుకోవడం మంచిది. గార్దభం పాలను చిన్నప్పుడు పోస్తుంటారు ఇప్పటికీ చాలా చోట్ల. దీనివల్ల ఎన్నో జబ్బులు నయమవుతాయని నమ్ముతారు. గాడిద పాల విశిష్టత గురించి మన కంటే చైనా వాడికి ఎక్కువ తెలుసు. గాడిదల కోసం పాకిస్తాన్ దగ్గర చేజాజిన రోజులు కూడా ఉన్నాయంటే అతిశయోక్తి కాదేమో! ఆస్తమా, దగ్గు, ఆయాసంలాంటి రోగాలకు ఈ పాలు మంచి ఔషధంలా పనిచేస్తాయి. తల్లిపాలు పడని పసికూనలకి కూడా ఈ పాలు బాగా పట్టించొచ్చని అంటుంటారు. సైంటిఫిక్‌గా కూడా ఈ పాలు ఎంతో మేలు అంటున్నారు. గాడిద పాలు చిక్కగా ఉన్నా.. ఇందులో 85శాతం నీళ్లు, ఐదున్నర శాతం కొవ్వులు ఉంటాయి. ఐరోపాల్లాంటి దేశాల్లో ఈ గాడిదను మన గంగిగోవులా పూజిస్తారు. మనదేశంలో గాడిద పాలకు గిరాకీ ఎక్కువ. అందుకే చిన్న జండూబామ్ సీసా పాలను 50 రూపాలయకు కొనుగోలు చేస్తున్నారంటే దీని డిమాండు అర్థం చేసుకోవచ్చు. మేక పాలల్లో ఎన్నో ఔషధ గుణాలున్నాయనేది మరచిపోవద్దు. ఈ రెండు పాల కన్నా మేక పాలు మరింత ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని వైద్యులు కూడా నిర్ధారించారు. ఈ పాలు త్వరగా జీర్ణమవుతాయి. దీంట్లో కొవ్వు శాతం కూడా చాలా తక్కువ ఉంటుంది. ఆవు పాల కంటే కూడా ఇందులో కాసిన్ అనే మిల్క్ ప్రోటీన్ తక్కువ ఉంటుంది. అందువల్ల ఈ పాలతో ఎలర్జీలు వచ్చే ప్రమాదం అయితే ఉండదు. మేక పాలల్లో విటమిన్ ఎ, విటమిన్ బి2, రిబోఫ్లెవిన్ పుష్కలంగా ఉంటాయి.

## అరకు అందాల వెనుక.. చేదు నిజాలు!

ఒక ప్రాంతం మీదనో, ఒక అంశం మీదనో మన అభిప్రాయాలు ఎల్లప్పుడూ ఒకేలా ఉండవు. ఆ అంశానికి సంబంధించిన భిన్న కోణాలు పరిచయం అయినప్పుడు మన అవగాహనలో కూడా మార్పొస్తుంది. మన చూసే ప్రకృతి అందాలు కూడా అంతే! ఒక కోణంలో చూస్తే- అందా ఆహ్లాదంగానే కనిపిస్తుంది. మరి ఆ అందం, ఆహ్లాదం అక్కడ నివసించే ప్రజల జీవితాల్లో ఉందా? అన్న కోణంలో చూస్తే- మరొక అభిప్రాయం కలుగుతుంది. మన రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతం గురించి, అక్కడి జనం జీవితాల గురించి ఓ ఔత్సాహిక పర్యాటకుడి దృష్టి కోణం మరొక పార్శ్వం ఈ కథనం... అరకు దగ్గరలోని గిరిజన గ్రామంలో ఉన్న మిత్రుడిని కలిసి, చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లేందుకు టూర్ ప్లాన్ చేసుకుందామనుకున్నా. అందులో భాగంగానే అరకు బస్సు దిగి, నేను వెళ్లాల్సిన గ్రామం కోసం ఇంకో బస్సు ఎక్కాను. కానీ, దిగాల్సిన చోట కాకుండా వేరేచోట దిగిపోయాను. అక్కడ నెట్వర్క్ లేకపోవడంతో నా మిత్రుడినే కాదు, ఎవ్వరినీ కాంటాక్ట్ చెయ్యలేకపోయాను. వేరే బస్సు కోసం దిగినచోట గంటన్నర ఎదురు చూశాను. గంటన్నర కాస్త నాలుగు గంటలు అయ్యింది. ఏ బస్సూ రాలేదు. అదే సమయంలో ఓ పెద్దాయన దగ్గరగా వచ్చి, 'ఏం బాబూ చాలా సేవటి నుంచి చూస్తున్నాను, ఇక్కడే ఉన్నావు?' అని అడిగాడు. జరిగిన విషయం చెప్పాను. 'ఈ రోజుకి ఇక బస్సు రాదు, నువ్వు దిగిందే ఆఖరి బస్సు. ఇప్పుడు ఎక్కడికీ వెళ్ళలేవులేగాని, ఈ రాత్రికి మా ఊరు రా..!' అన్నాడు. చేసేది లేక, సరే అని చెప్పి ఆయన వెనకే నడిచాను. కాలిబాటలో మూడు కిలోమీటర్లు వెళుంటాం. ఇంకా ఊరు రాలేదు. రోడ్డు కూడా కనబడలేదు. మొత్తం రాళ్ళ బాటే! 'ఇంకా ఎంత దూరం?' అని అడిగాను. ఇంకో ఆరు కిలోమీటర్లు వెళితే ఊరు వస్తుందని చెప్పాడు. ఆ మాట విని నాకు ఎక్కడ లేని నీరసం వచ్చేసింది. సిటీలో మోటార్ సైకిల్ పైన తిరిగే నాకు ఒకేసారి ఇంతదూరం నడవడం అంటే ప్రాణం పోయినంత పనే మరి. ఇంకో మార్గం లేదు. నడుస్తూనే పెద్దాయనతో మాటలు కలిపాను. 'ఊరు వెళ్ళడానికి ఇంకో మార్గం కానీ, ఆటోగానీ లేవా?' అని అడిగాను. అందుకు ఆయన నవ్వుకుంటూ 'కొన్ని సంవత్సరాల క్రితం వరకు ఈ గ్రామాలు జాతీయ జనాభా లెక్కల్లో కూడా లేవు. ఇక రోడ్లు, బస్సులు ఎలా ఉంటాయి?' అన్నాడు. 'ఎవరికైనా అనారోగ్యం వచ్చినా, పాములు వంటి విషపు జీవులు కుట్టినా ఏం చేస్తారు?' అని అడిగాను. 'ఆస్పత్రికి చేరుకోవాలంటే కనీసం పది కిలోమీటర్ల నడిచి, కిందికివెళితే, అక్కడ ఏదైనా వాహనం దొరుకుతుంది.

# గాఢనిద్రకు ఘనాహారం



పిల్లలు అసలు నిద్రేపోవడం లేదనీ, తెల్లవార్లూ అదేపనిగా ఏడుస్తున్నారని చాలా మంది తలిదండ్రులు చెబుతుంటారు. అయినా, కారణం చెప్పి ఏడ్చే పెద్ద పిల్లలు వేరు. కానీ ఏ కారణం చెప్పకుండా ఎడతెరిపి లేకుండా ఏడ్చే పసిపిల్లలు నిజంగా చిరాకు పెట్టేస్తారు. కారణం తెలిస్తే ఏదో ఒకటి చేయవచ్చు, ఆ కారణమే తెలియకపోతే ఎవరైనా ఏం చేయగలరు? అయితే, బ్రిటన్ పరిశోధకులు ఈ సమస్యను అధిగమించడానికి అవసరమైన చిట్కా ఒకటి చెబుతున్నారు. పసిపిల్లల మీద జరిపిన ఒక అధ్యయనంలో ఏ పిల్లలకైతే, మూడు మాసాల వయసు నుంచే తల్లిపాలతో పాటు ఘనాహారం కూడా ఇస్తున్నారో, ఆ పిల్లలు హాయిగా నిద్రిస్తున్నారనీ. 6 మాసాల వయసు వచ్చేదాకా ఏ పిల్లలు కేవలం తల్లిపాల మీదే ఆధారపడుతున్నారో, వారు, తరుచూ మేలుకుంటూ ఏడుపు లంఘిస్తున్నారనీ వెల్లడయ్యింది. బ్రిటన్‌లో ప్రచురితమయ్యే .జర్నల్ 'జామా పీడియాట్రిక్స్' ఇటీవలి సంచికలో ఈ వివరాలు ప్రచురితమయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా పిల్లలకు 6 మాసాల దాకా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచిస్తోంది, అయితే, చాలా మంది తల్లులు తమ పిల్లలకు 5 మాసాల కన్నా ముందే ఘనాహారం పెడుతున్నారు. ఇలా చేయడం వల్ల రాత్రివేళ తరుచూ మేల్కోవడం బాగా తగ్గి, హాయిగా నిద్రపోతున్నారని చెబుతున్నారు. ఇంతకీ ఘనాహారం ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటీ అంటే, కేవలం తల్లిపాలకే పరిమితమైన పిల్లలకు వాళ్ల శరీరానికి అవసరమైన పోషకాలన్నీ వాటి ద్వారా లభించడం లేదనీ, ఆ కారణంగా వచ్చే అశక్తత, అసహనం వాళ్లు పూర్తి స్థాయి నిద్ర రాకపోవడానికి కారణమవుతున్నాయని వారు అందులో పేర్కొంటున్నారు. పైగా ఘనాహారం వల్ల కడుపు నిండుగా ఉండడం వల్ల వాళ్లకు కంటి నిండా నిద్ర పడుతోందని కూడా వాళ్లు చెబుతున్నారు. అందువల్ల తల్లిపాలతో పాటు పిల్లలకు కాసింత ఘనాహారం కూడా పెడితే సరి!

# అందరూ మహిళలే..

అమెరికా అంతరిక్ష పరిశోధనలకు కేంద్రం నాసా. చరిత్రలో ఎన్నడూ లేని అద్భుతాలను ఆవిష్కరిస్తున్నది. ప్రయోగాల్లోనే కాదు మహిళలకు అవకాశాల్లో, లింగసమానత్వంలో అద్భుతాలకు నాంది పలుకుతున్నది. నాసా ప్రత్యేక మిషన్ ద్వారా మహిళలు అంతరిక్షంలో, నాసా ప్రయోగ కేంద్రంలో తమదైన ముద్ర వేస్తున్నారు. రోదసిలోకి ఒంటరిగా వెళ్లడం, స్పేస్‌వాక్ చేయడం, అక్కడ ప్రయోగాలు చేయడం ఇదంతా ఒంటరిగానే జరుగుతుంది. అయితే ఇంతకు ముందు మహిళలు స్పేస్ వాక్ చేశారు కానీ పురుష వ్యోమగాముల బృందంలో ఉన్నారు. కానీ ఇటీవలే ప్రత్యేక శిక్షణ తర్వాత కేవలం మహిళా బృందాన్నే అంతరిక్షంలోకి పంపింది. వాటి పర్యవేక్షణ కూడా మహిళలకే అప్పగించింది. అట్లాగే నాసాలోని నాలుగు కీలక విభాగాల్లో మూడింటికి మహిళలనే బాస్‌లుగా నియమించింది. వారిలో నికోలా ఫాక్స్-హెలియోఫిజిక్స్ విభాగ డైరెక్టర్‌గా, సాండ్రా కౌఫ్మెన్-నాసా ఎర్త్ సైన్స్ విభాగ డైరెక్టర్‌గా, లోరీ గ్లేజ్-ప్లానెటరీ సైన్స్ డివిజన్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. నికోలా ఫాక్స్ ఇంగ్లాండ్‌లోని హట్చిన్ అనే చిన్న పట్టణంలో జన్మించారు. లండన్‌లోని ఇంపీరియల్ కాలేజీలో బీఎస్ ఫిజిక్స్‌లో గ్రాడ్యుయేషన్ చేశారు. సర్రెయ్ యూనివర్సిటీ టెలిమాటిక్స్ అండ్ శాటిలైట్ టెక్నాలజీలో ఎంఎస్ చేశారు. మళ్లీ ఎంపీరియల్ కాలేజీలో నుంచి స్పేస్ అండ్ అట్మాస్ఫియర్ ఫిజిక్స్‌లో పీహెచ్‌డీ చేశారు. తర్వాత నాసాలో స్పేస్ ?ఫ్లైట్ సెంటర్‌లో విధులు నిర్వహించారు. అక్కడ ఈమె పనితీరుకు ఎన్నో అవార్డులు వచ్చాయి. అక్కడ సుదీర్ఘ అనుభవం, అనేక ప్రయోగ విజయాల తర్వాత ఆ విభాగానికి డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 2018 చివరి మాసం నుంచి ఆమె ఈ విధుల్లో ఉంది. అప్పటి నుంచి విజయవంతంగా ఈ విభాగాన్ని పర్యవేక్షిస్తున్నది. సాండ్రా కోస్టారికా దేశస్తురాలు. 25 ఏండ్ల క్రితం నాసాలో శాస్త్రవేత్తగా చేరారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ అండ్ ఫిజిక్స్‌లో స్పెషలిస్టు. నాసాలో వివిధ ప్రాజెక్టలను ఈమె పర్యవేక్షించారు. కోస్టారికా దేశం నుంచి నాసాలో ఉన్న మొదటి మహిళ సాండ్రా. నాసా నిర్వహించే మార్స్ ప్రాజెక్టుల్లో కీలకంగా పని చేశారు. ఇంతకు ముందు ప్రాజెక్ట్ మిషన్ ఆఫ్ అట్మోస్ఫెరిక్ అండ్ ఎవొల్యూషన్ ఆఫ్ మార్స్‌కు డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేశారు. ఈ విభాగంలో అనూహ్య పనితనానికి ఎక్స్‌పెన్సివ్ అచీవ్‌మెంట్ మెడల్‌ను నాసా అందించింది. కాగా ఇటీవలే నాసా ఎర్త్ సైన్స్ విభాగానికి డైరెక్టర్‌గా నియమితులయ్యారు సాండ్రా. ఇంత పెద్ద విశ్వంలో మనం భూమిని ఏవిధంగా పర్యవేక్షిస్తున్నాం.. దానితో పాటు మానవ మనుగడకు అనుకూలంగా ఉండే భూమి వంటి ప్రదేశాలు ఏమున్నాయో చూడాలి. భూమిపై ఏర్పడే తుపాన్లు, హరికేన్లు, కాలుష్యం, అగ్నిప్రమాదం, ప్రజల ఆరోగ్యాన్ని అర్థం చేసుకోవాలి అని సాండ్రా అంటారు. లోరీ గ్లేజ్ టెక్సాస్‌కు చెందిన మహిళ. టెక్సాస్ యూనివర్సిటీ నుంచి ఎంఎస్‌లో ఫిజిక్స్ చదివారు. అనంతరం జెట్ చోదకశక్తి ల్యాబొరేటరీలో పనిచేశారు. ప్రాజెమీ రీసెర్చ్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా విధులు నిర్వహించారు. తర్వాత నాసాలో చేరారు. 2011-2013 వర్కూ నాసా ప్లానేటరీ సైన్స్ డివిజన్ సబ్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. 2013-2017 వరకూ సబ్‌కమిటీ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహించారు. వివిధ ప్రాజెక్ట్‌ల్లో కీలకంగా పనిచేసిన తర్వాత ఇప్పుడు ప్లానెటరీ సైన్స్ డివిజన్‌కు డైరెక్టర్‌గా నియమితులయ్యారు. కేవలం ఈ ముగ్గురు మహిళలే కాదు.

# రంగు, రుచి, చిక్కదనం.. దీంతోపాటే వ్యాపారం..

# మన టీ పరిశ్రమ విజయ రహస్యం ఏమిటి!




ప్రపంచంలో అత్యధికంగా టీని ఉత్పత్తి చేసే దేశాల్లో మన దేశానిది రెండో స్థానం. కాకపోతే మనం ఉత్పత్తి చేసే టీలో దాదాపు 80 శాతం దేశీయ అవసరాలకే వినియోగిస్తాం. దాదాపు 20 శాతం మాత్రమే ఉత్పత్తి అవుతోంది. మన దేశంలో కాఫీతో పోలిస్తే.. టీ వినియోగం ఎక్కువ. దాదాపుగా ప్రతీ ఇంటిలోనూ ఛాయ్ ప్రియులు ఉంటారు. రోజూ టీ తాగనిదే చాలామంది ఉండలేరు. నిత్యజీవితంలో వీరికి ఇది ఓ భాగంగా ఉంటుంది. మన దేశంలో సగటున ఒక్కొక్కరు రోజుకు 3 కప్పుల టీని తీసుకుంటారని అధ్యయనాలు చెబుతున్నాయి. మన దేశ జనాభాలో దాదాపు 64 శాతం మంది టీ తాగుతున్నారని అంచనా. నిజానికి కాఫీతో పోలిస్తే టీ తాగేవారే మన దగ్గర ఎక్కువగా ఉంటారు. అందుకే ఇది సామాన్యుడి ఛాయ్ అని అంటారు. మన టీ మార్కెట్ ఎంత పెద్దది అంటే.. ఇంటి అవసరాలకు ఉపయోగించే తేయాకు ఉత్పత్తి ద్వారా జరిగే బిజినెస్ 17.55 బిలియన్ డాలర్లు. మార్కెట్ అవసరాల కోసం ఉపయోగించే తేయాకు ద్వారా జరిగే బిజినెస్ 4.84 బిలియన్ డాలర్లు. అంటే మొత్తంగా 22.39 బిలియన్ డాలర్ల బిజినెస్ జరుగుతోంది. అంటే మన దేశంలో టీ బిజినెస్ దాదాపు దాదాపు రూ.2 లక్షల కోట్లు. దేశంలో అంతర్గతంగా టీ పరిశ్రమ ఉపాధి కల్పనలో కీలకంగా వ్యవహరిస్తోంది. అదే సమయంలో విదేశీ మారకద్రవ్యాన్నీ ఆర్జిస్తోంది. దీనికి కొన్ని సవాళ్లు లేకపోలేదు. కాకపోతే వాటిని అధిగమించి ముందుకు వెళ్లడానికి ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా ఎగుమతులు తగ్గినప్పుడు ఈ ఇండస్ట్రీ ఆదాయం గణనీయంగా పడిపోతుంది. ప్రపంచం మొత్తం మీద టీ ఉత్పత్తిని ఎగుమతి చేసే దేశాలతో పోలిస్తే.. మన దేశం వాటా 11 శాతం. ఇందులో మన పొరుగునున్న శ్రీలంక, చైనా.. అలాగే కెన్యా తరువాత మనది నాలుగో స్థానం. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో తేయాకు సాగు అధికంగా ఉంటుంది. అసోం, పశ్చిమబెంగాల్.. ఈ రెండు ఫస్ట్ ప్లేసులో ఉంటాయని చెప్పొచ్చు. ఇంకా అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, తమిళనాడు, నాగాలాండ్, కర్ణాటక, మిజోరం, ఉత్తరాఖండ్, మేఘాలయ.. ఇలా ఈ రాష్ట్రాల్లో టీ ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో చూస్తే.. మన దేశంలో మొత్తం ఉత్పత్తి అయిన తేయాకు.. దాదాపు 135 కోట్ల కేజీలు ఉంటుంది. ఇందులో ఎలాగూ దాదాపు 20 శాతం విదేశాలకు ఎగుమతి అయిపోతుంది. దీనికి ఉదాహరణగా చెప్పాలంటే.. 2021-2022 ఆర్థిక సంవత్సరంలో 20 కోట్ల కేజీల టీ ఉత్పత్తిని మన దేశం ఎక్స్ పోర్ట్ చేసింది. ప్రపంచంలో టీని ఎక్కువగా ఉత్పత్తి చేసే దేశాలపరంగా చూస్తే.. మన దేశం వాటా 23 శాతం. అందుకే ప్రపంచంలో అధికంగా తేయాకును ఉత్పత్తి చేసే దేశాలలో చైనా నెక్స్ ప్లేస్ లో.. మనమే ఉంటాం. మన దేశంలో తొలుత తేయాకును పండించింది ఈస్టిండియా కంపెనీయే. అసోంలో దీని ఉత్పత్తిని ప్రారంభించింది. ఆ తరువాత దేశంలో వివిధ ప్రాంతాలకు అది విస్తరించింది. వాతావరణం అనుకూలించడంతో కొన్ని రాష్ట్రాలు దీనిని ఎక్కువగా పండిస్తాయి. 174 సంవత్సరాల వెనక్కు వెళితే.. ప్రపంచంలో తేయాకు ఎక్కువగా ఉత్పత్తి చేసే దేశాల లిస్టును తిరగేస్తే.. అందులో కచ్చితంగా మనముంటాం. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ పరిశ్రమను అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం కొన్ని ప్రయత్నాలు చేసింది. అందులో భాగంగా 1953లో ఓ చట్టాన్ని తీసుకువచ్చింది. దాని ద్వారా మన టీ బోర్డును ఏర్పాటు చేశారు. మన దేశంలో తేయాకు సాగును పెంచడంతో పాటు దీని బిజినెస్ ను కూడా పెంచాలి. ఈ బోర్డు ముఖ్య ఉద్దేశం ఇదే. ఈ బోర్డు.. కేంద్రంలో వాణిజ్య, పరిశ్రమల శాఖ కంట్రోల్ లో ఉంటుంది. ఈ టీబోర్డు తన పనిని 1954 నుంచి ప్రారంభించింది. ఈ బోర్డు ఆఫీస్ కోల్ కతా లో ఉంటుంది. దేశవ్యాప్తంగా దీనికి 17 కార్యాలయాలు ఉన్నాయి. అయితే టీ లో క్వాలిటీని పెంచడం కోసం 2021లో స్పెషల్ స్కీమ్ ను కూడా కేంద్ర ప్రభుత్వం లాంఛ్ చేసింది. దీని ద్వారా టీ పరిశ్రమలను ఏర్పాటు చేయడాన్ని ప్రోత్సహించి కొన్ని రాయితీలిస్తుంది. దీంతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయి. కొత్త పారిశ్రామికవేత్తలను తయారుచేయడానికి అవకాశం ఉంటుంది. ఇది దేశ ఆర్థికవ్యవస్థకు ఊతమిస్తుంది. 2021 చివరిలో టీ పరిశ్రమ ఆశ్చర్యపోయే ఘటన చోటుచేసుకుంది. చెప్పాలంటే.. ఈ ఇండస్ట్రీ చరిత్రే సృష్టించింది. మామూలుగా అయితే కేజీ టీపొడి ఎంత ఉంటుంది? మార్కెట్ లో ఉన్న కంపెనీ, క్వాలిటీని బట్టి రూ.1000 రూపాయిల లోపు ఉంటుంది. కానీ అసోంలోని ఓ గోల్డ్ టీపొడి గురించి తెలిస్తే మాత్రం షాకవుతారు. అది కేజీ రూ.99,999 పలకడంతో అంతా ఒక్కసారిగా షాకయ్యారు. మనోహారి గోల్డ్ గా ఈ టీ పొడి ఫేమస్. అప్పట్లో నాలుగైదేళ్లపాటు రికార్డు స్థాయిలోనే దీని రేటు ఉండేది. అక్కడ సంవత్సరానికి సుమారు 5 లక్షల కేజీల టీపొడిని ఉత్పత్తి చేస్తారు. కానీ ఈ 5 లక్షలలో కేవలం 5 కేజీలు మాత్రమే గోల్డ్ తేయాకు ఉంటుంది. దీని స్పెషల్ ఏంటంటే.. మొక్కల నుంచి తేయాకును తెల్లవారుజామున మాత్రమే తీయాలి. ఇలాంటి క్వాలిటీ తేయాకు రకాలు మన దేశంలో ఉన్నాయి. కానీ వాటికి సరైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తే.. బ్రాండింగ్ వస్తుంది. అప్పుడు బిజినెస్ పెరుగుతుంది. దీంతో అలాంటి దానిని ఉత్పత్తి చేయడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. భారత్ 25కు పైగా దేశాలకు టీని ఎగుమతి చేస్తోంది. అందులో ప్రధాన దేశాలను చూస్తే.. రష్యా, ఇరాన్, యూఏఈ, యూకే, జర్మనీ, చైనా ఉన్నాయి. ఇవి కాకుండా ఈ లిస్టులో పోలాండ్, కెనడా, సౌదీ అరేబియా, ఈజిప్ట్, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, సింగపూర్, శ్రీలంక, కెన్యా, జపాన్, ఆస్ట్రేలియా కూడా ఉన్నాయి. మన దేశంలో టీ అంటే.. పాలు, పంచదార, టీపొడి మిశ్రమంతో తయారుచేసేదే. కానీ కొంతమంది గ్రీన్ టీ, బ్లాక్ టీ.. ఇలా రకరకాల ఛాయ్ ని టేస్ట్ చేస్తారు. మన దేశం నుంచి ఎక్కువగా ఉత్పత్తయ్యే టీ పొడి రకాలను చూస్తే.. మసాలా, గ్రీన్, బ్లాక్, లెమన్, రెగ్యులర్, హెర్బల్ రకాల టీపొడులు ఎక్కువగా ఎక్స్ పోర్ట్ అవుతాయి. ఒకవేళ మన పొరుగు దేశాలైన చైనా, శ్రీలంక నుంచి ఎగుమతులు తగ్గితే.. ఆ మేరకు మన ఎక్స్ పోర్ట్స్ పెరుగుతాయి. అయితే ఆ దేశాల ఎగుమతులు పెరిగితే.. మనపై ఆ ఎఫెక్ట్ తప్పదు. ఈ పరిస్థితి నిజంగా మారాల్సిందే. అయితే క్వాలిటీ ఉన్న తేయాకును ఎక్కువగా పండించే దేశం శ్రీలంక అని చెప్పాలి. అందుకే దానికి ప్రపంచంలో చాలా దేశాల్లో గిరాకీ ఉంటుంది. దీనివల్లే ఆ రకాన్ని వారు ఎక్కువగా సాగు చేస్తారు. మరి మన దగ్గర అలాంటి టీపొడి లేదా అంటే.. ఉంది. కానీ చాలా తక్కువగా.. అంటే మన తేయాకు ఉత్పత్తి చేసినదానిలో దీని వాటా కేవలం 9.56 శాతం మాత్రమే. అంటే మన దేశం కూడా ఇలా ప్రపంచంలో ఎక్కువగా డిమాండ్ ఉన్న రకాల సాగుకు ప్రయత్నించాలి. అప్పుడే మన ఎగుమతులు కూడా పెరుగుతాయి. మంచి బిజినెస్ జరుగుతుంది. అది దేశీయంగా కోట్ల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందించే ఛాన్సుంది. ఇక దేశంలో టీ ఉత్పత్తిలో 17 శాతాన్ని సాగు చేస్తున్న దక్షిణాది రాష్ట్రాలు 3 ఉన్నాయి. అవి.. తమిళనాడు, కేరళ, కర్ణాటక. దేశంలో తేయాకు పరిశ్రమ సుమారు 35 లక్షల మందికి ఉపాధిని కల్పిస్తోంది. నిజానికి ఇంతకంటే ఎక్కువమందికే ఈ ఇండస్ట్రీ ఉద్యోగాలను కల్పించే అవకాశముంది. కానీ ప్రకృతిలో వస్తున్న మార్పులు, వర్షాలు, వాతావరణంలో మార్పులు.. తేయాకు సాగుపై ప్రభావం చూపిస్తున్నాయి. దిగుబడి తగ్గిపోయేలా చేస్తున్నాయి. 2022 నాటికి దేశవ్యాప్తంగా తేయాకును సాగు చేస్తున్న విస్తీర్ణం 6.19 లక్షల హెక్టార్లు. ప్రస్తుతం అయితే.. మన దేశంలో 6.40 లక్షల హెక్టార్లలో తేయాకును మనవాళ్లు సాగు చేస్తున్నారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే.. ఈశాన్య రాష్ట్రాలవారికి ఈ సాగే జీవనాధారం అని చెప్పాలి. పైగా అక్కడి టీ ఎస్టేట్స్ లో పనిచేసేవారిలో మహిళల వాటా 50 శాతానికి పైగానే ఉంటుంది. నిజానికి మహిళల వాటా ఈ స్థాయిలో ఉండడం స్వాగతించదగ్గ విషయమే అయినా.. వారి సంక్షేమం కోసం చేసిన చట్టాలు సరిగా అమలు కాకపోవడం నిజంగా ఆవేదన చెందాల్సిన విషయం. వాళ్ల జీవనం దారుణంగా ఉందని.. సాక్షాత్తూ పార్లమెంటరీ స్థాయీ సంఘమే చెప్పిందంటే.. అక్కడున్నవారి పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. మన దేశంలో తేయాకు సాగులో చిన్న రైతుల పాత్రను తీసేయలేం. మొత్తం ఉత్పత్తిలో 52 శాతం వాటాతో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. కానీ పెట్టుబడితోపాటు, కార్మికుల కొరత వీరిని వేధిస్తోంది. దీనికి తోడు భారీగా మార్కెటింగ్ చేసుకునే అవకాశం వీరికి తక్కువ. అందుకే ఈ సదుపాయాన్ని కల్పించాల్సిన అవసరముంది. దేశీయంగా పోటీలో నిలవడంతోపాటు అంతర్జాతీయంగానూ పోటీ పడాలి. అంటే ప్రపంచస్థాయిలో ఎలాంటి రకాలకు డిమాండ్ ఉందో వాటిని ఇక్కడ ఉత్పత్తి చేయగలగాలి. దీంతోపాటు ఫ్లేవర్లను పెంచాలి. వినియోగదారుల అభిరుచులు దేశాన్ని బట్టి మారిపోతాయి. వారి టేస్ట్ కు తగ్గట్టుగా ఉత్పత్తులను అందించగలిగితే.. ఎక్స్ పోర్ట్స్ పెరుగుతాయి. దీనివల్ల టీ ఇండస్ట్రీ లాభపడుతుంది. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికీ తోడ్పడుతుంది. అంతిమంగా.. తేయాకును సాగు చేసే రైతులు లాభపడతారు. అది వారితోపాటు దేశానికి మంచిదే. మన టీ బోర్డు.. అంతర్జాతీయ ఎగ్జిబిషన్స్ లో మన స్టాల్స్ ను ఏర్పాటు చేయడంతో పాటు కొనుగోలుదారులు, వినియోగదారులతో కలిసి స్పెషల్ మీటింగ్స్ పెట్టడం, ట్రేడ్ డెలిగేషన్స్ కు చొరవ తీసుకోవడం చేయాలి. మార్కెట్ సర్వేలు చేయడం, వాటిని విశ్లేషించడం, వినియోగదారుల అభిరుచి ఎలా మారుతుందో పసిగట్టడంతోపాటు దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలి. అలాగే దీనికి సంబంధించిన సమాచారాన్ని తేయాకు ఉత్పత్తిదారులకు, దిగుమతిదారులకు అందివ్వాలి. ప్రస్తుతం ఇవన్నీ చేస్తున్నా.. ఈ విషయంలో ఇంకాస్త శ్రద్ధ పెడితే కచ్చితంగా టీ పరిశ్రమ ఇంకా మంచి బిజినెస్ చేస్తుందని చెప్పవచ్చు.

# ఐటీ రిటర్న్స్ ఫైల్ చేసినా రీ ఫండ్ రాలేదా..? అసలు కారణం ఏంటంటే..?



ప్రస్తుతం భారతదేశంలో ఆదాయపు పన్ను దాఖలు హడావుడి నెలకొంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు పన్ను దాఖలుకు జూలై 31తో గడువు ముగుస్తుంది. అయితే పన్ను చెల్లింపుదారుడు వారు చెల్లించాల్సిన దానికంటే ఎక్కువ పన్నులు చెల్లించినప్పుడు ఆదాయపు పన్ను శాఖ తిరిగి ఇచ్చే డబ్బును ఐటీ రీఫండ్‌గా పేర్కొంటారు. ఇది అడ్వాన్స్ ట్యాక్స్, మూలాధారం వద్ద మినహాయించిన పన్ను (టీడీఎస్), మూలం వద్ద వసూలు చేసిన పన్ను (టీసీఎస్) లేదా స్వీయ-అంచనా పన్ను వంటి వివిధ మార్గాల ద్వారా మనం చెల్లించిన పన్నుకు లోబడి ఉంటుంది. అయితే ఇటీవల చాలా మంది ఐటీ రిటర్న్ వాపసు విషయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనలు కారణం తెలియక చాలా రోజులు నుంచి ఇబ్బందిపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదాయపు పన్ను వాపసుకు సంబంధించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

ఆదాయపు పన్ను వాపసు

మీరు మీ ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసి, వాపసు కోసం ఎదురుచూస్తుంటే ప్రక్రియను అర్థం చేసుకోవడం ముఖ్యం. ఆదాయపు పన్ను శాఖ మీ పన్ను బాధ్యతను అంచనా వేసినప్పుడు, పన్ను గణనను ఖరారు చేసే ముందు మీకు వర్తించే అన్ని తగ్గింపులు, మినహాయింపులను జాగ్రత్తగా పరిశీలిస్తారు. ఇది మీరు చెల్లించాల్సిన వాటిని మాత్రమే చెల్లించాలని నిర్ధారిస్తుంది.

ఆదాయపు వాపసు జారీ ఇలా

ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సర్వీస్ ద్వారా ముందుగా ధ్రువీకరించిన బ్యాంకు ఖాతాలకు మాత్రమే రీఫండ్లు జారీ చేస్తారు. ఇలా జరగాలంటే మీ బ్యాంక్ ఖాతాలోని పేరు తప్పనిసరిగా మీ పాన్‌లోని పేరుతో సరిపోలాలి. మీరు మీ రిటర్న్ ని ఈ-ధ్రువీకరించే వరకు పన్ను శాఖ వాపసులను ప్రాసెస్ చేయడం ప్రారంభించదు. పన్ను శాఖ వెబ్ సైట్ ప్రకారం రీఫండ్ మీ ఖాతాలో జమ కావడానికి సాధారణంగా నాలుగు నుంచి ఐదు వారాల సమయం పడుతుంది.

ఐటీఆర్ స్టేటస్ తనిఖీ చేయడం ఇలా

మీరు ఐదు వారాల లోపు మీ రీఫండ్‌ను అందుకోకపోతే మీరు మీ ఐటీఆర్‌లో ఏవైనా అవకతవకలు ఉన్నాయా? లేదో? తనిఖీ చేయాలి. మీ రిటర్న్‌కు సంబంధించి ఐటీ విభాగం నుంచి ఏవైనా ఈ-మెయిల్స్ కోసం వెతకాలి. ఎలక్ట్రానిక్ ఫైలింగ్ వెబ్‌సైట్‌లో పేర్కొన్న విధానాన్ని అనుసరించడం ద్వారా మీరు మీ వాపసు స్థితిని కూడా పర్యవేక్షించవచ్చు.

# సింగిల్ చార్జింగ్‌తో 460 కి.మీ.. బీఎండబ్ల్యూ సరికొత్త ఈవీ.. ధరెంతంటే?




న్యూఢిల్లీ, జులై 25 : జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ..పలు ఎలక్ట్రిక్ వాహనాలను దేశీయ మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకొచ్చింది. వీటిలో ఎలక్ట్రిక్ మినీ కంట్రీమ్యాన్ ధర రూ.54.9 లక్షలు. ఈ కారు బ్యాటరీపై ఎనిమిదేండ్లు లేదా 1.60 లక్షల కిలోమీటర్ల వ్యారెంటీ కల్పిస్తున్నది. ఎలక్ట్రిక్ మినీ కంట్రీమ్యాన్ కారు కేవలం 8.6 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు సింగిల్ చార్జింగ్‌తో 462 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. కేవలం 29 నిమిషాల్లో 80 శాతం వరకు బ్యాటరీ రీచార్జి కానున్నది. రెండు ఎయిర్‌బ్యాగ్‌లు, డైనమిక్ స్టేబిలిటీ కంట్రోల్, క్రాష్ సెన్సార్, యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్, కార్నరింగ్ బ్రేక్ కంట్రోల్, రియర్ వ్యూ కెమెరా, ట్యూబ్‌లెస్ టైర్లు వంటి ఫీచర్‌తో రూపొందించింది. ఐదో జనరేషన్‌గా విడుదలైన ఈ కారు ముందస్తు బుకింగ్‌లు ప్రారంభించింది. దేశవ్యాప్తంగా కంపెనీకి ఉన్న డీలర్ల వద్ద బుకింగ్ చేసుకున్నవారికి సెప్టెంబర్ నుంచి డెలివరీ చేయనున్నట్లు తెలిపింది. దీంతోపాటు రూ.44.9 లక్షల ధర కలిగిన మినీ కూపర్ ఎస్ మాడల్‌ను కూడా విడుదల చేసింది. దేశీయ మార్కెట్లోకి ప్రీమియం ఎలక్ట్రిక్ స్కూటర్ సీఈ 04ని అందుబాటులోకి తీసుకొచ్చింది బీఎండబ్ల్యూ. ఈ స్కూటర్ ధర రూ.14.90 లక్షలు. కేవలం 2.6 సెకండ్లలో 50 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ స్కూటర్ గంటకు 120 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్నది. దేశీయంగా తయారైన ఈ స్కూటర్ మెట్రోపాలిటన్ సిటీల్లో మాత్రమే విక్రయించనున్నది. బుకింగ్ చేసుకున్న వారికి సెప్టెంబర్ నుంచి డెలివరీ చేయనున్నది.

# ఇంట్రా-డే ట్రేడర్లకు నష్టాలే



న్యూఢిల్లీ, జులై 25 : ఈక్విటీ క్యాష్ సెగ్మెంట్‌లో ప్రతీ 10 మంది వ్యక్తిగత ఇంట్రా-డే ట్రేడర్లకు ఏడుగురు లేదా 71 శాతం నష్టాలకే పరిమితమవుతున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను మార్కెట్ రెగ్యులేటర్ సెబీ చేపట్టిన తాజా అధ్యయనం ఇదే చెప్తున్నది మరి. ఇక 2018-19తో పోల్చితే 2022-23లో ఈక్విటీ క్యాష్ సెగ్మెంట్‌లో ఇంట్రా-డే ట్రేడింగ్ చేసినవారు 300 శాతానికిపైగా పెరగడం గమనార్హం. అలాగే 30 ఏండ్ల కంటే తక్కువ వయసున్న వ్యక్తులు ఈ తరహా ట్రేడింగ్‌పై ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నట్టు కూడా బుధవారం సెబీ విడుదల చేసిన అధ్యయనం తేల్చింది. ఈక్విటీ క్యాష్ సెగ్మెంట్ ఇంట్రా-డే ట్రేడింగ్‌లో ఇండివిడ్యువల్స్ భాగస్వామ్యం, వారిద్వారా జరుగుతున్న లాభనష్టాలను తెలుసుకోవడానికే ఈ అధ్యయనాన్ని నిర్వహించినట్టు సెబీ తెలియజేసింది. 2018-19, 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాల్లోని తీరుతెన్నులను ఈ సందర్భంగా పరిశీలించింది. కరోనాకు ముందు, ఆ తర్వాత పరిస్థితిని కనిపెట్టేందుకే ఈ సంవత్సరాలను ప్రాతిపదికగా తీసుకున్నట్టు వివరించింది. కాగా, ఈక్విటీ క్యాష్ సెగ్మెంట్‌లో దాదాపు 86 శాతం ఇండివిడ్యువల్ క్లయింట్లున్న టాప్-10 స్టాక్ బ్రోకర్ల క్లయింట్ల ఆధారంగా ఈ అధ్యయనం జరిగింది. వీరిలో ప్రతీ ముగ్గురిలో ఒకరు ఇంట్రా-డే ట్రేడింగ్‌లో పాల్గొన్నట్టు తేలింది. ఈ క్రమంలోనే 2018-19తో చూస్తే 2022-23లో 30 ఏండ్ల దిగువన ఉన్నవారు 18 శాతం నుంచి 48 శాతానికి పెరిగినట్టు బయటపడింది. ఇదిలావుంటే ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్అండ్‌వో) విభాగంలో ట్రేడింగ్ చేస్తున్న మదుపరులూ గణనీయంగా పెరుగుతున్నట్టు సెబీ స్పష్టం చేసింది. 2018-19లో 7.1 లక్షలుగా ఉన్న వ్యక్తిగత ట్రేడర్లు.. 2020-21లో 45.24 లక్షలకు ఎగబాకినట్టు సెబీ అధ్యయనం వెల్లడించింది. దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగోరోజు నష్టపోయాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన సార్వత్రిక బడ్జెట్‌లో షార్ట్ టర్మ్ క్యాపిటల్ గెయిన్ ట్యాక్స్, సెక్యూరిటీస్ లావాదేవీ పన్నును పెంచుతూ తీసుకున్న నిర్ణయం మదుపరులకు షాక్ గురిచేసింది. దీంతో ప్రాఫిట్ బుకింగ్‌కు మొగ్గుచూపడంతో ఒక దశలో 80 వేల దిగువకు పడిపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 280.16 పాయింట్లు నష్టంతో 80,148.88 వద్ద ముగిసింది. అటు ఎన్ఎస్ఈ నిఫ్టీ సైతం 65.55 పాయింట్లు నష్టపోయి 24,413.50 వద్ద స్థిరపడింది. 19 షేర్ల ఇండెక్స్‌లు నష్టపోగా, 11 షేర్ల ఇండెక్స్‌లు లాభాల్లో ముగిశాయి.


చారిత్రక కనిష్ట స్థాయికి రూపాయి

రూపాయికి మరిన్ని చిల్లులు పడ్డాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 2 పైసలు కోల్పోయి చారిత్రక కనిష్ట స్థాయి 83.71కి జారుకున్నది. అంతర్జాతీయ ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడంతో పాటు ఈక్విటీ మార్కెట్లు బలహీనంగా ఉండటం మారకంపై ప్రతికూల ప్రభావం చూపించింది. 83.69 వద్ద ప్రారంభమైన డాలర్-రూపీ ఎక్స్చేంజ్ రేటు ఒక దశలో ఆల్‌టైం కనిష్ట స్థాయి 83.72ని తాకింది. చివరకు రెండు పైసలు నష్టపోయి 83.71 వద్ద ముగిసింది. మరోవైపు మంగళవారంలో కూడా మారకం విలువ 3 పైసలు కోల్పోయిన విషయం తెలిసిందే.

# పిల్లల భవిష్యత్‌కు భరోసానిచ్చే ఎన్‌పీఎస్ వాత్సల్య గురించి తెలుసా..?




కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో మరో కొత్త పథకాన్ని ప్రకటించారు. అదే ఎన్‌పీఎస్ వాత్సల్య. ఇది పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ దీర్ఘకాలిక పొదుపు పథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకంలో పిల్లల తల్లిదండ్రులు, సంరక్షకులు పిల్లల పేరుపై పాలసీలు తీసుకోవచ్చు లేకపోతే పెట్టవచ్చు. పిల్లలకు మెజారిటీ వయసు వచ్చాక ఈ పథకాన్ని నేషనల్ పెన్షన్ సిస్టమ్ స్కీమ్‌గా మార్చేసుకునే వీలు సైతం ఉంటుంది. పిలల భవిష్యత్‌కు భరోసా ఇచ్చేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉ ండనున్నది. నేషనల్ పెన్షన్ స్కీమ్‌లో పిల్లల పేరుతో కొంత డబ్బును ఆదా చేసుకునేందుకు అవకాశం ఉంది. పోస్టాఫీసులు, ఏదైనా జాతీయ బ్యాంకులో నేషనల్ పెన్షన్ స్కీమ్ కింద వాత్సల్య ఖాతాను తెరవాలి. పిల్లల తల్లిదండ్రులు ప్రతి నెలా.. నిర్దిష్ట వ్యవధిలో ఖాతాకు డబ్బులను బదిలీ చేస్తూ పొదుపు చేయవచ్చు. ప్రస్తుతం అమలులో ఉన్న ఎన్‌పీఎస్ స్కీమ్ తరహాలోనే పని చేసినా.. ఈ పథకం 18 ఏళ్లలోపు స్కీమ్ అయినందున కాస్త భిన్నంగా ఉండనున్నది. పిల్లలు మెజారిటీ వయసు దాటాక ఈ పథకాన్ని సాధారణ ఎన్‌పీఎస్ ఖాతాగా మార్చేందుకు అవకాశం ఉంది. ఈ పథకం కింద పిల్లలకు ప్రారంభంలో ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఎన్‌పీఎస్‌లో పెట్టుబడి పెట్టడం 18ఏండ్ల నుంచి 65ఏండ్ల వరకు లేదంటే.. రిటైర్‌మెంట్ వరకు ఉంటుంది. 70ఏండ్ల వరకు కొనసాగించొచ్చు. రిటైర్‌మెంట్ తర్వాత మెచ్యూరిటీ సమయం, 60 సంవత్సరాలు వచ్చిన సమయంలో ఉద్యోగి మొత్తం ఫండ్‌లో కనీసం 40శాతంతో యాన్యుటీప్లాన్ తీసుకోవాలి. ఈ ఫండ్‌లో 60శాతం మొత్తాన్ని ఒకేసారి విత్ డ్రా చేసుకోవచ్చు. ఇందులో సాధారణంగా ఇతర పొదుపు పథకాల కంటే ప్రభుత్వం అందించే వడ్డీరేటు ఎక్కువగా ఉంటుంది. ఈ క్రమంలో స్కీమ్‌లో పెట్టుబడి పెడితే లాభం ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. సాధారణంగా ప్రభుత్వ పథకాల్లో పెట్టుబడి పెట్టే వారికి పన్ను మినహాయింపు లభించే విషయం తెలిసిందే. వాత్సల్య యోజనలో చేసే పెట్టుబడులకు సైతం పన్ను మినహాయింపు ఉంటుంది. ఇందులో పెట్టుబడి పెడితే ఎలాంటి పన్ను కట్టాల్సిన అవసరం ఉండదు.




# మన్నారా చోప్రా.. ఎద అందాలతో హీటెక్కించేలా..




టాలీవుడ్ లో హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న అందాల భామ మన్నారా చోప్రా. ఈ బ్యూటీ ప్రేమ గీమా జంతా నై సినిమాతో హీరోయిన్ గా తెలుగులో అరంగేట్రం చేసింది. సెకండ్ మూవీ హిందీలో చేసింది. మరల సునీల్ జక్కన్న, సాయి ధరమ్ తేజ్ తిక్క, పూరి జగన్నాథ్ రోగ్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ సీత సినిమాలలో నటించింది. ఆల్ మోస్ట్ అన్ని సినిమాలలో ఆమె గ్లామర్ క్యారెక్టర్స్ కి పరిమితం అయ్యింది. రాజ్ తరుణ్ హీరోగా తెరకెక్కిన తిరగబడర సామి సినిమాలో ఆమె ఒక హీరోయిన్ గా నటించింది. ఈ మూవీ ఆగష్టులో రిలీజ్ కానుంది. అడపాదడపా సినిమాలలో సందడి చేస్తోన్న మన్నారా చోప్రా సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా గ్లామర్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఉంటుంది. మిగిలిన నార్త్ ఇండియన్ బ్యూటీస్ తరహాలోనే ఈ అమ్మడు కూడా హాట్ హాట్ ఫోటోషూట్ లతో ఇన్ స్టాగ్రామ్ ద్వారా ఫాలోవర్స్ కి కావాల్సినంత వినోదం అందిస్తూ ఉంటుంది. హిందీలో సినిమాలు పెద్దగా చేయకపోయిన బిగ్ బాస్ సీజన్ 17లో కంటిస్టెంట్ గా ఆమె పార్టిసిపేట్ చేసింది. ఆ షోద్వారా హిందీలో మంచి పాపులారిటీ సొంతం చేసుకుంది. బిగ్ బాస్ షోలో సెకండ్ రన్నరప్ గా మన్నారా చోప్రా నిలిచింది. ఈ షో ద్వారా ఇన్ స్టాగ్రామ్ లో ఆమెకి అభిమానులు పెరిగారు. ఏకంగా 4.4 మిలియన్ ఫాలోవర్స్ ని మన్నారా చోప్రా కలిగి ఉంది. ఈమె షేర్ చేసే ఫోటోలకి లక్షల్లో లైక్స్ వస్తూ ఉంటాయి. ఇదిలా ఉంటే తాజాగా ఫ్యాబ్ లుక్ మ్యాగజైన్ కవర్ పేజీ కోసం మన్నారా చోప్రా ఫోజులిచ్చింది. ఎల్లో కలర్ లాంగ్ ఫ్రాక్ లో మన్నారా చోప్రా అతిలోకసుందరిలో మెరిసిపోతోంది. దేహపు అందాలతో వైబ్రెంట్ గా కనిపిస్తోంది. ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. 33 ఏళ్ళ ఈ ముద్దుగుమ్మ నాజూకు అందంతో కుర్రాళ్ళ మనసులు దోచేస్తోందనే మాట నెటిజన్లు నుంచి వినిపిస్తోంది. సంప్రదాయ ఇండియన్ స్టైల్ అవుట్ ఫిట్ లో ట్రెడిషనల్ కి కేరాఫ్ అడ్రెస్ గా మన్నారా చోప్రా లుక్స్ ఉన్నాయని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇదే లుక్ మెయింటేన్ చేస్తూ దర్శక, నిర్మాతలు పిలిచి మరీ అవకాశాలు ఇస్తారని అంటున్నారు. తెలుగులో చేస్తోన్న తిరగబడర సామి సినిమాపై మన్నారా చోప్రా చాలా హోప్స్ పెట్టుకుంది. ఈ మూవీ సక్సెస్ అయితే అవకాశాలు పెరుగుతాయని భావిస్తోంది.

# జంధ్యాల మార్కు చిత్రంగా రావు రమేష్ 'మారుతి నగర్ సుబ్రమణ్యం'



దర్శకుడు లక్ష్మణ్ కార్య, ప్రముఖ క్యారెక్టర్ నటుడు రావు రమేష్ ని ప్రధాన పాత్రలో చూపిస్తూ చేసిన సినిమా 'మారుతీనగర్ సుబ్రమణ్యం'. ఈ సినిమాని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ సంస్థ చూసి, నచ్చి, విడుదల చెయ్యడానికి ముందుకు వచ్చినట్టుగా తాజా సమాచారం. ఇది ఒక జంధ్యాల మార్కు సినిమాగా ఆహ్లాదంగా, హాస్యభరితంగా ఉండబోతోందని అంటున్నారు. దర్శకుడు లక్ష్మణ్ కార్య ఇంతకు ముందు 'హ్యాపీ వెడ్డింగ్' అనే సినిమాకి దర్శకత్వం వహించాడు. అయితే ఆ సినిమా ఆశించినంతగా నడవలేదు, కానీ లక్ష్మణ్ కార్య దర్శకత్వ పటిమ ఏంటో ఆ సినిమా ద్వారా తెలిసింది. అందుకే ఇప్పుడు రెండో సినిమాగా 'మారుతీనగర్ సుబ్రమణ్యం' తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఈ సినిమాకి లక్ష్మణ్ కార్య దర్శకత్వంతో పాటు, రచన, మాటలు, స్క్రీన్ ప్లే కూడా అందించారు. ఈ సినిమా త్వరలోనే విడుదలవుతుందని తెలుస్తోంది. అయితే ఈ సినిమా గురించి పరిశ్రమలో ఒక టాక్ బయలుదేరింది. అదేంటంటే ఈ సినిమాని ఇప్పటికే కొంతమంది పరిశ్రమలోని వారు చూసారని, ఈ సినిమా చూసిన తరువాత నవ్వకుండా ఉండలేరు అని అంటున్నారు. ఈ సినిమాలో రావు రమేష్ ప్రధాన పాత్ర పోషించారు. మామూలుగానే ప్రేక్షకులు ఒక సినిమాలో క్యారెక్టర్ పాత్రలో కనపడే రావు రమేష్ చెప్పిన మాటలని ఎంతో ఆస్వాదిస్తారు, అలాంటిది ఇప్పుడు అయన ప్రధాన పాత్రలో చేస్తున్న సినిమాలో అతని చెప్పే మాటలకి పడి పడి నవ్వాల్సిందే అని ఈ సినిమా చూసిన వాళ్ళు చెపుతున్నారు. ఇంకొక ఆసక్తికర అంశం ఏంటంటే ఈ సినిమాని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీస్ మేకర్స్ కూడా చూసారని, అందుకే వాళ్ళు ఈ సినిమాని టేక్ అప్ చేసారని ఒక వార్త నడుస్తోంది. అలాగే ఈ సినిమా ప్రముఖ దర్శకుడు సుకుమార్ కూడా చూసి ఎంతో ఆస్వాదించారని తెలుస్తోంది. ఇందులో రావు రమేష్ లాంటి నటుడికి ఒక ఫుల్ లెంగ్త్ రోల్ ఇస్తే తన మాటలతో ఎలా ప్రేక్షకులని మంత్రం ముగ్దుల్ని చేస్తాడో ఈ సినిమా నిరూపిస్తుంది అని కూడా అంటున్నారు. ఏ సినిమా చూసినా ఏమున్నది గర్వకారణం, తలలు తెగడం, మొండాలు పడటం, చేతులు, కాళ్ళు నరుక్కోవటం, తెరపైన రక్తం చూడటం, ఇలా ఎక్కువ పోరాట సన్నివేశాలతో చాలా సినిమాలు వస్తున్నాయి. నరుక్కోవటం, పొడుచుకోవటం లాంటి సినిమాలతో ప్రేక్షకుడికి ఊపిరి ఆడక ఉన్నటువంటి ఈ సమయంలో ఈ 'మారుతీనగర్ సుబ్రమణ్యం' ప్రాణవాయువు లాంటిదని అంటున్నారు. 'ఇది ఒక జంధ్యాల మార్కు సినిమాలా ఉంటుంది' అని ఈ సినిమా చూసిన వ్యక్తులు అన్నారు. దర్శకుడు జంధ్యాల సునిశితమైన హాస్యంతో తనదైన శైలితో ప్రేక్షకులను తన సినిమాలతో కడుపుబ్బా నవ్వించేవారు, ఇప్పుడు అలాంటి సినిమాలు కరువయ్యాయి, కానీ ఈ 'మారుతీనగర్ సుబ్రమణ్యం' సినిమాతో ఆ కరువు తీరిపోతుంది అని అంటున్నారు. అలాగే ఇంత వరకు క్యారెక్టర్ పాత్రలు వేస్తూ వచ్చిన రావు రమేష్ ఈ సినిమాతో ప్రధానపాత్రలో కనపడుతున్నారు. ఈ సినిమా విడుదలైన తరువాత రావు రమేష్ ప్రధాన పాత్రలో మరికొన్ని సినిమాలు వచ్చే అవకాశం ఉందని కూడా అంటున్నారు. మధ్య తరగతి కుటుంబాలకి చెందిన కథలు ఈమధ్య రావటం మానేశాయి, ఈ 'మారుతీనగర్ సుబ్రమణ్యం' తో అటువంటి సినిమాలకి శ్రీకారం జరుగుతుందని పరిశ్రమలో అనుకుంటున్నారు. రావు రమేష్ తో పాటు, దర్శకుడు లక్ష్మణ్ కార్య ఈ సినిమాతో ఒక మంచి దర్శకుడిగా పరిశ్రమలో నిలదొక్కుకునే అవకాశం వుంది అని కూడా అంటున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలు అందరినీ అలరించాయి, ట్రేండింగ్ కూడా అయ్యాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా ఆగస్టు మూడో వారంలో విడుదల కావచ్చు అని అంటున్నారు.

# చీకటి గదిలో చితక్కొట్టే అందం..!



చీకటి గదిలో చితక్కొట్టుడు' సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ఉత్తరాది ముద్దుగుమ్మ నిక్కీ తంబోలి. ఈ అమ్మడు చేసిన సినిమాలు తక్కువే అయినా కూడా వచ్చిన గుర్తింపు ఎక్కువ. అలాగే ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండటం వల్ల మంచి పాపులారిటీని సొంతం చేసుకుంది. వెండితెరపైనే కాకుండా అప్పుడప్పుడు బుల్లితెరపై కూడా తన ప్రతిభను చూపించడం వల్ల నిక్కీ తంబోలీ గురించి ఇంకా కూడా మనం మాట్లాడుకుంటూ ఉన్నాం. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ ఫ్యాన్స్ మరియు ఫాలోవర్స్ రెగ్యులర్ గా సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తూ ఉంటారు. తాజాగా ఆ విషయం నిజమే అన్నట్లుగా ముద్దుగుమ్మ నిక్కీ తంబోలి ఫోటో షూట్ ఉంది. పింక్ డ్రెస్ లో సన్నని నాజూకైన నడుము అందం చూపిస్తూ కన్నుల విందు చేసిన ముద్దుగుమ్మ నిక్కీ తంబోలి కి మరోసారి వావ్ అంటూ అందరి నుంచి ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్న ఈ అమ్మడి ఫోటోలు అంతకు మించి అన్నట్లుగా ప్రతి సారి ఉంటున్నాయి. తాజాగా మరోసారి ఈ ఫోటోలతో నిక్కీ అదరగొట్టింది. ఈ స్థాయి అందాల ఆరబోత చేస్తున్న పాపం నిక్కీ కి దక్కాల్సిన ఆఫర్లు దక్కడం లేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# తెలుగులో ఎంట్రీ.. తమిళనాట దూసుకుపోతున్న సోదరులు



తెలుగు సినిమాలతో ఎంట్రీ ఇచ్చి వరుస సినిమాలతో తమిళ నాట దూసుకుపోతున్నారు అన్నదమ్ములు శివ, బాల. ప్రస్తుతం కోలీవుడ్‌లో ఆగ్ర దర్శకుడిగా, బిజీ ఆర్టిస్టుగా గుర్తింపును దక్కించుకున్నారు. తెలుగు సినిమాతో దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చి ఇప్పుడు తమిళనాట ఆగ్ర దర్శకుడిగా కొనసాగుతున్నాడు చిరుత్తై శివ . తెలుగులో గోపీచంద్‌తో శౌర్యం, శంఖం, రవితేజతో దరువు వంటి హిట్ చిత్రాలతో మంచి గుర్తింపును తెచ్చుకున్న డైరెక్టర్ శివ. ఆ తర్వాత తమిళంలోకి ఎంట్రీ ఇచ్చి అక్కడ సూపర్‌స్టార్ అజిత్‌తో వేదాళం, విశ్వాసం, వీరమ్, వివేకం వంటి నాలుగు బ్లాక్‌బస్టర్ చిత్రాలను రూపొందించాడు. చివరగా రజనీకాంత్‌తో అన్నాత్తై (తెలుగులో పెద్దన్న) చిత్రానికి దర్శకత్వం వహించాడు. ప్రస్తుతం సూర్యతో కంగువా అనే పిరియాడిక్ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. ఇదిలాఉండగా శివ ఇలా భారీ చిత్రాలతో ఓ వైపు బిజీగా ఉండగా అయన సోదరుడు బాలా కుమార్ నటుడిగా వరుస చిత్రాలతో దూసుకుపోతున్నాడు. 20 యేండ్ల క్రితం టూ మచ్ అనే తెలుగు సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన బాలా అ తర్వాత ఛాప్టర్ 6 అనే చిత్రంలో నటించారు. ఆపై తమిళంతో పాటు మలయాళంలోనూ వరుస అవకాశాలతో చాలా బిజీగా మారారు. తమిళంలో అన్బు, కాదర్ కిసుకిసు, కళింగా, వీరం, తంబి, అన్నాత్త వంటి అనేక చిత్రాల్లో నటించిన బాల మలయాళంలో సూపర్‌స్టార్ మమ్ముట్టి వంటి అగ్రహీరోల చిత్రాల్లోనూ అవకాశాలు చేజిక్కించుకుంటున్నారు. తమిళంలో కేవలం క్యారెక్టర్ పాత్రలకే పరిమితమైన బాల మలయాళంలో మాత్రం ఇప్పటికే 50కి పైగా చిత్రాలలో హీరో, విలన్ పాత్రల్లో నటించి తనకంటూ ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఏర్పాటు చేసుకున్నాడు. అయితే 2021 తర్వాత అనారోగ్యం కారణంగా ఇండస్ట్రీకి దూరంగా ఉన్న ఆయన ఇప్పుడిప్పుడే మళ్ళీ వరుస చాన్సులు దక్కించుకుంటూ బిజీ అవుతున్నారు. ప్రస్తుతం నాలుగు సినిమాలు చేతిలో ఉన్నాయి. దీంతో తన అన్న దర్శకుడు శివ సపోర్ట్ లేకుండానే ఛాన్సులు దక్కించుకుంటూ అన్నను మించిన తమ్ముడిగా పేరు తెచ్చుకుంటున్నాడు. ఇదిలాఉండగా అన్న శివ దర్శకత్వంలో వచ్చిన తమిళ సినిమాలు వేదాళం చిత్రాన్ని మెగాస్టార్ చిరంజీవి భోళా శంకర్‌గా, వీరమ్ చిత్రాన్ని పవన్ కల్యాణ్ కాటమరాయుడిగా తెలుగులో రిమేక్ చేయడం విశేషం. అదేవిధంగా విశ్వాసం, వివేకం చిత్రాలు తెలుగులోనూ డబ్బింగ్ చేసి విడుదల చేయగా ఇక్కడా మంచి విజయవంతం అయ్యాయి.

# స్విమ్ షూట్ లో క్యూట్ బ్యూటీ సెగలు!



టూపీస్..బికినీ స్విమ్ షూట్లు హీరోయిన్లు అంతా మెప్పిస్తుంటారు. ఫ్రెష్ ఫీల్ ని తీసుకురావడం కోసం రకరకాల స్విమ్ షూట్లు ధరిస్తుంటారు. కెమెరా అప్పిరియన్స్ బ్యూటీలంతా పరితపిస్తుంటారు. నలుగురిలో సమ్ థింగ్ స్పెషల్ గా హైలైట్ అవ్వాలనిది ప్లాన్. ఈ విషయంలో త్రిదా చౌదరి మరింత అడ్వాన్స్ గా ఉంటుంది. డిజైనర్ బీచ్ వేర్స్ లో కవ్వించడం సొగసరి ప్రత్యేకత. టూపీస్..బికినీలో కొత్తగా ట్రై చేయడానికి నిరంతరం ప్రయత్నిస్తుంది. చేతిలో సినిమాలు లేకపోయినా ఇన్ స్టాలో లక్షల ఫాలోవర్స్ ఉన్నారంటే ఇది ప్రధాన కారణమన్నది తెలిసిందే. తాజాగా అమ్మడు పర్ఫెక్ట్ బీచ్ వేర్ లో తళుకులీనిన వైనం ఆహా అనిపిస్తుందంటే అతిశయోక్తి కాదు. రిసార్ట్ లో అమ్మడు ఇలా రిలాక్స్ అవుతోంది. వైట్ అండ్ గ్రీన్ కాంబినేష్ స్విమ్ షూట్ త్రిద స్కిన్ టోన్ కి పర్ఫెక్ట్ గా సూటయింది. ఇందులో త్రిదా చౌదరి నేచులర్ బ్యూటీని హైలైట్ చేసింది. క్యూట్ స్మైల్ తో కెమెరాకి ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. త్రిదా అందం చూపరులను విశేషంగా ఆకట్టుకుం టోంది. సొగసరి వెండి తెరపై కనిపించి చాలా కాలమవుతోన్న సంగతి తెలిసిందే. త్రిదా చౌదరి బెంగాలీ అందం. తొలుత అక్కడి చిత్రాలతోనే ఎంట్రీ ఇచ్చింది. అటుపై నిఖిల్ హీరోగా నటించిన సూర్య వర్సెస్ సూర్య చిత్రంలో నటించింది. ఆ తర్వాత మనసుకు నచ్చింది అనుకున్నది ఒకటి..అయ్యింది ఒకటి లాంటి తెలుగు చిత్రాల్లో నటించింది. కానీ ఇవేవి త్రిదాకి అంతగా పేరు తీసుకురాలేదు. హిందీలో కూడా కొన్ని సినిమాలు చేసింది. అక్కడా సక్సెస్ కాలేదు. గత ఏడాది మాతృభాషలోనే బూమ్ రాంగ్ అనే సినిమాలో నటించింది. కొన్ని వెబ్ సిరీస్ లకు పనిచేసింది. కానీ ఎక్కడా బిజీ కాలేదు.

# మీ హీరోలాగా ఆడవాళ్ళని బూతులు తిట్టడమే వచ్చు: అనసూయ



రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ, యాంకర్ అనసూయ భరద్వాజ్ మధ్య విభేదాలు ఉన్నాయనే సంగతి తెలుగు సినీ అభిమానులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 'అర్జున్ రెడ్డి' ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగినప్పుడు మొదలైన రచ్చ, ఇంకా ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే దీనిపై ఇద్దరూ పలు సందర్భాల్లోస్పందించారు. తాజాగా 'సింబా' ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో మరోసారి విభేదాలపై అనసూయ నోరు విప్పింది. మీడియా ఇంటరాక్షన్‌లో విజయ్ తో గొడవ సద్దుమణిగిందా అని అడిగినప్పుడు, ఆ విషయానికి తాను ఇంపార్టెన్స్ ఇవ్వాలని అనుకోవడం లేదని చెప్పింది. అనసూయతో వివాదం గురించి 'ఖుషి' ఈవెంట్ లో విజయ్ దేవరకొండను అడగ్గా.. "గొడవ పడేవాళ్ళను అడగాలి. ఎందుకు గొడవ పడుతున్నారో. ఏం నడుస్తుందో ఎందుకు నడుస్తుందో మనకు అసలు ఏం తెల్వదు" అని బదులిచ్చారు. ఈ విషయం మీద తాజాగా అనసూయ స్పందిస్తూ.. "ఎలాగైతే ఇప్పుడు ఈ సినిమా ద్వారా ఒక మెసేజ్ ఇద్దామని అనుకున్నానో, అప్పుడు ఒక మెసేజ్ ఇద్దాం అనుకున్నాను. అలా మాట్లాడటం స్టేజ్ మ్యానర్స్ కాదు అనే టాపిక్ అంతే. ఒకచోట మనకు ఫోకస్ లైమ్ లైట్ లో ఉన్నప్పుడు మనం పద్ధతిగా ఉండాలి. అది ఒక్కొక్కరికి ఒకలా ఉంటుంది. కొన్ని మితిమీరినవి అందరికీ తెలుస్తాయి" అని చెప్పింది. అంతేకాదు ఆ టైములో అది మీ అందరికీ ఎందుకు తప్పనిపించలేదని రివర్స్ లో మీడియాని ప్రశ్నించింది. మీడియా మాట్లాడలేదు కాబట్టే తాను మాట్లాడాల్సి వచ్చిందని అనసూయ పేర్కొంది. అవతలి వ్యక్తిని అడగకపోవడం మీదే తప్పని, ఉల్టా చోర్ అంటూ ఒక హిందీ నానుడితో కౌంటర్ వేసింది. "మీరు అదే విషయం గురించి అతన్ని (విజయ్ దేవరకొండ) అడిగినప్పుడు 'ఆమెను అడగండి' అని సమాధానం వచ్చింది. కానీ నేను అలా అగౌరవంగా మాట్లాడలేను. నేను ఎవరినీ ద్వేషించడం లేదు. అది నాకు కరెక్ట్ కాదనిపించింది. అంటే అక్కడితో అయిపోయింది. మనం ప్రతీ దాన్నుంచి ఏదొకటి నేర్చుకోవాలి. నేనొక రకంగా చెప్పాల్సింది ఇంకొక రకంగా చెప్పాను. నేనూ చాలా నేర్చుకున్నాను. ఒకప్పుడు నేను అన్నిటికీ గయ్యి గయ్యి మని రియాక్ట్ అవుతుండేదాన్ని. కానీ ఇప్పుడలా కాదు. నా అనుభవం నుండి ఇలాంటివి నేర్చుకున్నాను. నాకు వ్యక్తిగతంగా ఎవరి మీద ద్వేషం లేదు" అని అనసూయ తెలిపింది. బెస్ట్ థియాట్రికల్ డీల్ 'సింబా' ఈవెంట్ లో అనసూయ కామెంట్స్ పై సోషల్ మీడియాలో నిన్నంతా చర్చ జరిగింది. కొందరు నెటిజన్లు మళ్లీ ఆమెను టార్గెట్ చేస్తూ ట్రోల్ చేసారు. ఈ నేపథ్యంలో అనసూయ ఎక్స్ లో ఘాటుగా స్పందించింది. "మరీ ఇంత చేతకానివాళ్లలా ఉంటే ఎలాగండీ.. నిజంగా మీకు కాలుతుందంటే నా మీద కాదు.. అస్తమానం నేను ఏం పని చేసినా ఆ టాపిక్ లాగే వాళ్ళని అనండి దమ్ముంటే.. కానీ మీరు అలా చేయరు కదా.. ఎందుకు మీరు అది చేతకాదు. మీ హీరోలాగా ఆడవాళ్ళని ఉద్దేశించి బూతులు తిట్టటం మాత్రమే వచ్చు కదా పాపం.. నేను ఇప్పటికీ మీరందరూ త్వరగా కోలుకోవాలని, నిజమైన ఉద్యోగం పొందాలని ప్రార్థిస్తున్నాను" అని అనసూయ సెటైరికల్ పోస్ట్ పెట్టారు. ఇక్కడ ఆమె ఎవరి పేరునీ మెన్షన్ చేయనప్పటికీ, విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ గురించే ఈ పోస్ట్ పెట్టినట్లు అర్థమవుతోంది. ఇది ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది.

# దుర్గా మండపాలకు 86 వేల సాయం




**కోల్ కత్తా, జూలై :** పశ్చిమ బెంగాల్‌లో అతిపెద్ద పండుగైన దుర్గా పూజకు కౌంట్‌డౌన్ స్టార్ట్ అవుతోంది. అయితే.. పండుగకు సంబంధించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమవుతోంది. ఇంతకీ.. మమతాబెనర్జీ తీసుకున్న ఆ కాంట్రవర్సీ నిర్ణయమేంటి..?పశ్చిమబెంగాల్‌లో దుర్గాదేవి పండుగకు సమయం ఆసన్నమవుతోంది. అతిపెద్ద పండుగైన దుర్గాదేవి నవరాత్రులకు సరిగ్గా 76 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. దాంతో పండుగ ఏర్పాట్లకు సంబంధించి అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే.. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దుర్గాదేవి మండపాల నిర్వాహకులకు మరోసారి గుడ్ న్యూస్ చెప్పారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల నిర్వాహకులపై వరాల జల్లు కురిపించారు. బెంగాల్‌లోని 43వేల దుర్గాదేవి పూజా మండపాల నిర్వాహకులకు ఒక్కొక్కరికి 85వేల రూపాయలు ఇవ్వబోతున్నట్లు సంచలన ప్రకటన చేశారు సీఎం మమత. ఇది గతేడాది ప్రకటించినదానికంటే 15 వేలు ఎక్కువ కావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇదే ఇప్పుడు వివాదానికి దారి తీస్తోంది.వాస్తవానికి.. దుర్గాదేవి మండపాలకు ప్రతి ఏడాది నిధులను పెంచేలా సీఎం మమతా బెనర్జీ 2011లో నిర్ణయం తీసుకున్నారు. 2011లో దుర్గాదేవి పండుగ నిర్వాహకులకు ఇచ్చే ప్రోత్సాహం 25 వేలతో ప్రారంభం కాగా.. తాజాగా.. 85 వేల రూపాయలకు చేరుకుంది. దుర్గాదేవి పూజా మండపాల నిర్వహణకు గతేడాది 70వేల రూపాయలు అందజేశారు. ఇక.. ఈ సంవత్సరం 85వేల రూపాయలు ఇస్తామని, నెక్ట్స్ ఇయర్ లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించారు సీఎం మమతా బెనర్జీ. అంతేకాదు.. దుర్గాదేవి మండపాలకు ఇచ్చే విద్యుత్ రాయితీని కూడా 75శాతానికి పెంచుతూ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అయితే.. బెంగాల్ ప్రభుత్వ ప్రకటనలపై పెద్దయెత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు కానీ.. దుబారా ఖర్చుల కోసం వందల కోట్లు కేటాయిస్తుందని మండిపడుతున్నారు. గతేడాది దుర్గాదేవి పూజా మండపాల కోసం 280కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వం.. ఈ ఏడాది 365 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు. మొత్తంగా.. విమర్శల సంగతి ఎలా ఉన్నా.. బెంగాల్ ప్రభుత్వ నిర్ణయంపై దుర్గాదేవి పూజా మండపాల నిర్వాహకులు మాత్రం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు కార్గిల్ విజయ్ దివస్

## -1999, జూలై 26న భారతదేశ సైన్యం పాకిస్తాన్ సైన్యంపై విజయం సాధించిన రోజు

## -కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొందిన అమరవీరులకు అశ్రు నివాళులు




కార్గిల్ విజయ దినోత్సవాన్ని జూలై 26న దేశవ్యాప్తంగా నిర్వహిస్తారు. 1999, జూలై 26న భారతదేశ సైన్యం పాకిస్తాన్ సైన్యంపై విజయం సాధించిన దానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నారు. దేశ రాజధాని న్యూ ఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద జరిగే వేడుకల్లో దేశ ప్రధాని పాల్గొని అమర జవానులకు నివాళులు అర్పిస్తారు. కార్గిల్ యుద్ధం 1999లో భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య జరిగింది. భారత్-పాకిస్థాన్‌ల మధ్య మే 8న కార్గిల్ యుద్ధం ప్రారంభమైంది. మనదేశంలోని లడఖ్, ఇతర సరిహద్దుల వద్ద ఉన్న వాస్తవాధీన రేఖను దాటి పాకిస్థాన్ సైన్యం మనదేశంలోకి ప్రవేశించింది. దీంతో భారత్ యుద్ధం చేసేందుకు సిద్ధమైంది. ఈ యుద్ధం సుమారు మూడు నెలలపాటు సాగింది. 1999, జులై 4న 11 గంటలపాటు సుదీర్ఘ యుద్ధం చేసిన అనంతరం భారత్ తిరిగి టైగర్‌హిల్స్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోగలిగింది..జులై 26న అప్పటి భారత ప్రధానమంత్రి భారత అటల్ బీహారీ వాజ్‌పాయి ఆపరేషన్ విజయ్(కార్గిల్ యుద్ధం) విజయవంతమైందని ప్రకటించారు. పాకిస్థాన్ దళాలు మనదేశంలో ఆక్రమించిన ప్రాంతాల నుంచి వెనుదిరిగాయని సైన్యాధికారులు వెల్లడించారు.ఈ యుద్ధంలో సుమారు 520 మంది సైనికులు అమరులయ్యారు. ఈ యుద్ధంలో పాల్గొన్నవారిలో నలుగురు పరమవీర చక్ర, తొమ్మిదిమంది మహావీర్ చక్ర, 53మంది వీర్ చక్ర మెడల్స్ అందుకున్నారు. కార్గిల్ విజయ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలు, కార్యక్రమాలు జరుగుతాయి. ప్రజలంతా వాటిలో పాల్గొని సైనికులకు వందనాలు అర్పిస్తారు.

# మెదక్ జిల్లాల్లో కుటుంబనియంత్రణలు బంద్

**మెదక్, జూలై :** ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు అన్ని వైద్యసేవలు అందుబాటులో ఉండాలని పాలకులు పదే పదే చెబుతున్నా ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు. కుటుంబ నియంత్రణ కోసం గతంలో పాలకులు 'ఒకరు చాలు.. ఇద్దరు ముద్దు' అనే నినాదంతో ఎన్నో సదస్సు నిర్వహించి అవగాహన కల్పించి మరి క్యాంప్ లు నిర్వహించి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. కానీ రెండేళ్లుగా మెదక్ లో ప్రభుత్వ ఆస్పత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు పూర్తిగా నిలిపి వేయడంతో మహిళలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి జేబులు ఖాళీ చేసుకోవాల్సిన పరిస్థితి జిల్లా కేంద్రంలో నెలకొంది.మెదక్ జిల్లాలో మాతా శిశు ఆరోగ్య కేంద్రంతో పాటు నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట ఏరియా ఆసుపత్రులు, 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. రామాయంపేటలో కేవలం నార్మల్ డెలివరీలు మాత్రమే జరగగా ఇతర ప్రభుత్వ ఆసుపత్రుల్లో సర్జరీ ప్రసూతి కాన్పులు చేపడుతున్నారు. మెదక్ జిల్లా కేంద్రంలో గత ప్రభుత్వం హయంలో ఆధునాతన సౌకర్యాలతో మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఏర్పాటైంది. దీంతో ప్రసవాలు సైతం భారీ స్థాయిలో చేస్తూ రాష్ట్రంలోనే అత్యధిక ప్రసవాలు చేసిన రికార్డు కూడా తీసుకువచ్చారు.రామాయంపేటలో కేవలం నార్మల్ డెలివరీలు మాత్రమే చేయగా మెదక్, నర్సాపూర్, తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సర్జరీ ప్రసవాలు సైతం చేస్తున్నారు. దాదాపు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య దాదాపుగా తగ్గిపోయింది. దీంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇందుకు ప్రభుత్వ కృషిపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. కానీ రెండేళ్ల క్రితం రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మహిళా మృతి నేపథ్యంలో రాష్ట్ర కుటుంబ నియంత్రణ నిలిపి వేశారు. అందులోని ప్రసవాలు సంఖ్య పెరగడం మూలంగా కుటుంబ నియంత్రణ పని భారంగా వైద్యులు భావిస్తున్నట్టు తెలుస్తోంది. దీంతో చాలా వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు పూర్తిగా నిలిపి వేసినట్టు వైద్యులే చెబుతున్నారు.గర్భిణులకు ప్రసవాలు చేసేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు పెంచిన సర్కారు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిలిపి వేసిందా అనే సందేహాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో



కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు బిల్లు వసూల్ చేయడం మూలంగా చాలా మంది మహిళలకు ఆర్థిక భారంగా మారింది. ఒక వేళ నర్సాపూర్ వెళ్లి సర్జరీ చేయించుకోవాలని భావించిన అక్కడ మూడు రోజుల పాటు ఉండి రావడం పేద ప్రజలకు ఇబ్బందిగా మారింది. జిల్లా కేంద్రంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లు కొనసాగించేలా జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. సీనియర్ డాక్టర్ శివదయాల్ మాట్లాడుతూ వైద్యాశాఖలో బదిలీల ప్రక్రియ సాగుతుందని, చాలా మంది బదిలీ అయ్యారని, సిబ్బంది పూర్తి స్థాయిలో వచ్చిన తరవాత కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లు చేస్తామని చెప్పారు.గతంలో కుటుంబ నియంత్రణ కోసం జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ల శిబిరాలు నిర్వహించేవారు. కానీ రాష్ట్రంలో ఒక చోట జరిగిన ఉదంతాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో సైతం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ శిబిరాలు నిర్వహించడం లేదు. దీని వల్ల మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిల్లా అంతటా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# రాత్రంతా అసెంబ్లీలోనే ధర్నా4 వేల కోట్ల ముడా స్కాం



**బెంగళూరు, జూలై :** ముడా స్కాం కర్ణాటక అసెంబ్లీని కుదిపేస్తోంది. ఉభయసభల్లో ఈ అంశంపై చర్చకు పట్టుబట్టింది భారతీయ జనతా పార్టీ. కానీ విపక్షాలను అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్ అనుమతించలేదు. దీంతో సభ్యులు విధానసభలోనే ధర్నాకు దిగారు. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ? ముడాలో భూములు కోల్పోయిన వారికి స్థలాల కేటాయింపులో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు చేశారు. 4వేల కోట్ల కుంభకోణం దీని వెనుక దాగి ఉందని బీజేపీ సభ్యులు ఆరోపణలు చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్యకు అప్పనంగా భూములు ఇచ్చేశారంటూ మండిపడ్డారు.ఉభయ సభల్లో ఈ అంశంపై చర్చించేందుకు విపక్షాలు పట్టుబట్టాయి. కానీ.. గందరగోళం మధ్యే ఆర్థిక బిల్లుకు అమోదం తెలిపి సభను వాయిదా వేశారు కర్ణాటక అసెంబ్లీ స్పీకర్. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన భార్య పార్వతికి 14 స్థలాలను చట్టబద్ధంగా ఇచ్చారని నిరూపించాలని, బీజేపీ పక్ష నేత ఆర్ అశోక డిమాండ్ చేశారు. దళితుల భూములను లూటీ చేసి, తన భార్యకు అప్పగించారని ఆరోపించారు. స్పీకర్ అధికార పక్షానికి వత్తాసు పలుకుతూ తమను మాట్లాడనివ్వడం లేదని మండిపడ్డారు. తమ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీలోనే పగలూ రాత్రి ధర్నాకు కూర్చుంటున్నామరి ఆర్ అశోక తెలిపారు.నిజానికి ముడా సీఎం సతీమణి పార్వతికి సంబంధించిన మూడు ఎకరాల స్థలాన్ని తీసుకుని, 50:50 నిష్పత్తిలో భూములను కేటాయించింది కర్ణాటక ప్రభుత్వం. అయితే ఆమె దగ్గర్నుంచి తీసుకున్న భూమి ధరకన్నా.. ఇచ్చిన ప్లాట్ల ధర ఎంతో ఎక్కువ అని ఆరోపించింది బీజేపీ. దీనిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. మరోవైపు, ముడా స్కాం ఆరోపణలపై రిటైర్డ్ జడ్జితో విచారణకు ఆదేశించింది కాంగ్రెస్ ప్రభుత్వం. పీఎన్ దేశాయ్ నేతృత్వంలో ఈ విచారణ జరుగుతుందని సిద్ధరామయ్య ప్రభుత్వం ప్రకటించింది. అయితే బీజేపీ ఎమ్మెల్యేలు మాత్రం అసెంబ్లీలోనే ఉండి రాత్రంతా ధర్నా నిర్వహించారు.

# కుక్కల దాడుల నియంత్రణకు ప్లాన్

**హైదరాబాద్, జూలై :** హైదరాబాద్ పరిధిలో ఈ మధ్య వీధి కుక్కల వల్ల తలెత్తుతున్న సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. చిన్నారుల పైన వీధి శునకాలు మూకుమ్మడిగా దాడి చేస్తున్న ఘటనలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో అయితే, పసి పిల్లలను కూడా కుక్కలు చంపేసిన ఘటనలు కూడా ఉన్నాయి. దీని కారణంగా ప్రజలు తమ పిల్లలను రోడ్లపై ఆటలకు పంపేందుకు సైతం జంకుతున్నారు. ఎటు వైపు నుంచి ఏ వీధి కుక్క వచ్చి దాడి చేస్తుందో అని భయపడిపోతున్నారు.'మీ ఏరియాలో కుక్కల బెడద ఉందా? అయితే, టోల్ ఫ్రీ నంబర్లు 040-21111111, 040-23225397కి కాల్ చేసి ఫిర్యాదు చేయండి. మా డాగ్ క్యాచింగ్ టీంలు నేరుగా వచ్చి వీధి శునకాలను సంరక్షణ కేంద్రాలకు తరలించి స్టెరిలైజేషన్ చేస్తాయి" అని జీహెచ్‌ఎంసీ ఓ ప్రకటనలో తెలిపింది.ఒక్క హైదరాబాద్‌లోనే 4 లక్షల వీధి కుక్కలు ఉన్నట్లు సమాచారం ఉందని ఈ మధ్యే ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ వెల్లడించింది. తెలంగాణలో రోజూ ఏదో ఒక ప్రాంతంలో కుక్కలు కరుస్తు?న్న ఘటనలు జరుగుతున్నాయని వీటిని నియంత్రించాలని ఈ మధ్యే ప్రభుత్వానికి ఒక లేఖ కూడా రాసింది. భారత జంతు సంక్షేమ సంఘం గైడ్ లైన్స్ ఏమాత్రం ఆచరణయోగ్యంగా లేవని.. ప్రజల ప్రాణాల కన్నా కుక్కల ప్రాణాలకే ప్రాధాన్యం ఇచ్చేలా నిర్ణయాలు ఉన్నాయని అన్నారు. కుక్కలను మానవతా దృక్పథంతో చూడాలని అనడంలో అభ్యంతరం లేదని అన్నారు. తెలంగాణలో ప్రమాదకరంగా ఉన్న ఈ వీధి కుక్కలను నిర్మూలించడం కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రభుత్వానికి రాసిన లేఖలో కోరింది.సీఎం రేవంత్ సమీక్షవీధి కుక్కలు పిల్లల్ని కరుస్తున్న ఘటనలు పెరిగిపోవడంతో ఇటీవల హైకోర్టు కూడా సుమోటోగా విచారణ చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, జీహెచ్‌ఎంసీకి కొన్ని ఆదేశాలు కూడా ఇచ్చింది. ఈ నేపథ్యంలో కుక్కల సమస్యపై గత సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష కూడా చేశారు



# కేసీఆర్ బాటలోనే జగన్




**హైదరాబాద్, జూలై :** పెద్దరికం ఒకరు ఇస్తే వచ్చేది కాదు. తమకు తాముగా పెంచుకునేది.తమకు తాముగా పాటించేది. అదే ప్రజా మన్ననలను అందుకోగలుగుతుంది. తెలంగాణలో పెద్దరికాన్ని ప్రదర్శించారు కేసీఆర్. ఆయన పెద్దరికాన్ని తెలంగాణ ప్రజలు కూడా గౌరవించారు. వరుసగా రెండుసార్లు అధికారంలోకి తెచ్చిపెట్టారు. కానీ ఆయన పెద్దరికం మితిమీరింది. ప్రత్యర్థులను చులకన చేసింది.అదే వారిలో ఐక్యతకు కారణమైంది. తెలంగాణ సమాజం కెసిఆర్ ను పట్టించుకోకుండా చేసింది. పెద్దరికాన్ని ఎక్కడ ఎలా వాడుకోవాలో తెలిస్తేనే అది నిలబడుతుంది.ఈ విషయంలో చంద్రబాబు ది బెస్ట్ అని విశ్లేషకులు అభిప్రాయపడతారు.రాజకీయాల్లో ఉన్నవారు మాటను పొదుపుగా వాడాలి. సమయస్ఫూర్తిగా మాట్లాడాలి.పరిస్థితులకు తగ్గట్టు మాట్లాడాలి. ఈ విషయంలో చంద్రబాబు బెటర్ అనేది మెజారిటీ విశ్లేషకులు అభిప్రాయం.ఎక్కడ ఎలా మాట్లాడాలో ఆయనకు తెలుసు. ఏ విషయంపై ఎలా స్పందించాలో కూడా బాగా తెలుసు. అందుకే సుదీర్ఘకాలం రాజకీయాల్లో రాణించారు. ఎన్ని రకాల ఒడిదుడుకులైనా నిలబడగలిగారు. పార్టీని నిలబెట్టుకోగలిగారు. అయితే ఈ విషయంలో జగన్ ఫెయిల్యూర్ అయ్యారు. చిన్న వయసులోనే ఏపీ ప్రజలు ఆయనకు పెద్దరికాన్ని అప్పగించారు. ప్రజలిచ్చిన గౌరవాన్ని జగన్ మాత్రం తనకు తానుగానే పాడు చేసుకున్నారు. అయితే ఆ పెద్దరికాన్ని నిలబెట్టుకునే స్థితిలో కూడా జగన్ లేరు. ఒక్క మాటలో చెప్పాలంటే నాడు కెసిఆర్ ను అనుసరించినట్టే.. నేడు కూడా ఫాలో అవుతున్నారు.ప్రజలు అంతా గమనిస్తున్నారు. ప్రజలకు తెలుసు కూడా. ఎవరిని ఎక్కడ పెట్టాలో కూడా వారికి తెలుసు. అందుకే తెలంగాణ సమాజంలో కేసీఆర్ ఏకాకి అయ్యారు. ఏపీ సమాజంలో జగన్ అధికారానికి దూరమయ్యారు. అక్కడ కెసిఆర్ ను విడిచిపెట్టి సొంత పార్టీ నేతలే బయటకు వెళ్తున్నారు. ఏపీలో మాత్రం జగన్ పార్టీకి చెందినవారు లోలోపల కలహాలతో కాలం గడుపుతున్నారు. అధికార కూటమి పార్టీలు తలుపు తెరిచిన మరుక్షణం.. చేరిపోయేందుకు వైసిపి నేతలు రెడీగా ఉన్నారు. అంటే అక్కడ కెసిఆర్ కు ఎదురైన దుస్థితి.. త్వరలో జగన్ కు సైతం ఎదురు కాబోతుందన్నమాట.ఏపీ ప్రజలు తీర్పు ఇచ్చి దాదాపు రెండు నెలలు సమీపిస్తోంది. అధికారపక్షం పాలన ప్రారంభించింది. ప్రతిపక్ష హోదా దక్కని వైసిపి ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన పరిస్థితి ఉంది. కానీ ఇటీవల జరిగిన ఏ ఒక్క పరిణామంపై జగన్ స్పందించిన దాఖలాలు లేవు.రాష్ట్రంలో 10 రోజులుగా ఓ వివాదం హాట్ టాపిక్ గా మారింది. వైసీపీ కీలక నేత విజయసాయిరెడ్డి కేంద్రంగా.. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి వ్యవహారం తెరమీదకు వచ్చింది. ఆమెకు పుట్టిన బిడ్డ విషయంపై చెలరేగిన వివాదం పై స్పందించిన సాయి రెడ్డి.. మీడియాపై తన అక్కసును వెళ్ళగక్కారు. అయితే ఈ వివాదం జఠిలమవుతోంది. ఒక పార్టీ అధినేతగా జగన్ దీనిపై స్పందించాల్సిన అవసరం ఉంది. ఇక ప్రకాశం జిల్లా వైసీపీలో సరికొత్త వివాదం నడుస్తోంది. బాలినేని శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మధ్య గట్టి ఫైట్ నెలకొంది. దీనిపై స్పందించాల్సిన అవసరం జగన్ పై ఉంది. లేకుంటే ప్రకాశం జిల్లా ఉదంతాన్ని ఉదాహరణగా తీసుకొని అన్ని జిల్లాల్లో.. వైసీపీలో విభేదాలు తలెత్తే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి.ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన అవసరం జగన్ పై ఉంది. అందుకు సంబంధించిన ఘటనలు కూడా వరుసగా జరుగుతున్నాయి.

# సోయం బాపురావు భవిష్యత్ ఏంటీ



**అదిలాబాద్, జూలై :** ఆదివాసీ ఉద్యమ నేత, మాజీ ఎంపీ సోయం బాపూరావు రాజకీయ భవిష్యత్ గందరగోళంగా మారిందనే టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం బీజేపీలో ఉన్న సోయం బాపూరావు అసెంబ్లీ ఎన్నికల్లో బోథ్ నుంచి పోటీ చేసి ఓటమి చవిచూడగా, పార్లమెంట్ ఎన్నికల్లో టికెట్ దక్కించుకోలేకపోయారు. రాష్ట్రంలో సిట్టింగ్ ఎంపీలు అందరికీ టికెట్లు ఇచ్చిన బీజేపీ అధిష్టానం? సోయం బాపూరావును మాత్రం పక్కనపెట్టడం అప్పట్లో విస్తృత చర్చకు దారితీసింది. అయితే కేంద్రంలో నామినేటెడ్ పదవి ఇస్తామనే హామీతో పార్టీ అభ్యర్థి నగేశ్ విజయానికి పనిచేశారు బాపూరావు. ఐతే అధికారంలోకి వచ్చాక పార్టీ తనను పట్టించుకోవడం లేదని ఇప్పుడు అసంతృప్తితో రగిలిపోతున్నారట మాజీ ఎంపీ సోయం బాపూరావు?ఆదివాసీ ఉద్యమ నాయకుడిగా మాజీ మాజీ ఎంపీ సోయం బాపూరావుకు రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు ఉంది. ఆదివాసీల హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ వేదికగా ఆయన ఎన్నో పోరాటాలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా తొలిసారి గెలుపొందారు. ఆ తర్వాత 2014లో టిడిపి, 2018లో కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చవిచూశారు.ఆ తర్వాత బాబూరావు రాజకీయ భవిష్యత్తుకి ఫుల్ స్టాప్ పడుతుందనుకునే సమయంలో 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి సంచలన విజయం సాధించారు. 2004 ? 2019 మధ్య నాలుగు పార్టీలు మారిన బాపూరావు.. ఇప్పుడు మరోసారి పార్టీ మారాలనే ప్రయత్నాలు చేయడం చర్చనీయాంశంగా మారింది. 2019 వరకు ఉమ్మడి జిల్లాలో బీజేపీకి పెద్దగా బలం లేకపోయినా, బాపూరావు గెలుపు తర్వాత?. కమలం పార్టీకి గట్టి పునాదులు వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను పెద్ద ఎత్తున కైవసం చేసుకున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల నాటికి జిల్లాలో బీజేపీని బలమైన శక్తిగా తయారు చేశారు. ఉమ్మడి జిల్లాలో బీజేపీ పటిష్టతకు ఇంతలా శ్రమించిన తమ నేతను అధిష్టానం గుర్తించలేదని, తగిన గుర్తింపు ఇవ్వడం లేదని బాపూరావు అనుచరులు వాపోతున్నారు. సోయం బాపూరావు కేంద్ర మంత్రి అవుతారనే ప్రచారం జరిగింది. మంత్రివర్గ విస్తరణలో ఆ అవకాశం తృటిలో తప్పిపోయిన తర్వాత? బాపూరావు తలరాత పూర్తిగా మారిపోయింది. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో టికెట్ కూడా దక్కించుకోలేని దుస్థితి ఏర్పడింది. దీంతో లోక్‌సభ ఎన్నికలకు ముందే మాజీ ఎంపీ బాపూరావు పార్టీని వీడేందుకు సిద్ధం అయ్యారనే టాక్ వినిపించింది.ఐతే బీజేపీ జాతీయ నాయకత్వం రంగంలోకి దిగి బుజ్జగించడంతో ఆయన వెనుకడుగు వేశారు. అయితే గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగానే ఉంటూ వస్తున్న సోయం?. ఇప్పుడు పక్కచూపులు చూస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఇటీవలే కేంద్ర మంత్రి బండి సంజయ్‌తోపాటు బీజేపీలో ప్రధాన నేతలను కలిసి తన రాజకీయ భవిష్యత్తుపై చర్చించినట్లు తెలుస్తోంది. పార్టీ పెద్దల నుంచి ఎలాంటి హామీ దక్కక పోవడంతో పార్టీతో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

Edited, Printed, Published and Owned by B. Narsingh, Printed at Vijetha Graphics & Offset Printers, H.No. 19-6-109, Godavarkhani,Karimnagar, Telangana State.
Published at H.No. 15-4-76/4, Jawaharnagar, Godavarikhani, Karimnagar, Telangana State,. Editor B. Narsingh, Email : kranthi995@gmail.com, tnfocus5@gmail.com
Website : telangananundifocus.com Cell : 7995282199, 9959954795.